పండితాభిప్రాయములు.

బాలకవి, అష్టావధాని,
అల్లసాని రామనాథశర్మ

కేశవపురము
20-8-46

బ్రహ్మశ్రీ పత్తికొండ వనం శంకరశర్మ కవిగారికి... .. ..
నమస్కారములు.—

ఆర్యా !

తాముదయతో నాకంపిన భవద్విరచితమగు "సంసారయాత్ర" అను పుస్తకమునుజూచితిని. చూచినతోడనే ఇది కన్నడభాషలోనుండు సంసారనౌక కనువాదమని గ్రహించితిని. పూర్తిగాఁ జదువకనే కన్నడభాష కాంధ్రానువాదము రసవంతముగ నుండునాయని సందేహించి యుంటిని.

పిమ్మట పూర్తిమును స్వాంతముగాఁ జదివితిని. నాయానందము నకు మేరలేక పోయినది. మరియు, మీరిందు సందర్భానుసారముగా నొనర్చియుండు మార్పులను గ్రహించి అద్దిరా! కవిశేముషీమహిమ! యని యబ్బురబడితిని. నేటి నాటకకర్తలలో చాలమంది విద్యాగంధ విహీనులయ్యు ప్రఖ్యాతిగాంచియుండ కూలంకషవిద్యావంతులగు మీరు రచించిన నాటకమెట్లు జనాదరణము గాంచకుండఁగలదు ? సందేహము లేదని నిశ్చయించితిని. పొగడ్తపాలముఁ ద్రొక్కక నిశ్చయముగా వ్రాసిన నాయభిప్రాయమిది. ఎన్నిగుణములున్నను దోషములు చూపించుట పండితలక్షణముఁ గాన, నచ్చుతప్పులు గాఁబోలు నిండుగను పొసఁగియుండు దొసఁగులను ద్వితీయ ముద్రణమున సవరించుకొందురుగాక ! యని వ్రాయుచు విరమించుచున్నాను.

చ॥ సరసపదార్థసంభరిత • సాత్త్వికకల్పనలన్ స్వభావసుం
దరతర పాత్రపోషణల • నాటకమొంపెయుఁ దేజరిల్లె నీ
సురుచిర శేముషీమహిమ • జూచి ముదంబునుబొందినాడ సు
స్థిరయశముం గడించి జగ • తిన్ మను శంకరశర్మమిత్రమా !

విద్వాన్ పడకండ్ల గురురాజాచార్యులు, మ్యునిసిపల్ హైస్కూలు,
సహోపాధ్యాయుడు. ఆదవాని, 3—9—1936

బ్రహ్మశ్రీ వఠం శంకరశాస్త్రి కవిగారికి నమస్కారములు:—

ఆర్యా! సాదరమేపహారంబుగ నిచ్చిన భవద్రచితమగు "సంసార సూత్రి" ను నోకసారి సాంతముగఁ జదివితిని. కర్ణాటకభాషలో వ్రాయఁబడిన "సంసారనౌక" యిది పోలుచున్నది. కాని కథపట్టు లించుక మార్పులచే దానికంటె నిక్కృతి కొంత మెరుగెక్కినదని చెప్పఁ బోలును. నాటకము కరుణారసప్రధానముగాఁ బోషింపఁబడియె. నాటకసాంప్రదాయములు నవీనములకు సరిపోవనికాఁబోలు మీరనుసరింపలేదు. ప్రధాన నాయికా నాయకులగు లలితా మురళీధరుల పాత్రలత్యంత ప్రశంసనీయములుగాఁ జిత్రింపఁబడియె. కమల శీలము గణ్యము. నవీననాగరకులగు విద్యావంతులు దుర్వ్యసనములకులోఁబడి పత్నీదస్యమునకై యెట్లు హింసాబాధల నందించున్నారో యనునది కథలో ద్యోతితమైనది. ఆంధ్రమున నాటకములేని కొఱఁతను దీర్చి ధన్యులైతిరి.

ముగ్ధయగు కమల తన కామోద్రేకము నతనితోడను మీఱు మిక్కిలి పితృసమానుఁడగు గోపాలరావుతోడను లజ్జాహీనయై బాహాటముగా వెలిఁబుచ్చుట ప్రీతి భాషితలగు వెలదుల కసంగతమగునేమో యని తలంచెదను. బాలవిధవయగు వనజ మనోహర ప్రేమపాశబద్ధయయ్యు నిష్కారణముగా నాతని దూషకులు న్యాయస్థానమున వెలిబుచ్చుట ప్రేమస్వభావమా? యని శంకింతు. కవిగారు సనాతన ధర్మనిష్ఠాగరిష్ఠులగుటచే వితంతూద్వాహముల బహిష్కరించి యిట్టు వనజపాత్రను బోషించిరని తలంతు. వనజను రంగమందు మనోహరుఁడు కౌఁగిలించుకొని ముద్దుగొనుటయు నజ్ఞాని కామె విజృంభించి ధన్యనైతి ననుటయు; 91-వ పుటలో,

కమల—అయిన యుద్ధము చేయవలెనా?

దీక్షిత—మదనయుద్ధము.

కమల—నా కర్థము కాలేదు.

దీక్షిత—"ఇదో జూడుము చూపెద" నని రంగమును కౌఁగిలింపఁ బోవుటయుఁ గేవల మసభ్యమగునని నాతలంపు. తాలూకాబోర్డు రంగము నాటకమున రసపోషణ మొనర్చినదని నేను నమ్మఁజాల. గ్రంథము గ్రాంథికాంధ్రభాషలో వ్రాయఁ బ్రయత్నింపఁబడుట కెంతయు సంతసించువాఁడ. ఎట్టిధీమంతులకును బ్రమాదము లుండకపోవు. సదుద్దేశముతో గొన్ని సేకరింపఁ జూపఁబడినవి. అందుఁ గొన్ని ముద్రణ ప్రమాదములు గావచ్చును.

పేజి. (2) అధికారగునో (3) సర్వులును (5) కళాభిలాష విరక్తివి; చతురతుఁడు; మాపురీపలుకు, [9] సర్వస్వాతంత్ర్యిలు [19] ఆసిడి (21) వారలొచ్చిన (22) కార్యభారముకు (27) బాగు లోసంగు (28) వేగిరపాటు [29] రుణము [41) తిరిగి [44] ఏప్రొనితింటావు (49) తెలివిలేని మూర్ఖుడు (51) చుంద్రిసది [69] నివ్వవలయు (84) కష్టమెంబడేరాఁగలదు (85) ఇస్త్రీలో లేదా (88) నిద్రలో నిస్వప్నములు (89) విరసత్వము (92) గుంప్రుకు (107) మోసునో (111) దురలవాఁలు

కొన్నిచోట్ల ననవసరముగా ద్రుతములు ప్రతీతివొరలినవి. కొన్నియెడల వృత్తములయతులు సవరింపఁదగినవి. ఇట్టి స్ఖాలిత్యములన్నియు ద్వితీయముద్రణమందు సవరింపఁబడుంగాక.

బ్రి॥ శ్రీ॥ వసంతశంకరశర్మకవిగారికి నమస్కారములు —

ఆర్యా

తాము నాయందు దయయుంచి పంపిన "సంసారయాత్ర" యను నాటకమును స్థాలీపులాకన్యాయముగ జూచుటకు మాత్రము నాకు తీరికగలిగినది. కన్నడమాతృకనుండి ఆంధ్రలోకమునకుగాను కొన్ని మార్పులతో నాటకరచనము చేయుటలో జాలమట్టుకు కృతార్థులైతిరని చెప్పుటకు సంతసించెదను. విద్యావంతుల నిరుద్యోగసమస్య, అవిద్యావంతులైన స్థానికసంస్థల సభ్యుల యవినీతిచర్యలు, కమలస్థైర్యము, మురళి కష్టసహనము మిగులచాతుర్యముగ వర్ణింపబడినవి. చాలచోట్ల సంభాషణములు దీర్ఘముగనున్నవి.

చింతామణి. కాలేజి గరల్. సరిపడని సంగతులు. తప్పెవరిది. యను నాటకములు హిందూసంఘమున కాలము కొలది మార్పులు జరుపుటకు తోడ్పడినవి. సమాజ సేవ జేయుటయందు ఈనాటకము మాత్రము వెనుదీయదని యనుకొనుచున్నాను.

పత్తికొండ,
26-8-36

ఇట్లు
ఈ. వెంకన్న భట్టు.



ఈశ్వర విద్వాన్ అష్టావధాని
గొల్లాపిన్ని వాసుదేవశాస్త్రి

చిన్నముష్టూరు,
అనంతపురం డి॥
25-8-36.

శ్రీయుత వనం శంకరశర్మకవిగారికి నమస్కారములు

ఆర్యా! తాము దయతో నాశీర్వచనపురస్సరముగ నాకంపిన "సంసారయాత్ర" యనురూపకంబు నాకందినది. దాని నందం దభూమామాత్రి దృక్కునై యుందందాలోకించితి. అధునాతనస్త్రీకిని నూతనప్రపంచానుభూతి నైసర్గిక సుఖదుఃఖానుభవ ప్రదర్శనంబున నింతకన్న మరియేమి యుండునె? అనూయాగ్రస్తుల భాషణాలి, అప్పనయాశుచిత్వము నెందకయు, అధునాతన సాంఘికస్త్రీల స్థితిని, అశాస్త్రీయాచారపరతయుంగాక, మీభారతి కసంగదు ననుకూలమై సుకుమారతరమైనది. రూపకమున నందంద ముద్రిణాస్ఖాలిత్యము లున్నట్లు గన్పట్టెడి. దానిని పునర్ముద్రణమున సవరించుకొందురుగాక. నాదృష్టికి కించిత్ప్రకరణాను కారియగునని తోచెడి. ఇంకను [విపదాం త్వాప్తాం శ్రీసంపదః] అనునానుడిని, మీరూపకంబు యుదాహరించుచున్నది. ధ్వని రసాలంకారపరతయును, సిద్ధ్యసల్లత్వ శ్రేష్ఠతయును, భాసకంబు చేయుచున్నట్లు తెలుచెడ. జనదుపకారము నేర్ప కంకణము గట్టియున్న మహాకవుల నాటకంబులకన్న మిన్నయని నా నమ్మకము.



శ్రీమదాంధ్రవిద్యావాచస్పతి సాహిత్యసరస్వతి విద్యావినోద కవిభూషణ
శతావధాని దోమా వేంకటస్వామి గుప్తగారొసంగిన

—♦ అ భి ప్రా య ము. ♦—

క్రిస్టియన్ కాలేజి,
జి. టి. మదరాసు, 9–9–36.

ఆర్యా! నమస్కారములు.

తాము దయతోఁ బంపిన "సంసారయాత్ర" యనురూపకము నాచేఁ జదువఁబడినది.

ఉ॥ సారములేని సంసరణ ♦ సంగతి శంకరశర్మ గాంచియున్
ఘోరముగాఁగ సందియల ♦ నొవ్వులమవ్వములం గ్రహించి వి
స్తారపు మత్నగింపునను ♦ చక్కఁగ రూపకమున్ రచించె "సం
సారపుయాత్ర" నాగవిల ♦ సన్నవ పద్ధతినూనుకొంచుఁగన్ ॥

ఉ॥ రాయల తేజమున్ దబిసి ♦ రాయలయోజనుగాధలందునన్
వ్రాయు విమర్శనన్ మునులు ♦ రాయలు వార్మనమేడవారలే
నా? యనినన్ని జసిఖుల ♦ యంతర మెంతుఁ జనాళి ప్రాకృత
శ్రీమెసలారు ఖిట్లిసితం ♦ జేకొని వాఙ్కొనలేరుగాయటుల్ ॥

కం॥ "సంసారయాత్ర" లోఁ ను
హింసలబడనున్నవారి ♦ కింపొనఁగెడి ని
"సంసారయాత్ర" యూంక
మానసము నిష్ఠలిచ్చి ♦ యస్త్రిజముగన్ ॥

ఇట్లు మిత్రుఁడు,
దోమా వేంకటస్వామి గుప్త.

పరిధానాంధ్ర పండితులగు " కావ్యతీర్థ, ఆంధ్రవిద్యావాచస్పతి "

విద్వాన్, [illegible] శాస్త్రిగారు [illegible]

—→ అభిప్రాయము ←—

[illegible],

[illegible], 18-9-36.

ఆర్యా! నమస్కారములు.

తామాదరముతో పంపిన " సంసార నౌక " అను నాటకమును సంతోషముతో గ్రహించితిని. సాంతముగ చదివితిని. ఇయ్యది సాంఘిక నాటకములలో [illegible] పరిశీలించుటకు సందేహము లేదు. కాని సర్వాంగ [illegible] నాటకరాజ మనదగియున్నది. సంపూర్ణ లోకానుభవజ్ఞానము, కవిత్వరచన, ఈ [illegible] నాటకమునకు [illegible]. ఈ రెండున్ను కలవకే యీ [illegible] నాటకమును వ్రాయగల్గితిరని చెప్ప సాహసించుచున్నాను.

ఇందులో అచ్చుతప్పులు మాత్రము విశేషముగా నున్నవి. " మాధుకీబులుకులు " " అవనిలో నెలసి నాల్గు రోజులే " " నాకున్న ధనమెల్ల నదిసి " " చేత చిక్కె కలిచాలక " " [illegible] " [illegible] ఇత్యాదులు [illegible] అచ్చుతప్పులను [illegible] మహా [illegible] నామనవి. [illegible] కోరుచున్నాను.

ఇట్లు [illegible],

విద్వాన్. [illegible] శాస్త్రి [illegible].



గ్రంథకర్త:- వనం శంకరశర్మ కవి,

పత్తికొండ, కర్నూలు జిల్లా.



శ్రీ

విజ్ఞప్తి.

ఆంధ్రభాషావిశారదులారా! పాఠకమహాశయులారా!

ఈనాటకమును మైసూరువారు ప్రదర్శించిన "సంసారనౌక" యను కర్ణాటకభాషకు అనువాదమని కొందరు యూహింతురు కాంబోలు. ప్లాటు కొంతవరకు అందులోనుండియే నేను గ్రహింపవలసి వచ్చినది. కాని, మరొకరీతి మార్చిన బాగుండునని తలంచి అక్కడక్కడ మార్పులుగలిగించి నూతనఫక్కీగా పద్యములు పాటలు వ్రాసితిని. ఈనాటకము ప్రస్తుతకాలమును బట్టి దరిద్రుడు మొదలుకొని ధనవంతులవరకును ఇందలి విషయములు తప్పకుండ అనుభవము గలిగి యుండునని ఖండితముగా చెప్పనగును. నేనును మిక్కిలి స్వానుభవముగానే వ్రాసినాడను. అయితే యిది సాంఘికముగా నుండుటను బట్టి యేవిధముగ వ్రాయునది తోచక యెట్లో పూర్తి జేసినాడను. భాషాసౌష్ఠవము. భావపూరితము. కవిచమత్కృతి. కథాసారాంశము. ఇవియే పాఠకులు, పండితులు గ్రహించి దోషములున్నచో రెండవ ముద్రణమున సవరించుకొనునట్లు నాకు తెలిపిన శిరసావహించి సవరించుకొనియెదను. నేను నాటకమును వ్రాయుట నూతనముగాబట్టి ముందుగా మనవిజేసుకొన్నాడను. సభ్యులు దయయుంచి తమ తమ అభిప్రాయములను ఉత్సాహపూర్వకముగ త్వరగా పంపుదురుగాక!

ఇట్లు,

— గ్రంథకర్త.

ఈ నాటకమునందువచ్చు పాత్రలు.

—♦ పురుషులు ♦—

గోవర్ధనరావు :— ఒక జమీందారు

రామావధాని :— పూజారి

చిక్కన్న :— భటుడు

మురళీధరుడు ఐ. సి. యస్. :— కథానాయకుడు

మనోహరుడు :— కథానాయకుని తమ్ముడు.

రాధాకృష్ణ :— డాక్టర్.

రామమోహన్ :— బ్యారిష్టర్. మురళిమామ.

జగన్నాథశాస్త్రి
బహుధనశెట్టి
రాజారావు } మురళి స్నేహితులు

నారాయణశాస్త్రి :— పురోహితుడు

కీర్తితులు :— మనోహరుని మిత్రుడు

1 జడ్జి, 4 అసెసర్లు, 1 పోలీసు సబ్ఇన్స్పెక్టరు, 2 పోలీసులు,
1 బ్యారిష్టరు, 1 ప్రాశిక్యూటరు, 1 దఫేదారు, 1 క్లర్కు.

—♦ స్త్రీలు. ♦—

కమల :— పూజారి కూతురు

లలిత యమ్. ఏ. — కథానాయికి, మురళిభార్య


వనజ :— బాలవిధవ

గోపెమ్మ :— మురళి పెద్దతల్లి



—♦ నాంది ♦—

శా॥ శ్రీమన్మంగళ దేవతాఽధిపతియై ♦ చెన్నొందిసంసారయా
త్రామార్గంబును గర్ణధారుబల నా ♦ త్రశ్రేణికిఁ జూపి యు
ద్దామంబౌ కృపతోడ సౌఖ్యమునన ♦ త్యంతంబుగాఁగొల్పు స
త్ప్రామంబన్యనిధానమై తనరు కం ♦ జాతాక్షు సేవించెదన్ ॥





శ్రీ

సంసారయాత్ర.



ప్రథమాంకము.

(గోవర్ధనరావుగారి గృహము)

(గోవర్ధనరావు రామావధాని ప్రవేశం)

రామా—గోవర్ధనరావుగారూ! ప్రపంచమున ధనవంతు లనేకు లున్నారుగాని, మీవంటి యుదారస్వభావులు గలవారరుదు. మీఖ్యాతి జగద్విదితమయినది. ఎందరెందరినో దిక్కులేని వారల నెల్ల పోషించుచున్నారు మీయాదరణచేత నెందరో బాగుపడిరి. కావుననీ ఘనకార్యము మిగుల సంస్తవనీయమయినది. కడుపుణ్యప్రదమయినది. మీవంటి యుదార స్వభావులను గన్నయా మహామహురాలు మిగుల భాగ్యవంతమైనది. మరచితి! రావుజీ మీపెద్దకూతురు పుత్రుడగు మురళీధరుండేమి చదువుచున్నాడు సెలవులలో నిందునకురాకున్నాడేల?

గోవ—అవధానీ, మురళీధరుడు మిగుల విద్యావంతుడు వాడీసంవత్సరమున బి. ఎ. చదువుచున్నాడు. వాని వయస్సు పదునెనిమిది వానికనవరతము విద్యయందాసక్తిమెండు యెల్లప్పుడుచదువుచునేయుండును. యీరాజధానియందుగల కాలేజీ విద్యార్థులపైక ప్రథమపరీక్ష నొసంగినవాడు. వానికి కాలేజీ ప్రిన్సిపాల్ మ

చియోగ్యతావత్రము లోసంగెను. వానికి చిన్ననాడే తలిదండ్రులుగతించిరి, వానిని నాసంరక్షణలోనుంచి చదివించు చున్నాడను. కడు బుద్ధివంతుడు, వానికి ఇంగ్లాండుకువెళ్లి ఐ. సి. యస్. వరకు జదివి యేజిల్లా ప్రధానాధికారిగనో యుండ వలయునని యూహగలదు.

రామా—అతనియూహ నెరవేర్పగల తాతగారుమీరుండగా కొరంతేము న్నది, తప్పక నెరవేరగలదు. ఔను ఆతనినింగ్లండునకు బంపున మయమునకు వయస్సు ఇరువది యగునుగదా వివాహము తల పెట్టకుందురా?

గోవ—యెందులకంత యవసరము. వాని విద్యకు భంగమువాటిల్లును. ఈకాలమున ఆడపిల్లలు వివాహమైనవెంటనే కాపురమునకువత్తురు.

రామా—ఔనులెండి! ఆ సంగతులు దలంచుకొన్న చరిత్రలత్యద్భుతములు

గోవ—అవధానిగారు! చిన్నవాడు మనోహరుడు. విద్యయందాసక్తి లేనివాడు. తోడిబాలురతో నెల్లప్పుడు ఆటలాడుచుండెడివాడు. సమయమునకింటిపట్టనుండడు, ఖర్చు పెక్కుగా జేయువాడు, వీనికి ద్రవ్యము చేతనున్నచో నిమిషము నుండనిచ్చువాడుగాడు, కాని ఈయూవదాస్తికి వీద్దరిలో యెవడధికారగునో తెలియదు.

రామా—ఔనౌను మంచి చెడ్డలు గమనించుటకు సాధ్యముగాదు.

గోవ—నిజము. యెందుకన మాతండ్రిగారు నాతోడ ననేకసార్లు ధనవిషయమై విపులముగా ముచ్చటించెను. ఖర్చుపద్ధతియు జమపద్ధతియు ననేకవిధమున బోధసేయుచుండెను. వారి బోధనామహిమవల్లనే ధనమింతదాక హెచ్చినది.

గీ॥ ధనముగలవారలెందరో♦ధరణియందు
గలరుయయ్యది యేరీతి♦ఖర్చుబెట్టు
విధివిధానముదెలియక♦వేలకొలది
దగ్గుచున్నారుజెముగులై♦నిగ్గులగుచు॥

ధనము నేరీతిగా పాడ వలయునో యెట్లునిలుపుకొన వలయునో యాలోచించి ప్రవర్తించుటమానవవిధి.

రామా—యెట్లున్నను కాలవైపరీత్యమనునది సర్వులను యావరించును దానినిమీరినడచుట కెవరికిని తరముగాదు.

గోవ—నిజము దానినిజూడదగును॰ అవధానీ! మనల నాశ్రయించినవారలెల్ల సుఖముగా నున్నారుగదా? సరి నీకూతురు కమలబాగాయున్నదా? వయస్సెంత? యేమైన చదువుచున్నదా? ఇటీవల నేజూడలేదు.

రామా—తమకు పెక్కువనులుండుటచేత కమలను జూడలేదుకాబోలు. ప్రతి దినము తమయెదుటనే నడచుచు ఇంటిపనులెల్ల మిగుల చాకచక్యముగ సేయుచున్నది. వయస్సు పదియారు దాటుచున్నది. కళలన్నియు ముందునకు పొడసూపుచున్నవి. చదువను వ్రాయను తెలుసును.

గోవ—అయిన వివాహమున కెదగినదే కాని అమ్మాయి చామనిఛాయ. కొద్దిపొట్టి. కొంచముమందము. చదువరియే పోనీ, మీాకును మాకును బాంధవ్యము కుదురునా.

రామా—ముందే కుదిరియున్నది. మాది హారితసము మీాది భారద్వాజము.

గోవ—సరే బాగాయున్నది మామనుమల నిర్వురిలో నెవరికి యీాడగునో జూడవలయును.

రామా—చూచినాడను మురళీధరునకును॰ మాకమలకును రెండునంవ

త్వరములు తేడాయున్నది ఈజోడు బహుబాగాయున్నది.

గోవ—మనోహరునకీడుగాదా?

రామా—మనోహరునకన్న నాకమల పదిమాసములు పెద్దదియగును.

గోవ—అటులయిన మురళియే తగినవాడు. (కానిమ్ము చూతము)

(నిష్క్రమింతురు) (తెరబడును)

(కమల వనజ ప్రవేశం)

{కమల మురళి చిత్రపటమును జూచుకొనుచు పాపట సవరించుకొనుచుండును}

వన—కమలా! నీచేతిలోగల చిత్రపటమెవరిది?

కమ—అమ్మా యెవరిదైననాచేత నిడికొని విలోకింతునా.

వన—నీవారలెవరును లేరే,

కమ—నేనవివాహితనుగదా. నాకుగల సంబంధమునదియే.

వన—నాకర్థముగాకున్నది. నాకో కమలా ఆ చిత్రపటము నిటుజూపుము నేనావలగ్రహింతును.

కమ—అమ్మా అందరికిగల చిత్రపటముగాదు. ఈ చిత్రపటములోని పురుషోత్తముండు ఏవనితను పరిగ్రహించునో దానిభాగ్యమింత యనినొక్కి వక్కాణించుట కాత్రిమూర్తులకు నలవిగాదు. దీని నిపరికించిన యువతీమణులందరు నేనితనికి సతియగుదునా యని యాలోచింపక మానరు, చింతించక యుండరు. స్మరింపక మానరు. విలోకింపక విడువరు.

వన—అహాహా! ఇట్టి సౌందర్యనిధిని ఈచిత్రపటమునందే యిట్లు వర్ణించిన నమూనాతని స్వయముగచూచిన నెట్లువర్ణింతువో.

కమ—వనజా! నీవుముగ్ధవు.

గీ॥ చిన్నతనమునె పతిబాసి ♦ కన్యవగుచు
విధవవై మోహమంతయు ♦ నడుమఁజేసి
మదిని వేదాంతమూనిన ♦ మ్మతినిబొంది
ధరణికీర్తిగడించిన ♦ తరుణినీవు॥

గావున నీ మనోభావ మకల్మషము నీవు మన్మథోద్రేక కథారహితవు. కళాభిలాస విరక్తివి. వేదాంత మానసివి. నీకీయూశ్వాసమనవసరము.

వస—కమలా ముగ్ధలగు వనితారత్నము లెట్టియవస్థలపాలైనను సుఖాశ్వాసమవశ్యాచరణీయమే నన్ను వేరుగా భావింపకుము. ఈవిషయమున సందరుసమానులమే.

కమ—అటులయినచో ఈ విషయమెందున వచింపకుము. నాతలంపు నెరవేరిన ఆవల నేసంగతి ప్రచారమునకు వచ్చినను భయముండదు. ఈచిత్రపటములోని పురుషుడు

కం॥ మురళీధరుడింపుగ నా
సరియావన రూప కళల ♦ నత్సీలుండే
నిరుపమవిద్యా చతురతు
డరయున్నా కతడునాథు ♦ డౌనని దలతున్॥

నిజముగ నీతడే నాకు పతియైనచో నాభాగ్యమింతయని వచింపతరముగాదు. అనగు మోము, యాసుందరరూపము. అకన్నులు అనడక లేమని నుతించినను దీరదు.

ఉ॥ ఆతనియంగసౌష్ఠవము ♦ నాతనిరూపవిలాససంభ్రమం
బాతనిసత్కళామహిమ ♦ మాతనిసద్గుణశీలవర్తనం
బాతనిమాధురీబలుకు ♦ లాతనిజూపులు ప్రేమమానసం
బాతనినీతులన్ గనన ♦ హాయనిపించు నెయ్యెట్టినాతికిన్॥

ఏమనిజెప్పదగును, ఆతనిదర్శనము, ఆతనియాలింగనము ఆ

తని దాంపత్యము. ఆతనిసాంగత్యము.గల్గినగదా! నాభాగ్యము. వయసుననా? సమానులము. రూపముననా? రతీమన్మథులము. యేమనిను కొరంతలేదు. ఈతడబ్బుటయే కొరంత. నామనోభీష్టము నెరవేరుగాక. ఈ వేసంగిసెలవులలో నాతడిటకు రాగల్గును. ఆసమయమున నాతలంపు నెరవేర్చుకొనియెద. దైవమిందులకు తోడ్పడుగాక, (నిష్క్రమించును) (తెరపడును)

(గోవర్ధనరావు మురళీధరుడు ప్రవేశం)

ముర—తాతగారూ! నేనీహిందూదేశమున చదువు జదువంతయు ముగిసినది. యికయూరప్ దేశమునకువెళ్లి జదువవలసినది బాకీయున్నది. నన్నచటికి బంపుడు. ఐ. సి. యస్. చదివి వత్తును. యేమందువు?

గోవ—నాయనా! మురళీ! నీవుచిన్నవాడవు సీమకేగిచదువగలవా? ఇప్పుడుచదివినదిచాలదా?

ముర—ఈచదువున కేయుద్యోగము దొరకదు యల్. టి. కి వెళ్లిన బడిపంతులగుదును. బి. యల్. జదివిన ప్లీడరగుదును. ఇంకేదో మెడికల్. మరికొన్నేవో జదివిన తగుయుద్యోగముదొరకును కాని దొరకుటదుర్లభము. ఐ. సి. యస్.జదివినఇండియాకు రాగానే సబ్ కలెక్టరుగవేసి ఆవల కలెక్టరుద్యోగమిత్తురు.అది జిల్లాకంతయు గొప్పయుద్యోగము. నేజదివినంత చదివినవారలనేకులున్నారు. వారు ఉద్యోగములులేక పరితపించుచున్నారు గాన ననుబంపుము.

గోవ—మురళీధరా! నీకువివాహవయస్సు రాగల్గినది. సంసార మవసరముగాయున్నది, నేను మిగుల వృద్ధుడను. నా కన్నులపండువుగ నీకువివాహ మొనర్పవలయునని నాకు మెండుగ నాశయున్నది.

ముర — తాతగారూ! నాకీసమయమున వివాహమనవసరము. (ఫలంభాగ్యానుసారిణి) యనురీతి నాకు తగుకన్యకను జూచి వివాహము జేసికొందును.

గోవ — నాయనా! నీయిష్టము. ఇదో మూడు వేల రూప్యములు గైకొని వెడలుము. నీవచ్చట తగువసతు లేర్పరచుకొనిన తర్వాత నీ యోగక్షేమములనవరతము దెల్పుచుండుము.

ముర — తాతగారూ! నీయనుగ్రహము నాపైనిరంతరము ప్రసరింపజేయుము. చిన్ననాటనుండి తలిదండ్రులు నాకులేకున్నను సర్వసౌఖ్యములతోడ మమ్ముల సంరక్షించినమీరు తల్లియైనను తండ్రియైనను తాతయైనను సర్వమునీవే. మాకు నీకన్న దిక్కెవరు. ఆజ్ఞనొసంగుము నే బోయివత్తును.

గోవ — సుఖముగబోయి విద్యావంతుడవై సత్వరముగరమ్ము.

(మురళినిష్క్రమించును) (తెరబడును)

(ప్రవేశం రామావధాని.)

రామా — దైవమా! "అన్యథా చింతితం కార్యం దైవమన్యత్ర చింతయేత్" నాతలంపునకు దైవమింకొక రీతిదలంచె. మురళీధరుడు సీమకేగె. అతడు తనకు దగుకన్యకను పరిగ్రహింతునని నిర్భయముగా తాతగారితో వచించె. అతను తనయిచ్ఛవచ్చిన రీతి నటించునుగాని, ఒకరు జెప్పుమాట వినువాడుగాడు. అటులయినచో నాకమలకు మురళి మగడుగాడు. నాకల్లుడుగాడు. కాని! ఈ గోవర్ధనరావుగారి బాంధవ్యమెడమగునేమోయని సందేహము గలుగుచున్నది. అయితే మరొక్క విషయమున్నది. గతదినములలో నొకనాడు మాకమలా వివాహవిషయమై రావుగా

రు ముచ్చటించిరి. ఈడు జోడు మురళికి సరిపోవునని వచించితి
ని. మనోహరునకన్న పదిమాసములు మా కమల పెద్దదని తెల్పి
తిని. ఇపుడ దేతంటావచ్చినది. నమ్ముకొన్న మురళి నాతలంపున
కు విరోధుడయ్యె, మనోహరుడు కమలకన్న చిన్నవాడయ్యె. కా
ని! యిందులో నొకయుపాయమున్నది. పురుషజాతకమునకధిక
మాసములెక్కించి స్త్రీ జాతకమునకవితగ్గించిన యే యెనిమిది
మాసములో మా కమల చిన్నదగును. అట్లైన మనోహరునకీడ
గును. అప్పుడుగాని రావుగారి బాంధవ్యము కుదురును. నాకోరి
క నెరవేరును. నాడుగాని సర్వము నాచేతిలోనిముడును. ఇదిక
ష్టసాధ్యమైనపని. ప్రియత్నించిన నెరవేరకతీరదు. త్వరపడెదను.

(నిష్క్రమించును.)

(గోవర్ధనరావు కమల ప్రవేశం)

కమ—తాతగారూ! మీమనుమడు మురళి సీమనుండెప్పుడు రాగలడు.

గోవ—అమ్మాయీ! ప్రస్తుతము రాజాలడు. ఈసంవత్సరం పూర్తిగా
అచ్చటనేయుండి పరీక్షముగించుకొనిరాగలడు

కమ—అతడవివాహితుడేగదా?

గోవ—ఔనౌను! అతని వివాహమునుగురించి మీతండ్రిగారును నేను
నుమాటలాడితిమి. కాని, వానివయస్సు చిన్నదిగదా? విద్యా
భంగమగునని యూరకైతిమి.

కమ—వివాహమెప్పుడైనను సేయుట ముఖ్యవిధియేగదా అతనికిగాను
వధువెవరని నిశ్చయించితిరో?

గోవ—అమ్మా! ఆనాడు మాటలసందర్భమున సీతమయము గానే నిశ్చ
యించితిమి. (కమలతలవంచుకొనినిలుచును)

గోవ—ఏమమ్మా! యూరకైతివి. నీకయిష్టమా?

కమ—తాతగారూ!

కం॥ నాకంతటిభాగ్యంబిల
జేకూరునొగానిలేదొ ♦ జెప్పతరంబే
మీకునసుగ్రహమొదవిన
నాకోర్కెఫలించగలదు ♦ నమ్మినదాన౯॥

మహాత్మా! నాకంతటిభాగ్యముగలదా. నేనాతనికి సతియగుపుణ్యము నాకున్నదా. ఆమహామహుడు ననుపరిగ్రహించునా. పోనీ, ఆతడు మీయాజ్ఞకు బద్ధుడేగదా?

గోవ—కమలా! నీవెప్పుడైన నా మురళిని జూచియున్నావా?

కమ—చూచినాను. ఆతను నేనును తమయింటిలో చిన్ననాటనుండి పెరుగుచున్నారమే. ఆతడునన్ను వినోదముగ హాస్యముసేయుచుండెను. చేతులు చేతులుగలిపి మృదుమధురవాక్యములతో మన మిర్వురము సతీపతులగుదమా యనుచుండెను. తనచిత్రపటము ననేకమార్లు పరికింపుమని ఇచ్చుచుండెను. ఆనాడు మేమిర్వురము పిన్నవారలమేగదా.

గోవ—అయిన త్వరపడకుము. మురళి రానిమ్మా. యోచింతము.

కమ—మీరు మాయిర్వురికిని రక్షణకర్తలు. సర్వస్వాతంత్రులు. పోయివత్తును.

గోవ—అమ్మాయీ! పొమ్మా పొమ్మా. వచ్చిన అతిథి అభ్యాగతులను చక్కగా విచారించుకొనుచుండుము.

కమ—చిత్తము.

(నిష్క్రమించును) (తెరబడును)

(ప్రవేశం చిక్కన్న గోవర్ధనరావు)

(తపాలాబంట్రోతు రిజష్టరులెటరు దెచ్చియిచ్చును)

తపా—అయ్యా చిక్కన్నా! మీ యయ్యగారున్నారా? వారికీయుత్తర మిచ్చి ఈ రశీదులో చేవ్రాలు చేయించుకొని రమ్ము.

చిక్క—అయ్యా! యెందుండివచ్చినది.

తపా—ఇంగ్లండునుండి. రిజష్టరుయుత్తరమిది.

చిక్క—ఓహో! మామురళీధరుండు వ్రాసియుండును. సరి తెమ్ము.

(గోవర్ధనరావు వచ్చును)

(గోవర్ధనరావు ఉత్తరమును జూచి రసీదులో చేవ్రాలు చేసియిచ్చును)

(ఉత్తరము జదువును)

శ్రీయుత గోవర్ధనరావు తాతగారికి!

నమస్కృతులు. తమ యనుగ్రహము చేత ఐ. సి. యస్. పరీక్షయందుత్తీర్ణుండనైతిని. యిచ్చట నా స్నేహిత బృందమంతయు మిగుల వాత్సల్యమున గౌరవించిరి నన్నత్యాదరణమున కొందరు స్నేహితులు ఫారసీదేశయాత్ర జేయించిరి 1927 సం॥ రం మే నెల 16 వ తేదీన ఆకస్మికముగ శ్రీయుత బ్యారిష్టర్ రామమోహన్ గారు మాకందరికి విందొసంగిరి. మా మిత్రులందరు నన్నతిబలవంతముగ నొక యువతీమణిని జూపి వివాహము జేసుకొనుమనిరి. ఆమె రామమోహన్ గారి కూతురు. వయస్సు పదునెనిమిది. రూపమున రతీదేవి. వంశము పవిత్రమైనది. యం. ఎ.. పరీక్షనందినది. పేరు లలిత. ఆమెయే ననుసంపూర్ణాదరమున వరించినది. మూడువేల రూపాయల వెలగల నగలు తండ్రిగారొసంగి వివాహమొనర్చిరి. 18 వ తేదీన వివాహము జరిగినది. మేమిర్వురము సుఖముగా నున్నారము. మీ యాశీర్వచనములు మాపై ప్రసరింప జేసి మీ కుశలము లెరింగింపుదురు గాక.

ఇట్లు

మురళీధరుడు.

(గోవర్ధనరావుతలగొట్టుకొనుచు)

ఛీ! ద్రోహీ! యెంతపని జేసితివి. నీ వెంతయో బుద్ధివంతుడవని, న మ్మి నీ కొర కెంతయో ధనమును వ్యయ మొనర్చితిని. నాయాజ్ఞ లేక యే, నా కసంగతి దెలుపక యే ముందువచ్చినచెవులకన్న వె నుకవచ్చిన కొమ్ములు వాడ వైనరీతి నిన్న మొన్న రాగల్గినస్నే హితులతి ప్రియు లైరిగదా. వారి మాటలు నీకింత రుచులా యెగదా. తల్లిదండ్రులు లేక అల్లాడుచున్న నిన్ను, నే నెంత యోశ్ర మపడి సంరక్షించినందుల కిదియా? ఫలము. పదిమందిలో తల నొంచునట్లు జేసితివి. ద్రోహీ! నీముఖముజూడరాదు. నీవుమహా పాపివి. అమితవిరోధివి. ఓరీ చిక్కన్నా! మనరామావధానిని బి లువుము. అతడానాడు జెప్పినట్లు కమల నొసంగి వివాహముజే సియుండిన వీనియాటలు సాగుచుండెనా, ఇది నాదియే పొరపా టు. వేగిరదోడ్కొనిరమ్ము. పొమ్ము.

చిక్క—చిత్తము. (నిష్క్రమించును)

(రామావధాని ప్రవేశం)

గోవ—అవధానీ! ఈయుత్తరమును చదువుకొని ముందాలోచనలు చె ల్పుము.

(ఉత్తరమును రామావధానితీసుకొనిచదువుకొనును)

రామా—ఆహాహా! యేమి వీనివిపరీతచర్య. యేమివీని సాహసము. యే మివీనిమనోధైర్యము. ముందు వెనుక లాలోచింపక తన స్వాతం త్ర్యమును విపరీతముగ వెల్లడించినాడు. అవధానీ! వాని విషయ మనవసరము ముందాలోచనలు చెల్పుము. యేమను కొన్నను లాభము లేదు.

సీ॥ తలిదండ్రులనుచిన్న ♦ తనమునగతియింప
కనికరంబునవీని ♦ గాచినాడ
సుతుడెవీడనిమది ♦ సుస్థిరంబుగ నెంచి
వేనవేల్ ఖర్చు ♦ బెట్టినాడ
గారవంబునపాణి ♦ గ్రహణంబువీనికి
సలుపవలెనటంచు ♦ దలచినాడ
నాకున్నధనమెల్ల ♦ నరసివానికియిచ్చి
వేసివీలునుత్వరగ ♦ వ్రాసినాడ
గీ॥ నాదుతలపెల్లమార్చెను ♦ రెండజేసె
నెవనికెవ్వాడొబంధువు ♦ జెడగలడో
వానితోడనునాకును ♦ వసుధయందు
దీరెనీనాటికినిజమ్ము ♦ భారరుణము॥

ఓరీ! మురళీ! నీవింతవాడవౌదువని కలనైన తలంచనైతి. యెన్నటికైనను దౌహిత్రుడు నోటనీళ్లుబోయునని దలంచితిని. మాలమాదిగలతోకలసి. మంచి వంశమునకు మసిబూసితివి. అనాదినుండి రాబడిన సనాతన ధర్మసంబద్ధమగు పవిత్రగోత్రమును నశింపజేసితివి. పదునెనిమిది వత్సరములు వయస్సుగల కన్యకను వివాహమాడుధర్మమెందైనగలదే. ఇప్పటికాలమున శారదాశాసనమతిక్రమణముగ పరిపాలించుచుండి మాబోటిసనాతనులకు ప్రియమై వర్తించిన యేరాష్ట్రములకో వెళ్లి వివాహముజేయుచున్నారమే? పదునాలుగుగాదు, పదియారుగాదు, పదునెనిమిదే! వివాహమును గర్భాదానమును ఒకేమారుగాజరిగియుండనోపు. కులద్రోహీ! మావంశమునకెల్ల కళంకమాపాదించితివి ఛీ! నీమోము జూడరాదు. (తలవంచుకొని కన్నీరు విడుచును)

(తపాలాబంట్రోతు రెండవయుత్తరమిచ్చును)

(ఉత్తరముఖిప్పిచదువుకొనును)

శ్రీయుత తాతగారికి— నమస్తే!

తమకిదిలోనొకరిజష్టరు యుత్తరమును వ్రాసితిని. తామందులకు ప్రత్యుత్తరమొసంగలేదు. కాని, నావివాహపు ఖర్చులకు నామిత్రుల వద్దఒక వేయిరూప్యముల నప్పుగాగొని కార్యము ముగించుకొంటిని. వారికిమరలనిచ్చుటకును, నేనును నాసతితోఁగూడ నచ్చటికైనను వెళ్లుఖర్చులకును వెరశి రెండు వేలరూప్యములు శీఘ్రముపంపవలెను. ఆలస్యంచేయవలదు. వాత్సల్యముంచవలెను.

ఇట్లు

మురళి.

గోవ—ఓహో! ఇదియొక బాకీకాబోలు. వీనిచావేమైనను గానిమ్ము. వీనిసంబంధమే నాకువలదు. వీనిగతియేమైనను యగుగాక. ఆవధానీ! తలంచుకొన్న మనస్సు బహునొప్పిజెందును. యికమనోహరుఁడే, గృహయజమాని. వానికేయిదంతయు నొసంగెద. వానికినీకూతురు కమలనిచ్చి వివాహము జేసెదవా లేదా? జెప్పుము.

రామా—మహారాజా! నీయాజ్ఞకువేచున్నదా.

గోవ—ఔను మఱచితిని. అనాఁడు మనోహరునకన్న కమల పెద్దది యన్నట్లున్నది.

రామా—లేదులెండి. దానికి గొన్ని మార్గములున్నవి. పురుషునకధిక మాసములు లెక్కించి స్త్రీకతగ్గించిన పురుషుడే యధికుడగును.

గోవ—అట్లుశాస్త్రమున్నదా?

రామా—వున్నది.

గోవ—సరే! బాగాయున్నది. ఈమాసమున శుభ దివసమునఁ జూచి లగ్ననిశ్చయ మొనర్చుము.

రామా—ఈమాఘ బహుళ పంచమీ బుధవారం ఉదయం 10-30 గంటలకు కర్కాటకము శుభముగానున్నది.

గోవ—బాగాయున్నదిగదా? ఏలాటిదోషములు లేకుండ జూడుము.

రామా—నేనులగ్నము నేర్పాటుజేసిన మరొకరు వేలుజూపువారు లేరు.

గోవ—అటులయిన నేడేశుభలేఖలు వ్రాయుము.

రామా— (వ్రాసియిచ్చును.)

గోవ—ఓరీ చిక్కన్నా! నీవతిత్వరితముగ. ముద్రణాలయమునకు వెళ్లి ఈశుభపత్రికలను ముద్రించుకొనిరమ్ము. కమలా, మనోహరుల వివాహమని చెప్పుము. అవధానీ! వివాహమునకు దగుప్రయత్నములు సల్పుము. మన కమల శారదా చట్టమున కనుసరించిన వయసేగదా.

రామా—పదునైదు, నిన్న చైత్రబహుళదశమినాటికి దాటినవి.

గోవ—మనోహరునకు తమలెక్క ప్రకారం ఇప్పటికి 16 వెళ్లినవి. ఇందులో నెవరికైనను చట్టప్రకారము వయస్సున్న చాలును.పోదరలేదు.

రామా—ఇర్వురు, అందుకు సిద్ధము. సమానవయస్కులే.

గోవ—అవధానీ! ఇకపోవుదము రమ్ము. కావలసిన పదార్థములు జూచుకొనిత్వరగా కార్యమునుముగించుకొనవలయును.

(నిష్క్రమించును) (తెరబడును)


ఇదిప్రథమాంకము



శ్రీ

సంసారయాత్ర.

ద్వితీయాంకము.



(కమలప్రవేశం)

కమ — ఆహా! మురళీధరుని వార్తలేమియు తెలియలేదు. ఉత్తరములేమియు ఇంటికివ్రాయకున్నాడు. కారణము దెలియదు. నాకాతనియందే మనస్సుయున్నది. ఆతనిని నిరంతరముజూచినట్లేయున్నది. ఆతని రూపరేఖావిలాసము లగుపడు చున్నట్లున్నవి. ఆతనిని స్మరించుటయే నాకానందముగలుగునట్లున్నది. యేమియుతోచుటలేదు,

ఉ॥ ఆనగు మోముఁ యూసాగసు ♦ నాసువిలాసమునావిలోకనం
బానయసద్విధేయతయు ♦ నాకళలీలలునాసుపల్కులుఁ
నానవమోహనాకృతియు ♦ నానటనల్ పరికింపసత్వరం
బేనవలాదరంబునన ♦ నేకగతుల్ గవయింపకుండునే॥

గావుననాకట్టిభాగ్య మెట్లుగలుఁగును. మొన్న వేసంగిసెలవులలోనాతండు రాగల్గెను. గానినేనాతనిగవయించనిశ్చయించితిని. ఆతనిసౌఖ్యమందదలంచితిరి. ఆయిన నవివాహితనగుటచేతనూరకుంటిని, అప్పటికినాతని మనోభావము గుర్తెరింగితిని. ఆతని శరీరస్పర్శనాపేక్ష దీర్చుకొంటిని. ఆతనిరూపరేఖా విలాసములను పరి

పూర్ణముగ విలోకించితిని. ఆతనివచోమాధుర్యమును కడుంపునిండ దాగ్రిపితిని. దీరునా? ఇదిగదా, వయో ప్రాదుర్భావ సమయము. ఇదిగదా సుఖవారాశిలోమునుంగు తరుణము. ఇదిగదా శశానురక్తి ప్రకాశసమయము. ఇపుడబ్బినగదా. సర్వమున్వామభవమగునది. యేవిధమున నాపరితాపముదీరును. యేవిధమున నాతలంపునెరవేరును. ఆహా! యెట్లుయోచింతును.

(ప్రవేశం రామాశాస్త్రి)

రామా—అమ్మా కమలా! యేమిట్లాలోచకున్నావు. నీవుపెండ్లికూతురువుగాదే.

కమ—తండ్రీ! మగడులేని పెండ్లికూతురనా?

రామా—యేమమ్మా! నీకుమగడు నిశ్చయమైనాడు వివాహము రేపు పంచమీ బుధవారమున.

కమ—ఏమిది! తండ్రీ! నన్నుపరిహాసించుచున్నావా. నాకు దెలియని వివాహమెచ్చట? నాకుమగడెవడు. నన్నుతూలనాడెదవా.

రామా—నీవుకోరినమగడే నీకుప్రాప్తించెను.

కమ—ఏమీ! ఏమీ! నామురళీధరుడా. ఆహా! ఏమినాభాగ్యము.

కం॥ ఆమురళినాకుపతియై
నీమమునను గొన్ననాడు ♦ నిక్కపుభాగ్యం
బేమన్న దీరదిలపై
ప్రేమమునఁ జెలువుతండ్రి ♦ ప్రియంభాషణముల్ ॥

రామా—కాదు కాదు మనోహరుడు. ఇదో లగ్నపత్రికనుజూడుము.

(అని లగ్నపత్రికనిచ్చును)

కమ—(పత్రికజదువుకొని) ఛీ! ఛీ! నాకన్న చిన్నవాడు మరదియగునుగాని. మగడుగాడు.

రామా—అమ్మాయీ! మురళీధరుండు వివాహితుడయ్యె. ఫారశీదేశ
మున ల లి త యను కన్యకవరించెనట. ఆసంగతి తాతగారికెరుం
గించెనట. అందులకై తాతగారు తనయాజ్ఞ మీరెనని కోపించి
యావదాస్తిని మనోహరునకిచ్చెను. బలవంతముగ మనోహరున
కు క మ ల నిమ్మని నిక్కచ్చి జేసెను. నేనందులకు సమ్మతిపడి
తిని. కానన్నాల్గురోజులకే వివాహము.

కమ—తండ్రీ! నాకీవివాహమువలదు. అనవరతము నామురళీధరుని స్మ
రించుచు ఆతనినేపరిగ్రహింతునని నిశ్చయించినదానను. మనో
హరునేనొల్లను. నాకన్న చిన్నవాడు. నీవు చదువుకున్నవాడవై
యిట్టి విపరీతమార్గమవలంబించితివేల. ఛీ! యిదినీకున్యాయము
గాదు.

రామా—అమ్మా! నామాట కొంచము వినుము. నీకన్నమనోహరుని
పెద్దవానిగాజేసినారము. చిన్నతనమునుండి మనమతి దరిద్రావ
స్థననుభవించి తుదకెట్లో వీరిసన్నిధిని జేరి వీరితో బాంధవ్యముక
ల్గించుకొనదలచితిమి. వీరికివయస్సు 90 ఇంకెంతకాల ముండగ
లడు. ఆస్తిగొప్పది. 20 లక్షలు. ఇకమనోహరుడా, పిచ్చివాడు.
పసివాడు. ఇట్లాంటివానిని మగనిగాజేసుకొనిన నీయాటలునా
యాటలు బాగుగాసాగగలవు. కనుక నీకు ము ర ళి ప్రాప్తిం
చదు, మ నో హ రు డు దప్పడు.

కమ—తండ్రీ! స్త్రీ జన్మయేమహాపాపమైనది. తనకిష్టమైనవానినివరింప
క మెడకుగట్టిన యేమృగమునైనను వరింపుమని నిర్బంధమొన
ర్చుటధర్మమా? స్త్రీలస్వాతంత్రులు. ధనమునకాసించితివిగానినత
గుసౌఖ్యమును గమనింపవైతివి. ఆయువకతపక మొద్దును గట్టుకొ
నినేనెట్లుకాపురమీడ్తును. లోకమునతనకన్న చిన్నవానిని మగ
నిగాగైకొన్న కన్యకెందైనగలదే.

రెండెక్కో జాబులు వ్రాసితిని. ఫలమేమియు గానరాలేదు. మొన్న అనగా 23 వ తేదీన రాబడిన "హిందూ" లో ఇద్దరు బి. ఎ. బి యల్సు యేయుద్యోగము దొరకకున్నందున బొంబాయిలో రిక్షాబండిని ఈడ్వసాగిరట. మరికొందరు బి. ఎ. లు సివిన్యూ ఆఫీసులలో సర్వీసు రాగలుగుటకై ప్యూనుగా నున్నారట. ఇంకా కొందరు కానిస్టేబుల్సుగానున్నారట. కొందరు బడిపంతులుగా నెలకు 15-0-0 రూపాయల వేతనమునకు టెంపరరీ యుద్యోగము సేయుచున్నారట. కొందరు కాఫీ హోటలు పెట్టుకున్నారట. కొందరు చిన్న చిన్న దుకాణములిడుకొని యున్నారట. ఇదియొక తెగ. మరియొక తెగవారలుగలరు. భార్యాపిల్లలను రక్షింపలేక కాంగ్రెసులో జేరి యే కొలది వేతనము పైననో ప్రచారము సల్పుచున్నారట. మరికొందరు భార్యలను నటకులుగా జేసి సినీమాలలో జేర్చుచున్నారట. యికొకొందరు యేతెనాలిరామలింగని కథలో రైల్వేలలో నమ్ముకొని జీవించుచున్నారట. ఏమిజేసినను గౌరవ జీవనము జరుగుట దుర్లభముగానేయున్నది. చదివినవారి బ్రతుకు బ్రతుకుటకన్నను. జచ్చుటమేలని కొందరు విషము దీసుకొని, మరికొందరురి వేసుకొని, కొందరు షూట్ జేసుకొని మృత్యువు నందుచున్నారు. ఇదంతయు కాలమహిమ. సరేమనసంగతిని ఆలోచింతము. చిన్ననాటనుండి కష్టమనునది మనకిర్వురకును దెలియదు. ఉన్న బంగారునగలన్నియు ఇంతదాక కాఫీబిస్కట్టులకిందనే తెగనమ్మి ముగించితిమి. ఇక జీవించు విధానము తోచకున్నది. బ్రహ్మదేవుడు మనయిర్వురిని బాగుగనాలోచించిముడివేసినాడు. ఇర్వురమున్నట సమానులమే. ఏమియు సేయజాలము. ఏమియుదోచకున్నది.

లలి—నాథా! మీరికతిగ నాలోచించినట్లు. ధైర్యమూని దేశమునంగలహితులను మరివిద్యావంతులను ధనవంతులను జూచి సోదో

తగు కృషిని సంపాదింపవలయునుగాని నిరర్థముగానుండిన మత
కాలోచనజెప్పవారెవరు.

ముర—లలితా! నామది కేదియో భీతిగలుగుచున్నది. మా తాతగారా
గ్రహపడి నాకు ద్రవ్యముపంపక నిరాకరించినట్లున్నది. కుటుం
బజీవనమునకై పరులనాశ్రయించవలయునన్న నావిద్యాగౌరవ
మెట్లునిలుచునో యోచింపుము. జమీందార్ మనుమడనై ప్ర
ఖ్యాతివిద్యావంతుడనై రామమోహన్ గారి యల్లుడనై యాచన
సేయవలయునన్న నాకు మిగుల సిగ్గగుచున్నది. ఇది యిటుండ
బాగున్న కాలరీతిగనే అతిధులు స్నేహితులు యింటికి రాగల్గు
టయెక్కువైనది. యేమియుతోచుటలేదు.

చం' ధనమొకటున్న మానవుడు ♦ ధారుణిని౯ గలమానవాళిలో
ఘనుడగుగానియున్నిటన ♦ గణ్యతకెక్కునుయద్దిలేనిచో
ననదవివేకహీనుడతి ♦ యంధుడగు౯ మరివానినెవ్వరు౯
గనుమ రేగతి౯ వినరు ♦ కాలప్రభావముజెప్పసాధ్యమే॥

ఏదిప్రధానవస్తువో అదియేమనకుకొరంతయయ్యె. కాలగ
తియెట్లువచ్చునది యెవరికిని తెలియదు.

(గోపమ్మ ప్రవేశం)

గోప—నాయనా మురళీ! యేనాడీఋనుపగజ్జలమ్మను మెడకుగట్టుకొం
టినో నాటినుండియు మనకు లేనిపోని యవస్థలు వాటిల్లె. దరి
ద్రమా హెచ్చె. ఉద్యోగమా దొరదయ్యె. గౌరవమా తగ్గె. ఖ
ర్చులా విపరీతమయ్యె. యేవిధమున కుటుంబ యాత్రజరుగవల
యునో దెలియకున్నది. యేమిదీనిపడుపాట్లు బంగారు పళ్లెరము
ను బల్లపైనిడుకొని నీతోసమానముగ కూర్చొని భుజించెడిది.
యెవరైనమగవారలొచ్చిన తగుసమాధానములుజెప్పి వెనుకకు

బంపునదేగాని లేచునదిగాదు. ఇదెక్కడనీకుజిక్కెరా. వేలకి వె లకి మంచిదానిని దెచ్చుకుంటివి.

(3 వ అ ను బం ధ ము)

ఇంటిపనులు బొత్తిగా జేయదు. యెప్పుడు పెడపాపిట దువ్వుట. సొగసులు జేసుకొనుట. చీరలుసవరించుకొనుట. ఇంగ్లీషునమాట లాడుట. నీతోసమానముగ గూర్చొని పేపర్లుజదువుట. ఇవన్ని యుసంసారికుండవలసిన లక్షణములా? సరీగా కూతురుకనిత్తుకో నదు. దీనికితగినట్లుసంతానమూభగవంతు డొడిగట్టినాడు. పిన్న పెద్దలను లక్ష్యముసేయదు. నన్నతివిరోధమునజూచును. అతిచు లకనగామాట్లాడును. మురళీ! ఇదంతయు నీవుదీనిని తలకెక్కిం చుకొనినేర్పించినవిద్యయేయింతటి యవస్థకు రాగల్గినది. నీవుమ గవాడవు. దీనిమాయలు నీకుతెలియవు. నీవున్నప్పుడొకరీతిన టించును. నీవులేనప్పుడింకొకరీతి నటించును. ఆడవారల మా యలు హరిహరాదులుకూడ దెలుసుకొనలేరు. నన్నొక దాసి గానెంచుచున్నది. పెద్దదాననని నే నేదైనజెప్పిన నదిదానికి విన బడుటయేలేదు. ఎంతగర్వము. ఎంతమదము. దీని వయ్యారము నకంతులేదు.

మురళి — అమ్మా! క్రొత్తసంసారముగదా?

చ॥ కడుసుకుమారియాలలిత ♦ గారవసంపదలోనిదిమ్మహా
పుడమిధనేశుకూతురది ♦ పుణ్యసుకామినిపెక్కువిద్యయుల్
బడసినచాతురీకళలు ♦ బాగుగనందినదామెగాననీ
దడబడుకార్యభారముకు ♦ దాళగజాలదునిమ్ముళింపుమా॥

అమ్మా! ఆమె కష్టవతిగాదు. గారాబమునబెరిగినసుకుమా రి. కష్టమునకోర్వజాలదు. పెద్దదానవు. నీవేకొంత యోదార్చ

కొని సహరించుకొనిపోవలయును, కానిదూరవలదు. ఆదరమున శాంతభావమున జూడుము. మాయిర్వురిని గాపాడవలసిన భారము నీదియేగదా? నీయనుగ్రహమేమాకుండవలయును.

గోపె—ఓనాన! దానివయ్యారపువలలో జిక్కినాడవు. దాని మాటలే నీకు రుచులుగానున్నవి. అనుభవించినగాని మనస్సునకు రాసేరదు.

ముర—అమ్మా! శాంతింపుము.

లలి—నాథా! కూతురు విశాల జ్వరముతో సందాబాధపడుచున్నది నిన్నరాత్రినుండియు కన్నులు దెరువకున్నది. యెన్నిమారులు మాటాడించినను పలుకకున్నది. ఆహారమే లేదు. జ్వరమింకను తగ్గలేదు. ఉపశమనమునకై యెట్లో యాలోచింపుము.

ముర—కామినీ! మూడురోజులనుండీ కుటుంబ ముపవాస శ్రమననుభవించుటయు గాక ఇదియొక యుపద్రవము తటస్థించెగా? కానిమ్ము, డాక్టర్ గారిని దోడ్తెచ్చెదను. ఆకోటునిటు దెమ్ము.

(లలితకోటునిచ్చును. మురళి చినిగినధోవతినిగట్టికొని కోటు వేసుకొని) డాక్టరుగారివద్దకు వెళ్లును

(లలిత, విశాలవద్దకూర్చొని విసరుచుండును)

డాక్టర్ మురళి ప్రవేశం

ముర—గుడ్ మార్నింగ్. డాక్టరుజీ! నిన్నరాత్రి నుండియు మాడాటర్ కన్నుదెరచిచూచుటలేదు సంహాజ్వరబాధతోయున్నది. జూడుడు.

డాక్టి—అయ్యా! ఇదిటైఫాయిడ్ ఫీవర్. ఇటీజ్ యిూ హాయ్యెస్టుటెంపరేచర్ అవసరముగా ఇన్జక్షను యియ్యవలెను. అది టెూరుపీస్

చార్జిచేయబడును. లేకున్న హెూంక్లైన్.

ముర—మిష్టర్! మాకున్నదీ యొుకతే కుమార్తె. మాయవస్థలు చెప్పుటకుసాధ్యముగాదు. మూడురోజులనుండి నాఫ్యామిలీ తిండిలేక నుపవాసమొందుచున్నది. మాయాపదకెట్లోమీరు తోడ్పడి ఇన్జక్షనియివ్వుడు. మీరుకోరినరీతి ఫీజు డేసులో పే జేసెదను.

డాక్ట—ఇది వ్యాపారము గాదు. సరి. ఆల్ రైట్. కన్సల్టింగుఫీజు టూ రుపీస్ యివ్వుము, మిగత సంగతులు నావల యాలోచింతము.

ముర—డాక్టర్ జీ! మీరు ప్రాణదానమొసంగు దాతలు. బీదలకు రక్షకులు. ప్రస్తుతమున నావద్ద మనీలేక మిమ్ముల్లను బతిమాలుకొందును ఇదో రెండురూపాయలు గైకొనుము. ఇన్జక్షను మాత్రమిచ్చి అమ్మాయినిబ్రతికింపుము.

లలి—నాథా! ఈ డాక్టర్ గారు మా పినతండ్రి యగు రాధాకృష్ణగారివలెనున్నారే! (అనిసమీపించి డాక్టర్ కాళ్లను పట్టుకొని) అయ్యా! నేనునీకూతురు లలితను. ఈపసిపాపనాకూతురు. ఈతడు నా నాథుడు. మాయాపద నెట్లో నివారింపజేసి మాదుఃఖమునుదొలగింపుము. రక్షింపుము.

డాక్ట—(కాళ్లువిడిపించుకొని)అయ్యో! నేనువెళ్లెదను ఇదికుదురునదిగాదు. నీకూతురుబ్రతుకుట దుర్లభము. (డాక్టర్ వెళ్లును)

(మురళి డాక్టర్ వెంబడి బతిమాలుచు వెళ్లును డాక్టర్ వినక వెళ్లును)

ముర—ఆహా! ఏమికాలమహిమ. మొుత్త్వరగా మార్పుగలిగె. తనకూతురనిదెలిసియు సంభవించిన యాపద జూచియు నాదీనాలాపములనువినియుధనమేప్రధానము గానెంచిడాక్టరు పరుగిడెగా! అకటా! కాలచక్రమెట్లుదిరగె. అన్నిలక్షణములు మాకొప్పియున్ననాడు యెందరుబంధువులు, యెందరుస్నేహితులు. యెందరు

యాచకులు. కొందరు పరిచర్యకులు. కొందరు నవీనపరిచితులు. వారలందరీనాఁడేమయిరి. ఒకరైనను మమ్ముల మాటాడించువారులేరు. విచారించువారులేరు. గతులేమని యోచించు వారు లేరు. ఇంతటికిని ధనమనునది లేకున్న కారణమున సర్వియు సమసె. అంతయునదృశ్యతనొందె. కటకటా! యెట్లుబ్రతుక గలము కామినీ! నాకు స్నేహితులనేకులు గలరు. వారలు నాయందను రాగముగలవారు. మిగుల ధనవంతులు. త్యాగశీలురు. వారల నాశ్రియించివచ్చెద. అంతదాక నిదో? ఈ రెండు రూప్యముల తో ఖర్చులు జరుపు కొనుము. త్వరగావత్తును.

లలి—నాథా! మిమువిడచి నేనొంటరిగా నుండజాలను. త్వరగా రాదగును. అమ్మాయి గతులేమగునో.

మ:ర—లలితా! ఇది దైవపరీక్ష. ఏమిసేతము.

చం॥ వయసునువచ్చి రాకమును ♦ వైఖరివిద్యలొసంగి వేగిరన్
నయభయగౌరవంబొసగి ♦ నాణ్యపుభాగ్యములిచ్చెనంతటన్
దయనుసుసీలభావమును ♦ త్యాగమునుర్జకదుసౌఖ్యసంతతిన్
రయమునసర్వేశ్రీహరిపు ♦ రాకృతకర్మములిట్లుజేసెగా॥

కొందులకో మార్పు గలిగించె. అంతయు దైవానుగ్రహమే. వాఁడిదయలేకున్న నంతయుదలక్రిందగును. దేవి భీతినొందకుము. సెలవిమ్మునేబోయివత్తును.

లలి— నాథా! చిత్తము. (కన్నీరు విడుచుచు పాడును.)

(4 వ అ ను బ ం ధ ము)

తెరబడును

జగన్నాథశాస్త్రి గృహము

(మంచముపైపరుండి హిందూపేపరు చూచుచుండును)
(మురళి ప్రవేశం)

మురళి—హాలో మిష్టర్! శాస్త్రీజీ! మీకందరికి సౌఖ్యమే. నీవనాదినుండియు నాకు ప్రాణమిత్రుండవు. ననుబాగుగ నెరుంగుదువు. నా వర్తనాది పరిస్థితులన్నియు గ్రహించియుందువు. ఇపుడొకపనికై నినుజూడవచ్చితిని. నీవందులకు సమ్మతింతువనియేనమ్మెదను

శాస్త్రి—ఓరీ నీవెవడవు. నీసంగతి నాకెట్లుదెలియును. నినునేనెప్పుడు జూచితిని. నీవు నాకు స్నేహితుడ వెట్లగుదువు. నేనునీకేమిసహాయ మొనర్తును.

మురళి—మిత్రమా? నేను మురళీధరుండను. బహుకాలమునుండిమనము కలసి మెలసి నటించిన మిత్రులము. ఇప్పుడైనను నీకు జ్ఞప్తికిరాగలేనా?

శాస్త్రి—నీవు మురళీధరుండవా? నాకెవ్వడీ పేరుగల మిత్రుడు లేడే. నీకేమి పిచ్చి బట్టినదా? వేసమెట్లోయున్నది. చూపు లేరీతిగనో యున్నవి. రూపమతివికారమందినది. ఇప్పటి కాలమునమాబోటివారల మర్మములు దెలుసుకొని మోసగించుటకై దొంగలీవేసములతోడ దేశమున దిరుగుచున్నారు. సరికానిమ్ము నీవెవడవైననుసరే. ఇందుండి వెడలుము.

మురళి—శాస్త్రీ! నీకెందరికో యుపకార మొనర్చువాడవే. నేనతిమిత్రుండనై దీనుండనై నినుజూడవచ్చిన నన్నన్యునిగాదలంచితివే? నా దుకాలగతి యిట్లుసేయుచున్నది.

శాస్త్రి—ఓరీ! బికారీ! నీవిచారమిందుల నుతింపవలదు. వినుటకు నాకవసరవు పనులు మెండుగానున్నవి. యూరకెపొమ్ము. క్విక్, మాటాడకుము.

మురా—మిత్రమా! దూరముగ నాలోచింపుము.

చం॥ ధనమునసించెగౌరవము ♦ దాగెనుమిత్రులుశత్రులైరినా
మనమతిమార్పుగల్గెభువి ♦ మానినిశోకమునకాముసింగెన
జ్జనసహవాసమేగెకదు ♦ సంతససౌఖ్యములంతరించెజీ
వసమతినీచమయ్యెధర ♦ బాయుటలేకవసించినాడనుక॥

అన్నియు నశించిన కారణమున మీబోటి మిత్రులను జూచి కుటుంబపోషణ జేసుకొందమని తలంచి నిన్నాశ్రయించితిని. నీకు ధనమతిశయించిన గర్వమమితమై మిత్రుండని నేమనవిజేసుకున్నను జ్ఞాపకముగలుగకున్నది. ఆహా! ధనప్రభావమెంతగప్రకాశించుచున్నది. నిన్ననఁట ప్రయోజనము లేదు. ఇదినాదురదృష్టమే. నన్నిట్లుసేయుచున్నది. మిత్రమా?

చం॥ హితులనువారుమానవున ♦ కింపుగనెందరోయుందురీభువిక
గతులతిమార్పుగల్గినను ♦ కాలముదప్పినవానిప్రేమతో
బ్రతుకునుజూపిపాపమని ♦ బాగులొసంగినమిత్రుడౌనయే
గతినిదలంపకున్ననతి ♦ కంటకుడౌమరిద్రోహియౌనగా॥

గావున స్నేహితధర్మ మతిపవిత్రమైనది. మిగుల సంస్తవనీయమైనది. చెడి స్నేహితునిజేరుట విధియని నీతియున్నది. అందులకే నీదరిజొచ్చితిని.

శాస్త్రి—ఓరీ! మోసకారీ! నీవెవడవైనను కానిమ్ము నీ యబ్బసొత్తునావద్ద నేమయినను నుంచితివా? నీవుజెడునదిగాక నన్నునుజెరుపనిశ్చయించితివా? బాగున్నకాలమున శేనిపోని ఖర్చులుబెట్టి పెద్దలు సంపాదించిన ఆస్తినంతయు నాశనమొనర్చి కన్ను మిన్ను గానక నటించిననదినిలుచునా? నీదుడుకుతనము, నీగర్వము, నీతలపొకడ నిన్నుజెరచినది. ఛీ! నీవంటివాని ముఖముజూడరాదు. మిగుల పాపముసంభవించును. ఇందులకుము నీముఖముజూపకుము.

ముర— గీ॥ జాతినందున బ్రాహ్మణ ♦ జన్మమీవు
కఠినభావంబునీకేల ♦ గలిగెనాదు
కర్మగతినిట్లునలిచెను ♦ గానినీవి
భూతిశాశ్వతమనినెంచ ♦ భువినితగదు॥

మాంధాతాది మహామహులుగూడ నింతకన్న వేయింతలు గల యైశ్వర్యమును వీడి దివంగతులైరి. మంచిచెడ్డలు వెంటవచ్చును గాని నీయింటిలోగల ధనముగాని నీయాప్తబంధువులుగాని, నీ దారాపుత్రాదులుగాని, సంపాదించి నిల్వయుంచిన ధనమునకు మాత్రమందరు హక్కుదారులైననుభవింతురు.

శాస్త్రి—ఓరీ, నీ నీతులు చాలింపుము. డోంటాక్. గెటవే.
(అనితోయించును.) (తెరబడును)

(మురళి వెళ్లుతూదారిన స్వగతము)

ముర—అకటా! చెడినవారిగతులింతయేగదా?

చం॥ వెలలకొలందివిత్తలున ♦ నేకులుబంధువులాదిగాజనుల్
కలసిమెలంగిమెక్కుచును ♦ గౌరవమొందిరనేకరీతులన్
వెలసిమహోపకారములు ♦ వేగిరబొందుచునన్నితించుమన్
గలిగిననాటికాలమది ♦ కాలెనవన్నియుగాలరీతిగన్॥

ఇప్పటికాలమీరీతి మార్పులు జెందె. ధనము లేనివాడీభువిని జీవించుటవ్యర్థము. లేకున్న స్నేహితుడనని జెప్పుకొని కష్టములెల్ల విశదీకరించి నిలువబడిన నాదోస్తుహి కూర్చుండని యనుటకుగూడ వాని నోరాడదయ్యెగదా? కాల మొకరీతి నెవనికిని యుండదు. ఇది సుస్థిరమని నమ్మిన వారలెవరును లేరు. కాని మున్ను, మరొకస్నేహితునాశ్రయించెద. నెవనేమని పరివర్తనమె వ్విధమున పరిణమించునో జూచెదగాక. (పోవుచు పాడును)

(5 వ అనుబంధము)

(బహుధన శెట్టి ప్రవేశం.)

బహు — మురళీధరా! యేమిట్లున్నాడవు. నినుజూడ నాకేదో భయమగుచున్నది. ఈదివాలా వేషము మాజాతివారికే నీకేలవచ్చెను.

ముర — మిత్రమా! కాలరీతిగ నందరికిని వచ్చును. నావంటి నిర్భాగ్యునకు ముందుగా వచ్చెను. అయిన నీవేషమేల వేయలేదు.

బహు — వ్యాపారము తలక్రిందులై తారుమారులై అప్పులవారొకేసారి నగురవేసిన ఇచ్చిన వారలొక్కపెట్టున తగాదాచేసినప్పుడేదియో భద్రముగాదాచి వెంటనే ఈ వేషమును ధరింపవలసెను. లేకున్న వేరుమార్గమే లేదు. మురళీధరా! నీవానాడు పెండ్లిఖర్చులకై అయిదువందల రూపాయలు తీసుకొని ప్రోనోటు వ్రాసియిస్తివిగదా, అదివాయిదామీరుచున్నది. అసలు వడ్డీయివ్వక తీరదు. నీపైన ఇంకనిలుచుటకు సాధ్యముగాదు. ఏమిజెప్పెదవు.

ముర — బహుధనా! నాజీవనమెల్ల వ్యర్థమయినది. నానాకష్టములనుభవించె. దరిద్రమతిశయించె. కుటుంబము కటకటనుపవాసముతో కృశించె. మిత్రులందరు శత్రువులైరి. బంధువులతిదూరులైరి. నాగతి చెప్పుటకు సాధ్యముగాదు. ప్రస్తుతమున నావద్దనేమియు లేదు. దేవుడేనాటికిచ్చునో యానాడు నీ ఋణముదీర్తును. ఈ సమయమున నాకింకను కొంతధనమొసంగి నన్నుద్ధరింపుము. నీకు పుణ్యముగలుగును.

బహు — ఏమయ్యా? వెర్రిమొర్రిమాటలచేత నాయప్పునెగురవేయ నిశ్చయించితివా? నినువూరకె విడువను. మాబోటివ్యాపారులకై సర్కారువారు కోర్టులుబెట్టి అధికారులను నియమించి యున్నారు. వకీళ్లు. జవానులు. అమీనాలు. అధికార్లు. గుమాస్తా

లు. అందుకు మావారలే, దాఖల్ జేసి, వారంటు బెట్టి నిను జైలున కంపెద.

ముర — అయ్యో! వున్నది దాచుకొని మాయవేషముల చేత నెగుర వేసిన వానికి గదా పైవారలు శిక్షించునది.

బహు — ఓహో! యివికొన్ని నీతులా? యదియుచోట పనుగొండనిన యెంతటివానినైనను పట్టుదలతో యేరీతినయిన శిక్షింతును.

ముర — అనాడా యధికారులవద్ద నాసంగతినంతయు జెలిపెదను. వారికైన కరుణ రాకుండునా.

బహు — మురళీధరా! నీవద్ద యేదియును లేదా? బాగుగ నాలోచించి నిజముగా జెప్పుము.

ముర — అయ్యా నేనబద్ధమాడను. నావద్ద నేదయిన నున్నట్లు నీకు తోచిన దానినడుగుము. అవశ్యమిత్తును.

బహు — నీకు కోపము రాదుగదా? మానవునకు మానము ప్రాణమునకు సమానమైనది. మానము బోవునపుడు యేరీతినైన దానిని దక్కించుకొనుటకు యోచింపవలయును.

ముర — అట్లైన నీవేదేని యుపాయమున్న దెల్పుము.

బహు — నీ భార్యను ఋణమున కేల నొసంగరాదు.

ముర — హరి హరీ! (చెవులు మూసుకొని) హా! ద్రోహీ? యెట్టి కర్ణ కఠోరముగ మాటలాడితివి. యెంతటి విపరీతమును దలంచితివి. యెంత నిర్భయముగ బలికితివి. ఋణమున్నచో నిట్టి స్వాతంత్ర్యముగ ప్రవర్తించుటయా? (స్వగతమున కన్నీరు విడుచుచు) హా! విధీ నన్నేల బుట్టించితివి. యింతటి వ్యర్థజీవనుని యేల బ్రతికించితివి యెంతటి హైన్యమునకు దెచ్చితివి. యెందరిలో యెన్ని మాటలను పడించితివి. నాపై నీకింత కఠినతలు గలిగెను. నేనేమపరాధ

మొనర్చితివి. ఓరీ! ద్రోహీ! మురళీ! ఛీ! యెందులకు బ్రతికినా
డవు. పౌరుషహీనుడై వకులకేళ ముఖముఖా పెదవు. అగ్నిసాక్షి
గ గైకొన్న యువతీరత్నమును లలితను ఋణమున కప్పగింపు మ
న్నపలుకు లెటులాలకించితివి. భార్యాపిల్లలను పోషింపలేని యు
ధమాధముండవై యెందుకున్నాడవు. కులనాశకా! సుకుమార
కోమలశరీరిణియగు లలితకా యిట్టిబల్లెపు పోటులు. మనసారన
నువరించి పెండ్లాడిన యా సుదతీరత్నమునకా నీచెడుగులు. హా
యెంతఘోరమెంతఘోరము. యింతటినీచముగ బ్రతుకుటకన్న
యెక్కడనో దిక్కులేనిచోటికేగి గ్రక్కుననురివేసుకొని చచ్చు
టయుత్తమము. (అనిదుఃఖించును)

బహు—మురళీధరా! ఋణము దీసుకున్ననాడున్న పరివర్తన మిచ్చునా
డూడదు. నేనడిగినంతులకు దుఃఖింతువా. లేక నివ్యాజాలవని
దుఃఖింతువా. ఋణమనునది బహుచెడ్డదిసుమా.

ముర—మిత్రుడా! నీవడిగినంతులకుగాని, నీరుణమిచ్చుటకుగాని, దుఃఖం
చలేదు. నాబ్రతుకునకై దుఃఖించితిని. ఋణమే పురుషులకు హా
ని. అయిన నీవడిగినరీతి నాభార్యను నీయింట పరిచర్యలు సలు
పుటకై నీకు దాసిగా నుంచెద. ఆమెను నీసోదరిగా భావించి నీ
యింటిపనులెల్ల జేయించుకొనుచుండుము. నీఋణధనమును నేదె
చ్చి నీకిచ్చినతరువాత నాసతినినాకొసంగుము, సమ్మతింతువా?

నా రా య ణ శా స్త్రి ప్ర వే శ ం

నారా—మురళీధరా! యేమిట్టి కఠినముగ వర్తించితివి. నాయనా! నీ
వంశము, నీభాగ్యము, నీవిద్య, నీగౌరవము, నీకళలు, నీచతుర
త. ఈ ప్రపంచమున నెవరికైననుగలవే? అహా! యెట్టివిపత్తులు
సంభవించె. నీవు వాదగినవాడవు కావు. దేవేంద్రవైభవమునకన్న మి
న్నయైనవిభవము గలవాడవే. నాట్టిదశలుప్రాప్తించె.

ముర—స్వామీ! తామెవరో నెరుంగనుగాని తామెంతకే నను గురించి విచారమొందినవారు. తోస్నేహితులకుజూచినను ఛీ! యని బడదోసిన వారలేగాని అయ్యోయనువారలే లేరైరి. నా దురదృష్టము నన్నీస్థితిని వర్తింపజేయుచున్నది అన్యులనన్నలాభమేమున్నది.

(6 వ అనుబంధము)

నా— మురళీధరా! దుఃఖింపకుము. సర్వము సవరింపగల వాడాహరి యుండ నేల భయమొందెదవు.

ముర—మహాత్మా! ఆహరియును మాయందరి నిరాదరణజూపె.

(తలవంచుకొని కూర్చొనియుండును.)

నా—దొరకితివా బహుధనా! యెన్నిసాళ్లు త్రిప్పెదవురా. మీతండ్రి గారు గతించి సుమారొకసంవత్సరము గావచ్చె. ఆనాడు పదుగురిలో జెప్పిన దివసాలకట్నం రు 100-0-0 లిచ్చుట కింతకాలమా? అడిగడిగి దిరగిదిరగి నోరు కాళ్లునొచ్చె.

బహు—స్వామీ! ముందుది వెనుకది కలిపి యిస్తానులెండి.

నా— బహుబాగాయున్నది. మీతండ్రిదానిలో నిన్నుకలపాలనా యేమింటి.

బహు—స్వామీ? అశుభం పలుకరాదు. కుంకుమ పసపు అనండి. మమ్మలని శుభంగాచూస్తుండాలె. మీకేం తక్కువ గొప్పఆవుల గుంపులోకొన్ని తంతాయి. కొన్ని యెగురవేస్తాయి కొన్ని పొడుస్తాయి. కొన్ని పారిపోతాయి. అవన్ని లెక్కపెడితే కుదురుతుందో.

నా—అన్నీ అక్లైయైన మాటలు దద్దనున్నయే.

బహు—స్వామీ! యీవూళ్లో రెండువాదల తద్దినాలున్నవా?

నా— వున్నదే 40 యిండ్లలో ఇంటికిరెండున్నచో 80 అగును

ద్వితీయాంకము

బహు — స్వామీ? బ్రతికినోళ్లకి లేదేమి. ఇదో మీకు వైద్యంకూడాతె లిపిండాలె. డబుల్ సంభావనలు,

నా — డబుల్ సేమిటిరా?

బహు — ఔషధసంభావన దివసాలసంభావన రెండుమీ వేవైనచో మీ సంసారమునకుమస్తు. ఇదిగాక మీకు ఊళ్లో వచ్చేఆదాయమే కొల్లకొల్ల.

నా — ఔనౌను. ముగ్గినబియ్యము, పురుగు లోలచినపెసలు, బొక్క లిన్నట్లు, ముగ్గినచింతపండు, పుచ్చిన వంకాయలు, కుళ్లినమిరప కాయలు, యెండినచామకూర. యివన్నియును మాపాలిటికే.

బహు — స్వామీ? ఈ యాచారము మాయింటనేగాదు. మాజాతివా రలంతా ఒకేనడక. ఇంతేగాను.మంచివిస్తేమీరు మాటినటారో.

నా — సరేగాని? నీవిందులకెందుకువచ్చినావడవు.

బహు — స్వామీ? ఇతను ఆయిదుమూర్లరూపాయలునాకివ్వావలె నిర్బంధముగా తగాదా జేసినాను

నారా — యెందరికొంపలుముంచినాడవురా, సరే వారేమనిరి

బహు — ధనముమాత్రము జమలేదు మరొక విధంగా బేరంకుదిరింది. నారుణధనముదీరువరకు తనభార్య లలితమ్మను, నీయింట నుంచుకొమ్మనిజెప్పెను. అమ్మయ్య రంగు ప్రియమైనదే యెవరికైనా అమ్మకుంటే వకేగంటలో నా మొత్తం జమ పడుతుంది. నా కేమిభయములేదు.

నారా — ఛీ! ద్రోహీ? అతను సామాన్యుండుగాడు. గోవర్ధనరావుగారి మనుమడు, మిగుల విద్యావంతుడు కను గౌరవనీయుడు, ప్రకృతమున యతనిదరిద్ర బాగుః లేవంచున నిట్టినీచతనొందినాడు. ఇంతమాత్రమునసే యతని పరువు బోవునా? నీవు వైశ్యుడవై బ్రాహ్మణులకు శిష్యుడుగానుండి యింతవిపరీతముగ మాట్లాడవలె

నా? మాతృద్రోహీ! బ్రాహ్మణ శ్రీపవిత్రమైనవంశము. కన్ను మిన్ను గానక నీయిష్టమువచ్చినరీతి పోలెదవా? నీకితరులకివ్వవ లసినచోట కల్లపవర్తింతువా? ఋణఘణాదులు లేనివారలీభు విలోలేరా? కాలమిది శాశ్వతమని యెంచితివా? నీకునాశనకా లమాసన్న మైనది. లేకున్నచో కట్టివిపరీతమార్గమునపడుగిడుదు వా? ఔరా? నీయబ్బ మంచివాడైన నీవుమంచివాడవేమవు ఇం తటిదుర్బుద్ధియా! పదుగురిలో నాకుజెప్పినమాట దక్కించుకొన లేక నూరుసార్లువేసరికగలుగునట్లు నీకొంపజుట్టు దిప్పించుకొని యివ్వలేక గొప్పవానివలె దిరుగుచున్నావు. మంచివారల మన స్సునొప్పించిన నీకాయనుభవము త్వరలో రాగలుగక మానదు. నీరీతియే మరొకరునిన్నడిగిన నీవుసమ్మతింతువా;

బహు — ఓ! సమ్మతింతును. మాజాతి రంగునల్లనిది. నాభార్యపిడతముఖ ముది. యెవరుచూచినా వద్దందురు. బేరంచేసేవాళ్లకి సరకుపైన భ్రమపుట్టాలెన్నాయమా?

నా రా — ఛీ: మూఢా సిగ్గులేదు. అతని సెంతమాత్రము తొందరించవల ద గతిగల్గినపుడిచ్చునరమ్మా.

(ఇద్దరు పోలీసులు ప్రవేశము)

పోలీ — శెట్టిగారూ మొన్న అర్ధరాత్రిసమయమున దొంగలతో బంగారు నగలు నీవుకొన్నట్టు దెలసినది. ఇదో వారంటు. పోలీసుఠాణాకు పోదము రమ్ము

బహు — శాస్త్రిగారూ ఏమిటి?

నా — నాటికిపుడేమిత్తువో జూచుకొను. దైవముత్వరలో నీకనుభవముగలి గించెను.

బహు — అయ్యో! దొంగలతో నేన నగలు తీసుకుంటే మీకేమి. మీ రేమైన తీసుకొనదలంచియుంటిరా!

పోలీ — చోరీసొత్తులు నెవరునుకొనగూడదు.

బహు — నేను బలవంతముగ నొకనినుండి గైకొనలేదు. వారి కవసరపుపనులుండుటచేత, వారికి డబ్బు యవశ్యకమగుటచేత వారికుపకారమొనర్చుటకును నాపని సవరించుకొనుటకును. తూకం వేసితులమునకు అరతులము బాదుతీసి అయినంతకు పైకమిచ్చి పంపినాడను. వారలు దొంగలైనది దొరలైనది తెలియదు.

పోలీ — అర్ధరాత్రి సమయమున దొరలు నీవద్దకు వత్తురా.

బహు — దొంగలు రాత్రికాలమున గ్రామములోనికి వస్తే మీరలు నిద్రపోవుచుంటిరా? ఇది బందోబస్తు గస్తి కాబోలు. సరేగాని మీ మార్గము నాకు దెలిసింది. నాకిచ్చిన వాటిలో మీకర్ధము నాకర్ధము. పూరాకే కేసు ఫీసుబెట్టి నన్ను బాధించవలదు, నాకు లాభము తూకములో నే చాలు. నేమి? యిత్తునా?

పోలీ — మాకు వలదు మేము లంచమునకు రాలేము కేసు నసత్త్రాదీసి ప్రభుత్వమువారితో రివార్డు బొందగలము. గాన నీనగలను నిన్నును హాజరు చేయుంచమని మాకు వుత్తర్వు.

బహు — నగలన్నియు కోర్టుకు దెచ్చుటకవ్యొల్లేదు. కొంత కేసులోయిరుక్కున్నను మరికొంత వకీళ్లకి. సాక్షులకి. నడుమ పెద్దమనుష్యులకిం ఖర్చులకుగా వలసివస్తుంది. ఇదో నా మాటవిని మీరు బాగుపడి నన్ను బాగుపరచడం మంచిది. దీనిలో మీకేమిలాభమున్నది. వద్దికివచ్చింది సద్దుగా గ్రహించాలిగాని వద్దనరాదు.

పోలీ — నీకు మాటలు మెండయినవి. పూరకే వచ్చెదవా లేదా? మంచి మాటలు పనికిరావు.

(అని తన్నుచు బేడీలు తగిలింతురు)

నా — ఓకీ బహుధనా! చూచితివా గతులు మోసముయనున కేమివచ్చు

నది దెలియక మురళీధరుని మానసము నొప్పించితివే! గడచి బ్రతికితినని గర్వపడ రాదు. యిప్పుడు నీగతి విచారించు వారెవరు. పాపమనువారెవరు. యోచనజెప్పువారెవరు. విడిపించు వారెవరు. అనుభవమునకు రాగల్గినగాని యంతయు దెలియజాలదు. నీగర్వమేనిన్ను జెరపినది. సరియనుభవింపుము. నాసంగతి యేమిజేతువు. మాటయిచ్చితప్పరాదు రా?

బహు—స్వామీ ఈకాలమున దుర్మార్గముమిక్కిలిశోభగా పరిణమించును. సన్మార్గమెందునను ముందునకు రానేరదు. గనుక నేను ర్మార్గులనుజూచిన సన్మార్గులు గౌరవింతురు.

నా— కాని కాని నీగతినిబాగాయాలోచించుకొనుము.

బహు— (పోలీసులనుచూచి) అయ్యా! మీకు కడసారిమాట నొకటిచెప్పుతాను వింటిరా మీకుమంచిది. లేకున్న నేను తెగుట నిశ్చయము. ఇదోనగలన్నియు మీకేయిత్తును. నేరమేవలదు.

పోలీ—మాకవసరములేదు. నీవుజెప్పినట్లు మేమువిన్నట్లు పోవునేరము గాదు.

బహు—అయ్యా? ఇది కొత్తదిగాదు. యెన్నిమార్లు కొనియుందునో యెన్నిసార్లు సవరించుకొనియుందునో, మీరు మాత్రమే ఇంత న్యాయముగనున్నారు.

పోలీ—మేమన్యాయులమా, లెమ్ము నినుమర్దించిన గానిఇకమామర్యాదదక్కదు.

(అని తన్నుచు నీడ్చుకొనిపోవుదురు)

(బహుధనశెట్టి కన్నీరుగార్చుచు మురళిని చూచినమస్కరించును)

బహు—(స్వగతమున) అహా! మంచివారల మనసు నొప్పింపరాదు. ఆమురళీధరుండెంతమంచివాడు, బ్రాహ్మణుడు అతనికష్టదశలు

నేను బాగుగాగుర్తెరింగియు కదుసీచముగమాటలాడితిని. ఆతడి వ్వవలసినఅయిదు వందల రూపాయలు నాకొకలెక్కయా? పాపమామహాత్ముని మనసు నొప్పించితిని. అనరానిమాటలనిదుఃఖముననుంచితిని. ఇట్లాంటిబాకీలు పది వనూలైనను యిప్పటి నాయవస్థ నెరవేరదుగా? నను గాపాడువారెవరు. ఈకాలమున నెవరి నేవిధమున హింసించినను, యేరీతిబాధించినను, యెవ్విధమునజెడుగుగోరినను, యెట్టి యపకారములు జేసినను, వెంటనే యవియనుభవమునకురాకమానవు. (పశ్చాత్తాపముగా)మహాత్మా

(7 వ అనుబంధము)

నిన్ననరాని మాటలంటిని. నిన్నమిత దుఃఖముననుంగ జేసితిని. నీఋణము తొలగించితిని. నిను నిష్కారణముగ హింసించినందులకీయవస్థ ననుభవింప గలైను. క్షమింపుము. మన్నింపుము. (అని వెళ్లును.) (తెరబడును)

—: తాలూకా బోర్డు మీటింగు. :—

(డబద్దాళకచౌదరి ప్రెశిడెంటు)

1 హరిహరశర్మ. 2 సుబ్బిశెట్టి. 3 బుచ్చిరెడ్డి. 4 అగ్బరల్లీసాబు. 5 మనోహరుడు. 6 నాగరత్నమ్మ. 7 ఆదిఆంధ్రపుల్లన్న.

(వరుసగ మెంబర్లుకూర్చొనియుందురు)

డబ—బుచ్చిరెడ్డిగారూ! తమఫిర్కాలోచేరిన గండ్లూరునకు దారిబాగుచేయించుడని మహజర్ రాబడినది. అందుకు మీయభిప్రాయమేమి?

బుచ్చి—అయ్యా! ఆగ్రామవాసులు మిగులతుంటరులు. నిలుకడ లేని వారలు. నన్ను 2000 రూపాయలు ఖర్చు చేయించి ఓట్లిచ్చిరి. గనుక వారికిదారియనవసరము. అట్లుబాగు జేయదలంచుకొన్న కంట్రాక్టు నాతమ్మునిపేరనిచ్చిన నా ఋత్తం కొంతకు కొంతైనను జమపడును. ఆవల వారిపని నెరవేర్చెదు. లేకున్న వారలకెంతమాత్రముపకారము సలుపరాదు.

డబ—శర్మగారూ! తమ గ్రామంలోగల స్కూలును ఫస్టుగ్రేడు యెలిమెంటరీ స్కూలుగా జేయవలయుననియు విద్యాభివృద్ధిగావలెననియు కొందరు పెద్దమనుష్యులు వ్రాసి పంపినారు. తమయభిప్రాయ మేమి.

హా|శ—ప్రక్కృతమున్న స్కూలుమాష్టరు లే టయమునరీగా పిల్లలకుచదువు జెప్పక పార్టీలలో చేరుకొని కలహములు బెంచుట. లేనిపోని పంచాయితులు జేయుట. తాముఅల్లరిజనులమూకలో లీడర్లుగానుండుట. తప్పుడు పత్రములు వ్రాయుట. కోర్టులలో సాక్ష్యము జెప్పుట.మరికొన్ని వ్యాపారములు జేయుట. మెంబరులను నిర్లక్ష్యముగదూరుట మున్నగునవి సమృద్ధిగా పెరగినవి. స్కూలు పెద్దది జేసిరాబోవు స్కూలుమాష్టర్లుకూడా. వీరిమార్గములనునరించిగ్రామము జెరుపుటకా? మాకు ప్రక్కృతమున్న స్కూలునే యెత్తివేయుటమంచిది. యెంత మాత్రము మా గ్రామానికి చదువవలదు.

డబ—శెట్టిగారూ! ఈ సంవత్సరము వృత్తి పన్ను యెక్కువ జేయవలయునని గార్నమెంటువారి వుత్తర్వైనది, దీనికి తమయభిప్రాయ మేమి.

సుబ్బి—చౌదరిగారూ! అన్ని జాతులకు హెచ్చింపవచ్చును గాని మాకుమాత్రమువద్దు. మేము ఈ యెలెక్షనులో ఖర్చుచేసుకున్న పైకమేభర్తీ పెట్టుకొనుటకు లేదు. అదిమాకు జమచేయించి యిది

అభివృద్ధి చేయుడు.

డబ—సాహేబుగారూ! తమగ్రామం ఆదిఆంధ్రులకు ప్రత్యేకముగానొకభావికావలెనని పిటీషన్ పెట్టుకున్నారు వారికవసరమా? మీయభిప్రాయము దెలుపుడు.

అగ్ర—ప్రెశిడెంటుగారూ! గడచిన మొహరంలో యీ ఆదిఆంధ్రులంతా హిందువుల ప్రక్క జేరుకొని మాకు లేనిపోని తొందరలు గలిగించి మమ్ములనుచాలా బాధించినారు. గనుక వీరికెంతమాత్రము గొంతులలో నీళ్లుపోయరాదు.

డబ—మనోహరా! మీగ్రామం గర్లిస్కూలు హెడ్‌మిస్ట్రెస్ స్కూలునకు హార్మోనియం, తబలా, గజ్జలు, బాలిక లాడుటకు ముఖ్యముగా కావలసియున్నవనియు శాంక్షన్ చేయవలయు నని కోరియున్నది. మీయభిప్రాయమేమి.

మనో—ఇప్పుడున్న మిస్ట్రెస్‌కు ఆటవచ్చునా? ఆమె నేర్చియున్నగదా బాలికలకు జెప్పుట.

డబ—వచ్చియుండునుగాబోలు. లేకున్న ఆవస్తువులనుగోరదు.

మనో—నేననమ్మలేదు. గర్లిస్కూళ్ల మిస్ట్రెసులనందరినిఒకనాడు పిలపించండి. వారలనాడించి చదురుసేయించండి. వారిలో యెవరు బాగానటించిన వారిస్కూలుకిచ్చిశాంక్షన్ చేయించండి. కానిపూరకేకండ్లుమూసుకొనిశాంక్షన్ చేయరాదు.

డబ—వారలిందునన్నాట్యమాడుదురా

మనో—అయ్యా! జీతముదీసుకున్న తర్వాత. వన్నింటికి సిద్ధముగానుండవలె. లేకున్న సుఖముగా నింటిలోనుండవలె. వారలసంగతిసీకు తెలియదు. నీ దినోజులకిందట నే నాగర్లిస్కూలును విజిట్ జేయుటకుబోయియుంటిని. ఆమె యుక్తవయస్సుగలది. వివాహముగానిది. సిగ్గరిగానేనటించినది. ఆ మెకుజీతముహెచ్చింపచేయుమనినను

కోరినది. సరేనని మాయింటికి నీవు సాయంత్రం 7-8 ఘంటలకు రమ్ము. మనమిర్వురము కలసి ఏకాంతమున మాట్లాడినగాని నీకోరిక నెరవేరదని జెప్పితిని. తలవంచుకొని బదులుమాటాడలేదు. నేజెప్పినరీతి రాలేదు. మదము తలకెక్కినది. బి. ఏ. ప్యాసైనవాడు 15కు పనిసేయుచుండ ఆడదానికిరవై రూపాయలిచ్చిన నది యెట్లు మాటవినును. అందరి నొకనాడు పిలపించి చదురు చేయించుము. జల్సా చేస్తాము. కన్నులతో చూస్తాము.

డబ—నాగరత్నమ్మగారూ! మీ జానుమిడిల్ స్కూలును హైస్కూలుగా మార్పు జేయవలయు ననియు తమ బోర్డు నుండి ప్రభుత్వమువారకి ఏకగ్రీవముగా సిఫార్సు జేయవలయు ననియు కొందరు పెద్దమనుష్యులచేత చేవ్రాలు చేయించి హెడ్మాష్టరుగారు మహాజరును పంపి యున్నారు. ఇందులకు మీ అభిప్రాయము దెల్పుము.

నాగ—ప్రెసిడెంటుగారూ! ప్రకృతమున్న స్కూలునే యెత్తివేయుట మంచిది. టీచర్లు నిరంతరము గ్రామజనుల పార్టీలలో జేరి యెలెక్షను పోలింగులలో నిల్వబడి ఓటర్లను తమ కిష్టమైన పార్టీకి ఓటివ్వమని నిర్భయముగా ప్రచారమొనర్చుచు మెంబర్లతో గూడ నిర్లక్ష్యముగ నిష్టమువచ్చినట్లు దిరుగుచున్న యిట్టి టీచర్ల స్కూలునా అభివృద్ధి జేయుట. ఒకడు గాకున్న నొకడైనను మర్యాదగా నటించువాడు లేడు. కలతలు పెంచుట తప్ప వీరల కింకొక పనియే లేదు. మీ రెంతమాత్రము శ్రద్ధవహింపవలదు. వీరలందరిని నొకేసారి దూరముగ మార్చి క్రొత్త వారల నిందున వేసి కొంతకాలము జూచి నగాని యాలోచింపవీలుగాదు. లేకున్న చో వీరి చర్యలతి చిత్రములు

డబ—సభ్యులారా! అన్ని విషయముల కాక్షేపణ లున్నవి. కాని సరవేరుటెట్లు. మీ సంగతులే యట్లుండ నా సంగతి జెప్పకున్న మీరు నవ్వుదురు. 40 వేల రూప్యములు ఈ పదవికి ఖర్చాయెను.

వాటినిజమపరుచుకొన్నట్లు. ఋణబాధ మెండైనది. తగాదాలు పెరుగుచున్నవి. నాగతివిచారించువారెవరు.

సుబ్బి—చౌదరిగారూ! "ధనమూలమిదంజగత్" అన్నట్లుమీరుమాకందరికిగొప్ప. మమ్ములను భాగరీతిగ జేర్చుకొన్నట్టయిన నొకయుపాయమును దెల్పెద. కంట్రాక్టర్లతో అర్ధ భాగము లాభమున్నుగోరుట. స్కూలుమాష్టర్లతో మూడుమాసములజీతం బిగపట్టుట. ఫర్నిచరులో కొంత హెచ్చురేట్లువేసి మిగిలించుకొనుట. స్కూళ్లను విజిట్ జేసినట్లుడైరీలో వ్రాసుకొని బత్తాలుతీయుట. ఇంకననేకములునీచేతిలోనున్నవి. అన్నింటిని సవరించుకొనిన నంతయుమేలుగలుగును. అయితేమాకు దెల్పి మమ్ముల జూచుకొనిప్రవర్తించుడు. లేకున్నమా నాగరత్నమ్మగారుఒక్కనారి మెంబర్లవద్దకుజని విశ్వాసరాహిత్య తీర్మానమునకుప్రయత్నించును. గనుక హుషారుగా బోర్డు పరిపాలన చూచుకొవలయును. ఈకాలమున ఆడవార లాశ్రయమున కతి గౌరవము సుమా.

(పాడుచు మురళి ప్రవేశం)

(8 వ అనుబంధము)

ఉ॥ ఎందరినాశ్రయించితిని ♦ యేగతిదేశముల్గ దిరంగితి
న్నెందరితోడబల్కితిని ♦ యెందరిమిత్రులతోడ జేరితి
న్నెందరిచర్యలన్ గనిన ♦ నేవిధమైనఫలంబుగల్గలే
దెందుననేగవ్యర్థమయెనేగతి ♦ సీధరనుందునక్కటా!

యెంత కష్టపడినను యుద్యోగము దొరుకదయ్యె చూతము. ఈ తాలూకుబోర్డువారినైన నాశ్రయించెదగాక. (అని ప్రకాశమున) అయ్యా! ప్రెశిడెంటుగారూ! నేనుబహుకాలము

నుండి యుద్యోగము కొరకై అనేక దేశములు దిరిగికష్టపడు చున్నాడను. కుటుంబ పోషణ జేసుకొనలేక మిగులయవసలనం దుచున్నాడను. కడుబీదవాడను. దయగల్గితమబోర్డున నొకయు ద్యోగమును దయచేయుడు.

డబ—అయ్యా! మాబోర్డులోగల మెంబర్లుగాని, అధ్యక్షుడు గాని, వే లకొలది ఖర్చుజేసుకొని పైకివచ్చినవారలు. వారలందరొకేతీ ర్మానమును జేసినారలు. నీకుద్యోగము కావలయు నన్నచో మూడుమాసముల జీతమును ముందు నగదుగాయిచ్చిన, అవ ల యుద్యోగమిత్తును. పైకమిత్తువా?

మురా—మహాప్రభో! మీకివ్వగలిగినంత ధనమునావద్దయున్నచో, నే నుద్యోగమునే యాశింపను. నేను మిగులవిద్యావంతుడను. గొ ప్పయింటి వంశమువాడను. కాలగతి మార్పుగలిగి మిమ్ములనా శ్రయింప గల్గితిని. నాబోటివాని ధనము మీ కెంతటియవసర మునకు దోడ్పడును. నాయందుమాత్ర మనుగ్రహ ముంచి ను ద్యోగమొసంగుడు. ఉద్యోగమున జేరినతర్వాత మీధనము స మకూర్చియిచ్చెదను.

డబ—అయ్యా! అది కానిపని.

మురా—అధ్యక్షా! నీవును నానమూనుండవే, ప్రజలంద్రరమాయకులై మీబోటివారలను లోకల్ బోర్డులలో నెక్కించి దేశమునుపా డుజేసుకొనుచున్నారు. మావాడని యభిమానించిన వారలకే జెడుపులు జేయుట. వేలకొలదిధనమును త్రాగుబోతులకొసం గి మంచివారలను పైకెక్కనీయక మీబోటివార లిందున జేరి ప్రజలసొత్తంతయు పాడుజేయనిశ్చయించితిరి. జల్లాలక్రిందను బత్తాలక్రిందను కంట్రాక్టులక్రిందను బోర్డుసొత్తంతయు ముగిం ప నిశ్చయించితిరి. ఇంతపబ్లిక్ గా లంచమడిగినబోర్డులు దేశము నకుముందెంత యుపకార మొనర్ప గలవో యూహింపదగును.



అయ్యా! [illegible] [illegible] నేను నిర్ధనుడను.

డబ — ఓరీ! మొనగాడవునీవు మమ్ములను దండింతువా? పూరకే బొమ్మ లేక నీకర్థచంద్ర ప్రయోగముగావలెనా?

(అందరు మెంబర్లు లేచి త్రోయుడు త్రోయుడు అని త్రోయించుదురు)

(తెర బడును)

ముర — (వెళ్లుచు) జగదీశా నీమహిమ లెన్నిరీతుల గల్పింప జేయుచున్నాడవు. ననుపరీక్షింప నిశ్చయించితివా. అంతయు నీమహిమ యేగదా. నీవేరీతినటింప జేసినను యన్నియు ననుభవింతుగాక.

(అని దుఃఖించుచు నిష్క్రమించును.) (తెర బడును)

ఇది ద్వితీయాంకము



శ్రీ

సంసారయాత్ర.

తృతీయాంకము.

(లలిత విశాలకు విసరుచు కూర్చొని యుండును.)

[గోపెమ్మ ప్రవేశం.]

గోపె—లలితా! యేమిప్రారబ్ధమే? ఇంటిపనుల నొకటైనను జేయవు. శ నిబట్టిన దరిద్రదేవతవు. మాకొంపకు దాపురించి నను యేపుకొనితింటావుగదవే.

లలి—అత్తగారూ! నన్నెందులకు బాధించెదరు. విశాలవాళ్లు నన్నువి లేదు నాకేమియు తోచుటలేదు. నిదానించిననన్నియు జేతును. వూరికెదూరకుము.

గోపె—యేమి వయ్యారివే, యేమి వగలాడివే, నీకేమియు దోచకుండగనేకాబోలు, అరపడి దినికూర్చుండెదవు. తోచియున్నచో పడికి సంసిద్ధవైయుందువు.

(మురళి ప్రవేశం)

లలి—(లేచి యెదురేగి) నాథా! ఇల్లు విడచి వారము రోజులయ్యెనే యే యే దేశములను దిరిగితిరో యెవరెవరి నాశ్రయించితిరో,

యెంతటి బాధల నందితిరో, అయ్యో! హోము నల్లబడినదే, శరీరము శుష్కించినదే, ప్రాణేశా యెంతనొప్పి బడితిరో.

ముర—(కన్నీరు విడుచుచు) కామినీ! నాయవస్థలతి కఠినములు. నా పురాకృతకర్మమతివిపులముగా ననుబాధించుచున్నది. ననుబట్టి నశని నావెనువెంటనే వచ్చుచున్నాడు. యేమని వచింతును. ప్రపంచమున ననేకులకు మిత్రులుందురుగాని, నావంటివానికిమిత్రులెందుననుండరు. ఆహా! ఏవిధమున తలంపకనూరకుందమన్నను వారలొనర్చిన ఘాతుక కృత్యములకు మనస్సు నొప్పిజెందుచున్నది. ఒకడు అతినీచముగ మాట్లాడుచు భటులచేత ద్రోయించెను మరొకడు ఋణధనమునకై నీభార్య నిమ్మనిగోరను అందులకు సమ్మతించితిని. భగవంతుడాకస్మికముగ వానికి కారాగృహ ప్రాప్తిగలిగించెను. ఉద్యోగమునకై తాలూకుబోర్డు వారినాశ్రయించితిని. వారలు ధనాశాపరులై పసుల కొంపలు ముంచదలంచి లంచమిచ్చినగాని ఉద్యోగమివ్వమని నెట్టించిరి, కాదగినవన్నియు నెట్టికొరంతలేక జరుగుచున్నవి.

లలి—నాథా! కాలవైపరీత్య మపారముగానున్నది. అయినదానిమహిమనంతయు మనపైననే నవారిజేయుచున్నది. లేకున్న మిత్రులందరు శత్రులగుదురే, రాత్రి యనక పగలనక తిమతిమ పనులను నెరవేర్చుకొనటకు మనల నాశ్రయించి మనయింటదిని మనలతోనుపకారమొందిన వారలై నిట్లనల్పుట. నింతకన్న ద్రోహముండునే, ఇంతకన్న నరకముండునే? ఋణమునకు భార్యనిమ్మన్న వానినోరట్లాడెను. కాని విశ్వామిత్రుని ఋణమునకై చంద్రమతి కాలకౌశికునింట నుండలేదా? హా! యింక నెంతటిముప్పులురానున్నవో తెలియదుగదా?

గో౭—(ప్రక్కనుండితటాలునవచ్చి) నాయనా! మురళీ! నీవు వెళ్లినప్పటినుండియు దీనిబాధలమితమైనవి. నన్ననరాని మాటలని

ల్లువెళ్ళిపొమ్మని బడదోసి నన్నురచ్చబెట్టి అనేకవిధముల హిం సించుచున్నది. యేభావియో, యేచెరువో, జూచుకొనుట యు త్తమమని నిశ్చయించియుంటిని. ఈసంగతి నీతోజెప్పి యేదో నిశ్చయింతమనివూరకున్నాను. నీకుదీనిపై యిష్టమున్నచో నను వదలుకొనుము. యేమెరుంగని నంగనాచివలె నీవద్ద నేదో సు ద్దులుజెప్పి నిన్నుసంతోషింపజేయును. బహుమాయలమారి.

ముర—(కోపమున) ఓసీ! కిరాతకీ! నీకునునాకును పెద్దదై, అన్నివిషయ ముల నారితేరిన ఈ ముసలమ్మను, లేనిపోని మాటలని నానా బాధలు బెట్టితివిగా? పిన్నపెద్దల మర్యాదలను గమనింపక స టించిన నను మాత్రము గౌరవింతువా? నీవినయములు మిగుల మాయోపాయములైవవి. నీముఖముజూడరాదు. స్త్రీ లేమిసా మాన్యులా? పాపీ! నిను కనికరించిన పాపముసంభవించును. నా యింటనుండకుపొమ్ము.

(తన్నును లలిత మూర్ఛిల్లి క్రిందబడును) (తెరపడును)

(లలితప్రవేశం)

(9 వ అనుబంధము)

లలి—అకటా! నేనెంత పాపినైతిని. ఆడదాననై జన్మించుటయే మిగుల హేయము. దరిద్రమనుభవించుటయుగాక కూతురకు రాగల్గి న యాపదకు పరితపించుటయుగాక, పతినిగూర్చి విచారించుట యుగాక, అన్నాహారములులేక కృశించుటయుగాక, నన్నిటిక న్న నీయత్తగారి బాధ లమితము లయ్యె. ఓదార్చుకొని యెంత మాత్రము విసుగుజెందక మిగుల సభక్తిపూర్వకముగపరిచర్య లుజేసినను ఆమె ఓర్పులేనితనమెల్ల నాపైనజూపకమానదయ్యె

ఆమె పెద్దదనియు, ఆమె మాటలే నిక్కమనియు, ఆమెవర్తన
మే గొప్పదనియు నాపతి నిశ్చలభావమున నమ్మె. కానిమ్ము,
నన్నింతమాత్రమునను విచారించక నా వాళ్లంతయు జెడగొట్టి
నను హింసించెగా? యెంతటికని యోర్చుకొందును. ముందువి
కలుజూడక పురుషులు తమసతులను చేతిలోని కీలు బొమ్మలని
తలంచి హింసింతురు, ఇందులకైగదా స్త్రీలు సంపూర్ణస్వాతం
త్ర్యము గావలెనని చెలరేగుట. మర్యాదలకు లోనై కాపురము
నెరవేర్చుకొను వార లిట్టిబాధలు సహించలేకయే? తటాలున
యే చెరువుననో, యేభావినో, బడిమృతించుట. లేకున్న నింతవిప
రీతమా? న్యాయాన్యాయము దెలిసికొనక మిగుల కఠినమును
బూని అబలనగు నన్నా? ఇంతటి బాధలుబెట్టుట. (దుఃఖించు
చు) హా! కృష్ణా! పతికనాదరముగల్గిన సతి బ్రతికి యుండుటక
న్న వెంటనె మృత్యుదేవతా సందర్శనమొందుట సమంజసము.
మిగుల శ్రేయోదాయకము. కృష్ణా! కృష్ణా! (అని కంఠమున
కు త్రాడుబిగిలించుకొనిఉరిపడును)

మురా — (ప్రవేశించి త్రాడుగోయును) కామినీ! యేమిది, యెంతటి
ఘోరకృత్యమునకు బూనితివి. ఆహా! యెంతటి విపరీతమార్గము
నకు గడంగితివి.

లలి — నాథా! నావంటి యనాదరణీయులుండుట కడుహేయము.
ధర్మయుతమగు స్త్రీలు త్వరలో మృత్యువు నొందుట యుత్తమ
ము. కాలమే విపరీతముగ నడచుచున్నది. నన్నేల మృత్యువునుం
డితప్పించితిరి. నావల్ల నీకీకష్టములుగల్గుట నేనునీకహితురాలను
గదా? కోరి కోరినినుపెండ్లాడి పెక్కుయవస్థలకు లోనై పలుబా
ధలననుభవించుచూ పతియే దైవమని నిశ్చయించి సర్వధర్మములనె
రింగి. నిశ్చలభక్తితో వర్తించినను మీకవి హేయముగా దోచె,
అత్తగారిమాటలే అతిప్రియములయ్యె. ఆమె పెద్దదగుటయు

చిన్నతనమునుండి మిము రక్షించుటయును బట్టి ఆమె మాటల యందతి సత్యమున్నదని తలంచి నిక్కచ్చిగా నను బాధించితిరి. ఆమెను నమ్ముట నమ్మతమేగాని, నేనందున కొంతైనను పనికిరా కపోతినిగా. ప్రాణేశా! నా మనోభిప్రాయము ను గుర్తెరింగినా నటలను పరికించి నను విచారించి దండించి నన్నేరీతి శిక్షించిన ను నినుమీరుదాననా, అత్తగారి సొంతమాత్రమున దూరియు న్నను, నీచముగా జూచియున్నను విరోధముగ తలంచి యున్న ను అవిధేయతగానటించి యున్నను నాశరీరము వజ్రదండపురు గులపాలై నరకమునబడి మురుగుగాక.

ముర—తన్వీ! యేలయింత ఘోరప్రతిజ్ఞ జేసెదవు.

లలి—నాథా! మీయనురాగమే నాకుశరణ్యమని నీసేవయేనాకు పరమ పదమని నీసుఖమేనాకానందభాగ్యమనినమ్మినన్ను అతిచులకన గాజూచితివే, యేనమయమునగాని నీయాజ్ఞజవదాటియుందునా మీకుగల్గినయవస్థలు నావిగావా, మీకు రాగల్గిన కష్టములనేన నుభవింపలేదా? నేనెవరు మీరెవరు. భేదభావ మెందయినగల దే. నే నేమపరాధమొనర్చితిని. మీమాటకేనాడైన నెదురాడితి నా? స్త్రీలబలలనిగదా మీయూహ మిమ్ములనేల ననవలయు ను. నన్నేల నిట్టిహీనురాలుగా నొనర్చెనో, యాహరి ననవల యును. ఎన్నిటికని యోర్చుకొందును. (కన్నీరు విడుచుచు) ఛీ; ఛీ! ఆడదానిజన్మయే అధమాధమమువిశాలకుగల్గినబాధకై దుఃఖించి దుఃఖించి నా శరీరమంతయు కృశించె. అయిన నీజన్మ త్వరలో మృత్యువు నందుటయే యుత్తమము. ఈ భువియందిక బ్రతుకుటనొరులకుముఖము జూపుటమహాపాపము.

చం॥ పతినతిపైననంతతము ♦ పారముగాదయనుంచినెందునన్
జతగమెలంగిశాంతమున ♦ సౌఖ్యములొందిమరేయవస్థలన్

గతులతిమార్పుగల్గినను ♦ కాపురమీడ్చుచునొక్కరీతిగా
సతతమునున్న దంపతులు ♦ సౌఖ్యమునుందురెగాని యిద్దరల్॥

ఇట్లుండిన కాపురమే కాపురము. ఒకరికొకరికహితము గల్గినఁ అది భిన్నమగునేగాని, యొకటిగా నుండజాలదు. నాథా! మిము నిరంతరము స్మరించుచు త్రికరణశుద్ధిగా పరమ సౌఖ్యము లొసంగు దైవమని నిశ్చయించినదానను. అతి కనికరమున నను జూడుము. అపరాధములక్షమింపుము. దీనురాలను. నన్నన్యథా తలంపకుము. (అని కాళ్లపైబడి దుఃఖించును)

ముర—(లలితను లేవనెత్తి తలపై చేయినిడి) లలితా! నేవ్యర్థజీవనుడను. నిర్భాగ్యుడను. మహాపాతకుడను. పరమద్రోహుడను. తన్వీ!

మ॥ నినుహింసించితికామినీపతితుడ ♦ న్నిక్కంబుగాద్రోహుడన్
ఘనదారిద్ర్యపుబాధకై వగచుచున్ ♦ కాఠిన్యముల్ గల్గెనా
మనసెట్లోజరియించె నేగతిని ♦ మార్గమ్మెంచుగానన్ ధరన్
మనియుండన్ కడునీచమయ్యె మమ ♦ మతేమన్నింపునాతప్పులన్॥

అహా! బాగున్న కాలమున నీసపర్యలు, నీ మృదుమధుర వాక్యములు, నీకరుణారసజూపులు, నీయనురాగసౌఖ్యముల, నెంతవర్ణించినను దీరదు. తలంచుకొన్న గుండెలునీరగును. కామినీ! నీయందేమియు తప్పులేదు. నీవేమియు మార్పుగాలేదు అతిదరిద్రావస్థలననుభవించుచు దారాపుత్రాదులను పోషింపలేనియసమర్థుడనై, దేశదేశంబులను దిరగి పిచ్చిబట్టి మనస్సు వికలత గలిగి యేదియు దిక్కుదోచక నిను మిగుల కఠినముగ హింసించితిని. నీశరీరమును జెడగొట్టినినుబాధించితిని. తెలివిలేనిమూఢుడనై నినుగాసినొందించితిని. తన్వీ! క్షమింపుము.

(10 వ అన్న ఖంధము)

ఇన్నిదినములీ నిర్భాగ్యునితో పడరాని బాధలొందుచు కాపురమొనర్చిన నీసాహసమును మెచ్చదగును. హంసతూలికా తల్పమున పరుండునంతటి యైశ్వర్యముగల నింటబుట్టిన నీకిట్టి యవస్థలు సంభవించుట. కోపమున నెన్నియనరాని మాటలంటినో, యెంతకఠినముగ నినుగొట్టితినో, యెన్నిరీతుల నినుబాధించితినో, విధీ! నన్నేల నిట్టి యున్మాదుని జేసితివి. తన్వీ! నీ శరీర మెంతనొచ్చెనో, యెంతగదుఃఖించితివో, యేమని తలంచితివో, ఆహా! నేనెంతటి కృతఘ్నుడను, ప్రియసీ! నిను బాధించినందులకీ యధమాధముడు నరకకూపమునబడి, పరితపించుగాక. దైవమా, మమ్ముల నేలనిట్లు బాధలపాలు జేయుచున్నాడవు పరీక్షించెదవా? యేమైనను నీ యనుగ్రహమే గదా? మాయిర్వురిభావములు మాత్రము మార్పు జేయకుము. తన్వీ! ఈమందభాగ్యుని కనికరమున జూడుము. ఈ అపరాధినిమన్నింపుము.

లలి—నాథా! యెందులకింతటి దీనాలాపములు.

శా॥ ఏయే దేశములన్ దిరంగితిరో ♦ యెవ్వారిన్ గనుగొంటిరో
యేయేరీతిని సంచరించితిరో ♦ యెయ్యే బాధలన్ బొందితో
యేయేదుర్గతిగంటిరో యెవనితో ♦ నేమైనచీవాట్లునున్
యేయేరీతిగ బొందిగుందితిరో ♦ యేమైతిరో వల్లభా॥

నాథా ఈ శరీర మన్నింటికిని యోర్చుకొన వలయును గదా? నాసంగతినివదలుము. మీశరీర మెంతటి బాధలొందెనో యెంతగ పరితపించెనో, కష్టసుఖములు సమానమనితలంచి ధైర్యమునుబూని కాపురమును జరుపుకొనవలయును. అధైర్యమొందిన మనకు జెప్పువారెవరు. మనలను రక్షించువారెవరు.

మురా—నిజము, నిజము, తన్వీ? నేను కలకత్తా నగమురనకువెళ్లి కార్పొరేషనులో నుద్యోగమునకు ప్రయత్నింతును. సఫలమగుటదు

ర్లభముకాని, తుదకు పాకీపనినైననుజేసి కొంతద్రవ్యమును సంపాదించెదను. ఉద్యోగము స్థిరమైనచో అందరమచటికే బోదము. నీవు దుఃఖమునుమాని శాంతముగ కాపురము జరుపుకొనుచుండుము. నేను వెళ్లివత్తును. (నిష్క్రమించును)

(తెరబడును)

(లలిత. రామమోహన్ ప్రవేశం)

రామ—అమ్మాయీ లలితా! మీసంసారపు చిక్కులన్నియు నాకొక మిత్రునివల్లదెలసివచ్చితిని. ఒక్కజాబైనను వ్రాయనైతిరిగా నేము సవరింపలేకుంటిమా.

లలి—తండ్రీ! చెడినవారలను చేబట్టువారొకరును లేరు.

గీ॥ హితులు బంధువులాదిగా♦సుతులు సతులు
ధనమునున్నంతకాలము♦దరిని జేరు
చుండ్రునదిమార్పుగలిగిన♦సులభముగను
దూరచుందురునన్నిటన్♦జెరుపుచుంద్రు॥

ఇట్టివిధానమే ఈకాలమునజరుగునది. మాయవస్థలు మాబాధలు మాగతులువిచారించువారేవరు.

రామ—అమ్మాయీ! జరిగిపోయినది పోనిమ్ము, నీమగడెందులకు జనెను. అతనిపరిస్థితులేమి?

లలి—ఉద్యోగముకొరకై కలకత్తానగరమునకు వెళ్లెను. వారమయింజులైనది. వారినుండియు త్తరములేమియురాలేదు.

రామ—అట్లయిన, కుమారీ, 8-10రోజులలో నేను కలకత్తాకు వెళ్లెదను అతనిని సందర్శించి పరిస్థితులన్నియు గనుగొని వత్తును, అతడువచ్చువరకు మనయింట నుండువురమ్ము.

లలి—తండ్రీ, పతియింట లేనిసమయమున వారియాజ్ఞలేక నేపుట్టినిల్లు జేరుటన్యాయమగునే.

రామ—అమ్మా! నీపతిని నేతోడ్కొనివత్తును. ఆతనితో నీ కెంత మాత్రము మాటరాకుండ నేవచింతును. మీయిద్దరిని మాయింటనుం డునట్లుజేసెదను.

లలి—మాఅత్తగారిగతులేమి?

రామ—అత్తగారును నీవును రావలయును.

గోపి—(ప్రవేశించి)ఏమేలలితా మీతండ్రిగారితో నాపైయేమేమో చాడీలుజెప్పుచున్నావా కానీ నీబ్రతుకేయిది.

లలి—అత్తగారూ! మాతండ్రిగారు మనలనిద్దరిని దోడ్కొనిపోవుటకువచ్చియున్నారు. మీకుమారునచటికి బిలచుక వత్తురు. అందుమీరును నేనును అతనిక చూడవచ్చును.

గోపి—మనమతికష్టముల ననుభవించువారల నితడుగాపాడునా?

రామ—అమ్మామీరిరువురును అచ్చటసుఖముగానుందురు రండి. మీకుమారుడచటికేరాగలడు. సందేహింపక ప్రయాణముసల్పుడు.

(అందరునిష్క్రమింతురు) [తెరబడును]

(రాజారావు. మురళి ప్రవేశం)

(రాజారావునుచూచి మురళికాళ్లపైబడును)

రాజా—(మురళినికాళ్లతో తన్నుచు) ఓరీ? బికారీ? యెవడవురా నా కాళ్లపైబడుచున్నాడవు. ఇదో కానీ తీసుకొనుము.

[అని కానీపారవేసును]

ముర—మిత్రమా? నేను బికారినిగాను. నీప్రాణమిత్రుడగు మురళీధరుడను. నాకుగల్గినదరిద్ర్య మనుభవింపలేక నిను దర్శింపవచ్చితిని.

రాజా—ఓరీ ద్రోహీ! ఒక్క క్షణమున దేశమునంతయు దోచు ద్రోహివ లెగన్పట్టుచున్నాడవు. అపవిత్రవంతుడగు మురళీధరుండని వచిం చెదవా. నీవెవరివో అతని పేరిడుకొని మాయ వేసమూని నన్ను మోసగించి జంపరాగల్గిన చండాలివి. నిన్నీక్షణముననే కారా గ్రహమునకంపెద.

ముర—రాజా రావు? నేను మాయామురళినిగాను. నన్నావరించిన దశమా యగాగన్పట్టుచున్నది.

రాజా—నిక్కముగా నీవు మురళీధరుండవా.

ముర—(కన్నీరు విడచుచు) నిజమెరింగించినను కాలము సత్యముగానే పరి ణమించుచున్నది. ఔరా! యేమినావ్యర్థజీవనము. మిత్రమా పలు మార్లు నీకెన్ని మేలులో జేసియుందును అన్నింటిని మరచితివిగా బోలు. దారపుత్రాదులను పోషింపలేని యధమాధముండగు ని జమైన మురళీధరుండను నేనే. కడుపార నొక పూటనైన తినుట కన్నాహారము లేక నా కుటుంబమెల్ల మలమల మాడుచున్న ది. నిన్నాశ్రయించి యైనకలియో అంబలియో కడుపు నింపుకొ నుట కాశించితిని. మాదురవస్థల త్యద్భుతములు. నేవచించుటకు సాధ్యముగానివి.

రాజా—ఛీ కులనాశకా! యెంతనీచుడవైతివి. ఓరీ! నీనిక్కులు, నీసాగ న్ను, నీభోగము, నీగర్వము, నీత్యాగము, నీచాతుర్యము, అవన్ని యునేందేగెను. ముందు రాబోవ్వగతులు గమనింప కిట్లయితివి. యెంతటిధనవంతునికూతురిని పెండ్లాడితివి. యెంతవిద్యావంతుడ వైతివి, యెంతటికళలతో మెలగితివి ఛీ! మూర్ఖా. నీవు జెకీల మె నుజెరపి నన్ను జెరుపుటకిటువచ్చితివా. నీముఖము జూడరాదు. సి గ్గులేక ననుజూచుటకు నీకుమనసెట్లొప్పెను.

ముర—(తలవంచుకొని దుఃఖించుచు) మిత్రమా! తటాలున బల్లెముల

తోఁపాడిచిచంపినను బాధయుండదు. మాటఃపోటులకీశరీరమునస హించుటమిగుల కష్టము. చచ్చినపామును బడెలతోఁ కొట్టుటస మంజసమా నీవు మిగులగారాబమున నన్నాదరించినను లేకున్న నుమంచిదే గడచినమిత్త్రిలలోఁ నిన్నొకని జేర్చుకొని గణించెద.

రాజా—మూర్ఖా! నిను కండలు,కండలుగా తరిగికాకులకాహారమిడినను దోసముగలుగదు. మరల నాయెదుట నిల్వబడి మాటాడెదవా పొమ్ము (అనిబూడ్సులతో గొట్టును)

మురా—(తన్నులుదిని)ఓరీ! మిత్రిద్రోహీ నీవుధనవంతుడైననాకేమిరా (మీదబడిగొట్టును)

(రాజారావుపరుగెత్తును)

మురా—అకటా!

(11 అను బాధము)

యెవఁ నీసమయమున నాశ్రయించిననునిష్కారణమున బలవద్విరోధులగుచున్నారు. ఇదంతయు శ్రీహరి మహిమయే. లేకున్నవీనికినే నెంతయు పకారము జేసియుందును. చిన్ననాటనుండియు నాయింటదిని నాతోఁపెరగి నారీతిగనే వర్తించి నాసరిచదివి నా ధనమునే ఖర్చుపెట్టి వీనిని పైకిదెచ్చితినే, వీనికి పెండ్లిమున్నగు కార్యములనుగూడ జేసితినే, సోదరునికన్న మిన్నగాజూచితినే, అన్నింటిని మరచె, ఔరా! యెంతటివాడైనను స్నేహితునికను గొనిన కౌగలించుకొని యోగక్షేమములనడిగి ఆదరించి వాని గతులను విచారించి తగు సహాయము సల్పినగదా మిత్రధర్మము. లేకున్న చేతగాదని మైనముగ జెప్పిపంపుటగూడ నొకధర్మమే. యెంతటి కఠినమానసుడీదురాత్ముడు. మిగులగా రాబముగ పెరగిన నీశరీరమునకా బూడ్సుల దెబ్బలు. అనవర

తెము కడుసౌఖ్యములందిన నీమానసిక మునకా జెడుగుపలుకులు. కాలమా! నీప్రభావమంతయు నాపైననే ప్రసరింప జేసితివిగా, నావంటి పరమఘాతకుఁడీయుగమున మరొక్కఁడు లేడుగాబోలు ధర్మమా యొందుదాగితివి. న్యాయమా యెందుమరుగుపడితివి. కనికరమా యెందునదృశ్య మొందితివి. స్నేహమా యేదారినిబట్టితివి. దైవమా నీవొందునదాగితివి. హా! నాబోటి దురదృష్టుని పై నీకుకతినము గల్గెనా. కానిమ్ము మేకాలమున కేమివచ్చినను యనుభవింపక దీరదు. మానావమానములు లేని ఈ మురళి పశువున కేదిగల్గినను, యెద్దిప్రాప్తించినను, నెరచువారలే లేరు. ఇది యంతయు దైవపరీక్ష. నేనిదేదారిన వెళ్లి మామగారగు రామమోహనగారినిజూచెదగాక. (నిష్క్రమించును)

(తెరపడును)

[బ్యారిష్టర్ రామమోహనగారి గృహములో]

గాంధీపటమునుంచుట

(లలిత దుఃఖించుచు పాడును)

(12 వ అనుబంధము)

లలి — హా! దైవమా! మమ్ములనేల నింత క్రూరదృష్టితో జూచుచున్నాడవు. మేమేమపరాధ మొనర్చితిమి. నిరంతరము నీచరణ సేవానురక్తులమైయున్నారమే, యేలనమ్ముల హింసించు చున్నాడవు. కృపానిధే. పతి సందర్శనము త్వరలో నాకు గలుగ జేయుము. నేననవరతము దుఃఖించుచున్న మా తలిదండ్రు లూరకె విసుగు జెందెదరు. నాభర్తకు కడునీచుడు.

[రామ మోహన ప్రవేశం]

రామ—అమ్మా! లలితా! నిరంతరమూరకేల దుఃఖించెదవు. కడుదరిద్రములనఁబడి నై కటికయుపవాసములను బొంది బహుకష్టములనుభవించి యానిరుద్యోగియగు మగనితో నేగుటకన్న నింటిలో సుఖముగదిని యూరకుండరాదా.

లలి—జనకా? యెట్టికష్టములున్నను మగనితో జేరి సంసారమునల్పుచున్న నేవియుగాన్పింపవు. యేమియు బాధింపవు. సతికి పతియేగదా దైవము. ఆదైవానుగ్రహమే సతికి మోక్షదాయకము. నా పతిలేనిభాగ్యములుకాల్పనా? నాపతిభుజింపనితిండినాకేల. మానవతియగు యే యువతీరత్నమునకైన పతియే భూషణము. పతియేసకలాభీష్టము. పతియే సమస్తము. పతిలేనిసతి యుండిననేమి మండిననేమి. యూరకె పుట్టినింటజేరి సుఖముగతినుట కాత్మసహించునా, తండ్రీ నాదుఃఖమునకు మేరలేదు. మాకుగలిగినకష్టములెట్టి శత్రువునకైనను వలదు. తలంచుకొన్న తరంగ తరంగములుగాకన్నులనుండి నీరుప్రవహించును. యెవరు విచారింతురు. యెవరురక్షింతురు. యెవరు దరిజేర్తురు. యేమన్నను నిరుపయోగము.

రామ—లలితా? యేమింతటి వెర్రిలోబడితివి. నీవు ప్రాణవిద్యావంతురాలవైయుండియు ఈ నవీన కాలగతులను విలోకింపక యే యుగమునాటిధర్మములనో దలంచుచున్నావే. అయ్యో? యెంతటి అమాయకురాలవు. కుమారీ? వలదు వలదు. నామాటలాలకించివినుము. ఈగ్రామమున నవీనభారత మహిళామండలి యొకటిగలదు. అందున నేడే యొకసభజరిగినది. శ్రీమతి సరళాదేవిగారధ్యక్షతక్రింద కొన్ని ముఖ్యావసరములైన విషయములు తీర్మానింప బడినవి. 1 స్త్రీలు విధవావివాహములు జేసికొనుట. 2 సంతాన నిరోధమును బూనుట. 3 లోకల్ బోర్డులలో

సభ్యులుగానుండుట. 4 వేదికలపైనెక్కి ఉపన్యసించుట. 5 ప్రభుత్వోద్యోగములబొందుట. 6 పురుషులతోడి సమానస్వాతంత్ర్యముండుట. 7 నాటకాదులయందునటించుట 8 ఇచ్ఛవచ్చినపురుషుని వరించుట. మున్నగునవి అధిక సంఖ్యాకులచేతతీర్మానింపబడినవి. ఇందుపై కస్తూరితిలకమ్మగారు విపులముగా చర్చించిరి. ఆహా! యెంత బాగుగా మాట్లాడినది. ఇంతియేగాక ఈవిషయములన్నియు దేశమునంగల యువతీమణులకెల్ల దెలియజేయుటకొక వారపత్రిక ముఖ్యావసరమనియు అందుకు ద్రవ్యము వసరమనియు చందాలు పోగుజేసిరి. నేను 1000, రూపాయలొసంగితిని. సుమారు, 50000. లు వసూలయ్యెను. కానిప్రతి స్త్రీ ఇందులోజేరి, ఇందలి విషయములను గ్రహించి నూతనమార్గములనుద్రొక్కి, ఈగృహబాధసతనమును బాపుకొని కృతార్థతనొందుట యుత్తమమని నొక్కి వక్కాణించెను. గాన నీవందునజేరుము. యేవిధమైన సంకటములునిను జేరవు. కష్టములుండవు.

లలి — దానికాదర్శకులెవరు

రామ — గాంధీ మహాత్ముడు వారొసంగిన సందేశము లిందున కొన్ని యున్నవి. వారివల్లనే దేశమింతటికైన బాగుపడినది.

లలి — తండ్రీ నిజము నిజము. "సంఘేశక్తిః కలియుగే" మహాత్ముడుచాలాగొప్పవాడే. కానివానిప్రభావము కేవలి ప్రకాశింపదు. అతనురాజకీయవేత్తగాని. మతవేత్తగాడు. అతడాచరించు పద్ధతులు అతడు చెప్పు నీతులు. అతడాజ్ఞాపించు విషయములు అతనితలంపులు స్థిరముగా నిలుచునవిగావు. అతడటు సంసారియు గాడు. ఇటు సన్యాసియుగాడు. ఆదర్శపురుషుండాతడగుటవల్లనే స్వదేశ వస్త్రబహిష్కరణము. శాసనోల్లంఘనము. సత్యాగ్రహము. అస్పృశ్యత. సంపూర్ణ స్వరాజ్యము స్త్రీస్వాతంత్ర్యము. సహాయనిరాకరణము. మొదలగునవి అతిత్వరితముగ ప్రజ్వలించెను.

వెంటనే చల్లబడియెను. ఒకటిగాకున్న నొకటైనను నెరవేరినా వేలకొలది సంసారులు ధనమును బోగొట్టుకొని కారాగృహం బులకేగి కడు యిడుముల జొంది తినుటకు తిండిలేక అన్నమో రామచంద్రాయని పలువరించుచు తనువుల బాసిరి. కొందరు లాఠీలకు బలియైరి. మరికొందరు నిర్బంధ ప్రవాసమున క్షయరో గపూరితులై మరణించిరి. యేదియేకాలమున జరుగ వలయునో యట్లుజరుగునుగాని. యూరకె అందరాని పండ్లకై ప్రాకులాడిన నవిప్రాప్తించునా. ఆదినుండి ప్రతిభవించిన శ్రీశంకరాచార్యుల వారినీతులే ఇపుడువెడదారిన పరుగిడుచుండ ఇట్టిదుస్థితిగని లుచునా, యెందరు సంసారులు దరిద్రమునమునుంగుచున్నారు. యెందరు సతిసుతాదులనుబాసి దుఃఖించుచున్నారు. యెందరుక టికనుపవాసమనుభవించుచున్నారు. వారలగతి విచారించువా రలుగలరా, బాగున్నవారిని జెరుపుటకందరు పెద్దలే గాని చె డినవారిని చేబట్టుటకొక్క నీతిపరుడైనను లేడు. నీబోటివారలు ఇట్టిన ఘనసభ్యులై దేశమును జెఱపనిశ్చయించితిరి. తాముజెడు నదిగాక తమయింటిస్త్రీలనుగూడతమదారినినడుపసాగితిరి. ప్రా చీనసాంప్రదాయములు, ఆచారములు. నశింపజేయుటకు మీ బోటి మతనాశకులుండ ప్రపంచము బాగుపడునా? గనుక నేమ హాత్ముండుగూడ యెద్దికాలరీతికి ముఖ్యమో దానిని గట్టిపట్టున సాధింపబూనుచున్నాడు. పూర్వమున పెద్దలు స్త్రీలకుచదువువ లదనియు అతిబాల్యవివాహమే ముఖ్యమనియు అస్వాతంత్ర్యమే అవసరమనియు శాసించిరి. ఇంతేగాక నాటకాదులకును, సభల కును, హరికథాదులకును, స్త్రీలు బోదగదనియు నాజ్ఞాపించిరి. నాటికాల మెట్టినీతులతో మెలంగెనో, శృతి స్మృతి పురాణాదు లే దెల్పుచున్నవి. ఇట్లున్న చోవారలగతి యేమైయుండెనో తెలియ కుండెడిది.

రామ—లలితా! పూర్వులనాగరికులు అతిఛాందసులు. పక్షపాత మనస్కులు. లేకున్న స్త్రీల నతినీచముగా నెంచి తమయిచ్ఛ వచ్చిన రీతి గ్రంథములు రచించి కఠినమైన శాసనము లమలుజరిపి బానిసలగా నొనర్చియున్నారు. వారల గ్రంథము లిప్పుడుజూచువారెవరు. ప్రపంచజ్ఞానము లేక స్త్రీలస్వాతంత్ర్య రహితలుగా నుండగలరా. అప్పటిస్త్రీలు యూరకే మితిమీరిన పిల్లలనుగనిపోషించుట కశక్తులై కడుదరిద్ర మనుభవించి మాడిరి. ఆనాడు బాలవిధవలసంఖ్య లపారము.

లలి—అపారసంఖ్య లేనాటి కయినను గలవు. స్త్రీలకా కాలమున బహువివాహములు లేవు. బహుపతులు లేరు. ఈ కాలముననివిముఖ్యావసరమగు తీర్మానములు. అందులకే బాలవిధవలు లేరు. వృద్ధవిధవలు లేరు. ఆనాడుగన్న సంతతేనే. ఈనాటివరకు హెచ్చుగానున్నది.

రామ—కుమారీ! నీవమాయకురాలవు. నీవందులో జేరివిషయములను పరీక్షింపుము. అయిష్టమైనచో మానుదువులెమ్మ.

లలి—తండ్రీ! నీవుమగనిని కష్టములపాలుజేసి పొట్టచింతలేక పుట్టినింట జేరి సుఖములననుభవించు మహాపాపివి, నీవిందున సభ్యురాలిగానుండుటకనర్హతవన్న నేనేమివారితో మాటాడగలను.

రామ—వారలునిన్నేమనరు,

లలి—అటులయిన వారలునాకన్నమిన్నలా. తండ్రీ! నన్నిట్టిసంఘమున జేరమనియెదవా. ఇదిఇవుడిపుడే మొలకలెత్తుచున్నది. కొన్నివిషయములే తీర్మానమైనవి. ఇంతకేసంతోషించితివా. ఇకముందు స్త్రీలన్నిటియందునుముందంజ వేతురు. ఆనాడు పురుషులేగృహకృత్యమునుజూచుకొనుట. బ్రహ్మచర్యమవలంబించుట. స్వాతంత్ర్యరహితలు గానుండుట. బానిసవృత్తి జేయుటయున్నగుతీర్మానము

లుకావలసియున్నవి. నాడుగాని మీవంటివారి ప్రతిభ తెలియదు. కాలచిత్రమతివైఖరితో ప్రకాశించుచున్నది. ఇంటివారలు మలమలమాడుచుండ పైటివారలకు విందులు జరుపుటయెట్టి సమంజసమో నీకేదెలియును. ఇట్టిసంఘములకు దేశద్రోహులు మీబోటి వారలనేకులు దొరకి ఈనవనాగరికా ప్రపంచనీతులు బోధించి స్త్రీల మాన ప్రాణములను దుకాణములయందిడి విక్రయించుచున్నారు. ఆహా! యేమీ నవనాగరికత. పతినిజూచిన స్నేహితుడందురు. గృహకృత్యమూ రాజకీవిగ జేతురు. మతమూ తానవలంబించిన రెట్టమతమే సెబాసందురు. భాషయూ హూణమే యవసరమని యెంతురు నడకయూ నవనాగరికయే ముఖ్యమని జెప్పెదరు. ఇక వేషమూ మంగళసూత్రమదృశ్యము. తిలకము నాగరికము. కంచుకము సహ్యము. వసనము సంభవము. వీటికి ప్రత్యక్షత్వవేసమే నవనాగరికము. ఇట్టి నాగరికము మాత్రము స్థిరముగ నిలచునే. ఇందులో పురుషులే అధమాధములై అవివేకులై అవినీతిపరులై చరింతురు. ముందు రాగల్గు గతుల నాలోచింపక స్త్రీలకువిధేయులై వారిమార్గములకొడంబడిన కొన్నాళ్ళకే మీకు వారివేషములు దప్పనవిగావు. మీ వేషములు వారలనుసరి పకమానరు. అప్పుడు మీరేమి చేయవలసియుండునో. మీరైతే లక్ష్యించుకొనిన వారల యాజ్ఞమీరి నటించుట సాధ్యమూ దూరమాలోచింపక మీరు చెడునదిగాక దేశమునేల చెరపెదరు. ఇట్టి అవినీతి సంఘములా మానవకోటికి శ్రేయోదాయకము. త్వరలో తలక్రిందులై వెనుకటి పద్ధతులు వెనుకటి ధర్మములు వెనుకటి శాసనములు. రాగలుగుగాక. ప్రకృతపు దురాచారసాంప్రదాయములన్నియు నశించుగాక.

రామ — కుమారీ! నేజెప్పినట్లు నీవనుకున్న నీతులవ్రాతలెట్లో అట్లేయనుభవింతువుగాక.

(మురళి ప్రవేశం)

[13వ అను బంధము]

ముర—లలితా! లలితా! యే మిందున్నదానవు. అకటా! యెవ్విధమున నిందు రాగల్గితివో యెట్టికష్టము లనుభవించితివో యెంతగదుఃఖించితివో యేమైతివో. (అని కౌగలించుకొనను)

లలి—నాథా! ధన్యనైతిని. ముందుగ నా యపరాధమును క్షమింపుము. తామింటలేని సమయమున మాతండ్రి నన్నేదో బుజ్జగించి కొన్ని మాటలుజెప్పి యిందులకు దోడ్కొనివచ్చె. మిమ్ములనిందులకుదోడ్తెచ్చి మనలనిర్వురిని ఇచటనుండ జేతునని దెలిపె. నే నందుకు సమ్మతించి రాగల్గితిని. వచ్చిన నాటనుండియు నాయవస్థలతి కఠినములు మీకొరకై నేదుఃఖించు చుండ మాతలిదండ్రు లసహ్యపడుచుండురు. భోజనముసేయుసమయమునననరానిమాటలందురు. పనులొనర్చిన బాగులేదందురు. యూరకుండిన దండనమొనర్తురు. మిముదలంచుకొనుచు మీపునర్దర్శనాపేక్షకై యెదురుజూచు చుంటిని. మహాత్మా! చెడినవార లెందునను దగరు మాతండ్రి నన్నొక అవినీతి సంఘమున జేరుమని బలవంతపరచి బెదరించెను. మిగుల కష్టకఠోరముగదూరెను. కాలముమనదికాదనితగుసమాధానము జెప్పినూరకైతిని. ప్రాణేశా! మనమికనిం దుండదగదు. మనగతులువిచారించు బంధువులుగాని, హితులుగాని లేరు. వీరలను మాటలు సహింపలేక నెందైనను జనటకుని శ్చయించితినిగాని. పతినిగానక నెంమునవోజనియేగతినగుదునో యనుభీతిచేతనూరకైతిని. నాథా. శరీరము బాగున్నదా. హితులెవరైన నగారమున నాదరించిరా మీప్రయత్నము కొనసాగెనా. యేమందురు.

ముర — కామినీ?

గీ॥ గతులు దప్పినవాడనీ ♦ కాలమునను
యెవరి వద్దకు బోరాదు ♦ యెవని నాశ్రి
యింపగా రాదు గతివిచా ♦ రింపబోరు
పరిహసింతురు దూరుదుర ♦ పరిమితము॥

నాబోటి నిర్భాగ్యునకా ఫలము జేకూరునది. యెంతటి హైన్యముగ జీవించవలయునో యెందరెందరితో ఛీ! యనిపించుకొనవలయునో యెంతటి కష్టము లనుభవింపవలయునో యేగతినుండవలయునో తెలియజాలదు. భగవంతుడెన్ని సంవత్సరములీ నిర్భాగ్యునకాయు వొసంగెనో (దుఃఖించుచు) తండ్రీ! తలంచుకొన్న నతిదుఃఖము గలుగును.

చం॥ ఒకడతిబాధలం జరిపె ♦ నొక్కడు దూరెనొక్కడుం బరే
పకపకనవ్వె నొక్కడతి ♦ బానిసగా మదినెంచె నొక్కడున్
రకములత్యాగముం సలిపె ♦ రాజుసకృత్యముం జూపె నొక్కడున్
సకలము నాదు కర్మగతి ♦ సాగగనీగతి జేసె చక్కటా॥

లేకున్న చిన్ననాటనుండి నాతోడ దిరిగి నాసరి జదివి నాతో కలసిమెలసి నాతో నుపకారము నొందిన రాజారావు. నావాళ్లు జెడునట్లు (కన్నీరు విడుచుచు) కామినీ, యేమనివచింతును.

లలి — నాథా యెవడా ద్రోహుడు. యేమి జేసెను. అయ్యో! ఈసుకుమార శరీరమునకేవిధమైన బాధలు గలిగించెను. చెలుపుము.

ముర — తల్లీ! నేని ధరలో పౌరుషహీనుడై బ్రతికి ప్రయోజనము లేదు. కాలిబూట్సులచేత గొట్టి అనేకరీతుల హింసించెను. సహింపలేక తుదకు వానిపైబడితిని. యెంతటికని యోర్చుకొందును. తాళ

జాల. తాళజాల. యిన్ని బాధలు గల్గించుటకన్నను ఒకేమారు సరక్కున కంఠచ్ఛేదన గావించుకొనిన వ్యసనముండదు. ఇంతటి బాధలు యేశత్రువునకైనను వలదు. యేస్నేహితుడు జూచినను మాటలచేత నామనస్సంతయు గాల్పజేసెను. యెంతటివ్యర్థజీవనుడను.

లలి — నాథా! యెంతటి ఆపదలు సంప్రాప్తించుచున్నవి. దేశదేశముల గల మిత్రులెల్ల మనతో నెన్ని యుపకారములొందిరో వారలోకదాసినైన జ్ఞప్తికి దెచ్చుకొనక ద్రోహమొనర్చిరిగా. చేయరానికృత్యములు జేసిరిగా. అయ్యో! ఆద్రోహికెట్లు బుద్ధిపుట్టెను. ప్రాణేశా ప్రపంచమున మనబోటివార లెందరు లేరు. మనకేయిట్టియవస్థలు సంప్రాప్తించవలయునా. ఒకడు గాకున్న నొకడైనను మనల నాదరించువాడు లేడే అకటా! నీశరీర మెంతినొచ్చెనో యెంతగ దుఃఖించితివో, నాథా! ఇక నెందున జనకుము. మనమిక ఘోరారణ్యమును జేరి ఆకుల లములు దిని కాలము జరుపుకొందము. మానవులదర్శనమే మనకువలదు. (ముఖమును చెరగుతో తుడుచుచు) అయ్యో బంగారువంటి శరీరమే, సంపూర్ణ చంద్రునివంటి ముఖమే. మన్మథుని కన్న మిన్నయగు సుందరమే. అన్నియు మార్పుగలిగెన. ఆహా యెట్టిఘోరవిపద్దశలివి. లేనిచో రాత్రియనక పగలనక, కాలమనక, మనయింట జేరి మనసొమ్మంతయు మేసి మనతో సహాయమందినమిత్రులందరు ద్రోహులైరిగా. యేమీ కాలప్రభావము. జీవితేశా! యెవ్విధమున పరితపించినను యేరీతి యోచించినను యెంతగ దుఃఖించినను మనలను విచారించు వారేలేరు. ఇక మనమిందుండుటగూడ సమంజసముగాదు. తండ్రియగు నే నీతని నమ్మజాలను. వీడును ద్రోహి. కడు నీచుడు. వీనిని మీరు జూడకుండుటయే యుక్తముము.

మురా — లలితా! గడచినవారలొనర్చినకృత్యములకన్న నితడేమి హెచ్చు

చేయజాలడు. కానిబంధువుని లక్షణములుగూడ దెలుసుకొనుట ముఖ్యము. సంగతులనుగ్రహించుట నావిధి. ఆవల రాగల్గినది రానిమ్ము. సముద్రమున పడినారము. మునుఁగుటయో గట్టెక్కుటయో దేలవలయును.

(రామమోహనప్రవేశం)

రామ—లలితా? యెవడీ ఫకీరు. వీనితోనేమిమాటలాడుచున్నావు. వీని నెందులకు యింటరానిచ్చితివి.

లలి—తండ్రీ! కన్నులు తెరచి మాటాడుము. నీకు ధనగర్వమధికముగా నున్నది ముందు వెనుకలుజూడుడు. ఈతడు నా ప్రాణనాధుడగు మురళీధరుడు.

రామ—యేమిూ? మురళీధరుడా. ఛీ తుదకేగతి రాగల్గినది. మురళీధరా. నాయింటికి రాగలుగుటకు నీకు మనసెట్లొప్పెను. మూఢా నీముఖము నాకుజూపదగునే. తెలివిలేనివారలనెల్ల దరిజేర్చుకొని తగనివారలతో సహవాస మొనర్చి తారతమ్యతలేక ద్రవ్యముకొల్లబెట్టి తినుటకుతిండిలేక దారాపుత్రాదులను మూడజేసి దేశద్రిమ్మరివైదిరుగుచు ఈ ఫకీరువేసమున నిందులకు రానెటులబుద్ధిజనించెను.

లలి— తండ్రీ? నీకిష్టమైనచో ఆదరమునమాటాడుము. నిష్టురోక్తులచేమమ్మల హింసింపకుము. బ్రతుకలేక మిూయింట నున్నారమని దలంపకుము. తెలివిగలిగిమాటాడుము.

(14 వ అనుబంధము)

(కన్నీరు విడుచుచు) హావిధీ మాపైప్రతిమానవుకును కఠినము గల్గియున్నదే. ప్రపంచమునకేమి చేయరానిపనిచేసితివి. యెవ

రికి ద్రోహ మొనర్చితిమి. యెవరిని హింసించితిమి. హితులు బంధువులు ఆప్తులు అందరు శత్రువులుగా మారవలెనా. మే మెవరికి కొరగానివారలైతిమే. దైవమా మమ్ముల నెందులకు బ్రతికించినాడవు ఒక్కక్షణమున నీచక్రమునకు మాకుటుంబమును బలి నివ్వరాదా. ఇంతటి హైన్యముగ మమ్ముల జూచెదవు.

మురా—(కన్నులు దుడిచి) మామగారూ. నాజన్మమంతయు హితులతోడను బంధువులతోడను మాటలనుపించుకొనుటతోడనే గడచుచున్నది. నీవును నను దండింపదగినవాడవే. అయినను.

ఉ॥ నినుయాచింపగ లేదు, నమ్ములనుమ ♦ న్నింపుచున్ లేదు నీ
ధనమున్ గోరగ లేదు నీదు హితమున్ ♦ దాక్షిణ్యమున్ వేడుచే
గనుడించున్ మరిబల్క లేదు వినుమీ ♦ గర్వంబు మాపైననున్
జనబోనీయకు సంతసంబెసరియే ♦ జాలింపు నీమాటలన్॥

కూతురనిచ్చినందులకు మా యోగక్షేమములను విచారించు బాధ్యత నీకును గలదు. కాని అల్లుడని ఆదరమునన్ దార్చి ఒకపూటనో లేక రెండుపూటలో భోజనమిడి పంపునాచారము ప్రపంచమునను అందరికిని గలదు. నీవంటి పలుగాకిని నే నెందును జూడలేను నీ వెంతటి ధనవంతుడైనను. కీర్తివంతుడవైనను. ననుసంరక్షింతువా. రాక రాక రాగల్గిన యల్లుని జూచినంత మాత్రముననే సేమమడుగక గతులు విచారించక యిచ్చ వచ్చినరీతి పేలెదవా. ఓ కీద్రోహీ! నీవు బంధువుడవా పరమచండాలివి. నేనింటలేనిసమయమున నాభార్యను పిలుచుకవచ్చి లేనిపోని ఆశలు గలిగించి ఆమెను విపరీత ప్రవర్తనల నాచరింపుమని నిర్బంధ మొనర్చిన ఘాతకుడవుగావా నీవు. కన్నతల్లిని కాదన్న కృతఘ్నుండవు. [illegible]. మనమిందుండదగము. మాకు నీయుపకారమనవసరము.

రామ—ఆహా యేమి నీనీతులు. సన్యాసవేసమును వేసి ధర్మములు జెప్ప బూనితివా. సిగ్గులేక భార్యను దోడ్కొని బోవరాగల్గితివా. ఒక పూటకన్నమునకు సంపాదింపలేని నిర్భాగ్యునకు భార్యాపిల్లలేల ఓరీ నీముఖము జూడరాదు. నాయెదుటనుండక దేశాంతరములకు వెళ్లుము. ఇదో వేయి రూపాయలిచ్చెదను గైకొనుము. (యిచ్చును)

ముర—(నోట్లుదీసికొని చించివైచుచు) దుర్మార్గా ఇట్టినోట్లను నేజూడలేదనుకున్నావుగాబోలు. (జోబులలో చేతులుదూర్చి) ఇట్టివి వేలకొలది ఇందున భరువునకుతాళలేక ఈజోబులు రంధ్రములుబడి యెన్నియోజారిపోయినవి. ఓరీ నన్నతి నీచముగా నెంచితివిగా, నీబ్రతుకునకన్న నేనుత్తమబ్రతుకునను న్నవాడను. యెందరి కొంపలుముంచియో యెందరితలం కుముడివేసియో యెందరికనులకు కలికముబెట్టియో యెన్నిమాయపుమాటలుజెప్పియో సంపాదించితివి. నీవంతటనేనుత్తముడని చెప్పకొనదగును గాని నీకన్న మిన్నగాబ్రతుకు వేశ్యమాతలుత్తములు. ఛీ? నీవిస్తరునగాడిదపడియున్నదిగానక నోరులయిస్తరున ఈగను గమనించి మాట్లెడెదవా మూర్ఖా? నీదరినుండరాదు. [లలిత. మురళినిష్క్రమింతురు]

(తెరబడును)

ఇది తృతీయాంకము





శ్రీ

సంసార యాత్ర.

చతుర్థాంకము.



(కమల శయ్యాగృహమున కూర్చొనియున్నది)

(15 వ అనుబంధము)

కమ.—అకటా! దైవమా నన్నీగతికి దెచ్చితివి. నాకేమియు దిక్కుదోచకున్నది.

చ॥ అనవరతంబునామనసు ♦ నామురళీధరుపైననున్నదే
గనుటకుకౌగలించుటకు ♦ కాలమువచ్చునో లేదో యీగతిన్
జనకుడొనర్చెనన్నిటను ♦ సంకటముల్ గలిగించె పెక్కుగా
మనమతినొప్పిజెందె మరి ♦ మానినినైయిలబుట్టరాదుహా॥

ఎవరితో నేమిజెప్పికొనినను దీరదు. ఏగతి నాలోచించుటకుతోచదు. ఆడదాని జన్మమే వ్యర్థమైనది. అబలత్వము, అస్వాతంత్ర్యము రెండును తోడుగానిలిచినవి. మనసు అతివికలత్వము నొందుచున్నది. తెగించిన నెవరేమి జేతురు. సౌఖ్యమునకై గదా ఇంతయోచన. పురుషులకును స్త్రీలకును ప్రేమ సమానమైనదే

గదా, నావంటిదానినిమాత్రము నిట్టినిర్బంధమునను౦చదగునా స్త్రీలుధైర్యమూని యెట్టకేలకు తమసౌఖ్యమునకు స్వతంత్రించి నీరీతిగానటించినగాని దీరదు. దీనినెవరు చర్చింపజాలరు. యెవ రసహ్యాత నొందరు.

సీ॥ ధరణిపైవనితలు ♦ వెరువకతనమెచ్చు
వచ్చినవాని ♦ వరింపవలయు
తనసుఖంబునకుతలి ♦ దండ్రులేమన్నను
యవిఖండితమ్ముగ ♦ నణచవలయు
మనసారప్రేమించి ♦ ననవరతంబునా
పతితోడసుఖమును ♦ బరగవలయు
పతియాజ్ఞమీరక ♦ సతిసేవజేయుచు
నతియాదరంబున ♦ నడువవలయు
గీ॥ ఇట్టిస్వాతంత్ర్యగరిమయే ♦ పట్టికైన
నుండవలయును లేకున్న ♦ నవిదభువిని
బ్రతికివ్యర్థంబెగాసినా ♦ గతినిగలిగి
యుండుటేలకోజచ్చుట ♦ నుత్తమంబు॥

మాతండ్రి నామెరుంగనిమూఢునకుముడివేసి ధనమును స్వాధీనము జేసుకొనదలంచెగాని నాసౌఖ్యమునకేమయిన యాలోచించెనా. వలదని పలుమారు వేడినను యేవియో కొన్నిసమాధానములుజెప్పి నాకన్న చిన్నవానిని మెడకుగట్టెఅస్వాతంత్ర్యనై నోరాడక పెద్దలయాజ్ఞ నుల్లంఘింపలేక నూరకె మౌనమువహించితిని. నాసొగసు. నామనసు. నాప్రేమ నాదృష్టి. నావగలు. ఆమురళీధరుండందలేకపోయెగా. స్మరించిననిదురరాదు. ఒక్కొక్కవిషయము మనకొసిన శరీరముపులకరించును. గాఢనిద్రలోమొరపువలె తళుక్కనుచు ఆమురళీధరుని జూచినట్లె కలువరింతలూ

గలుగును. యేమూ సుందరము. ముఖయు వికసించును. హృదయము తొందరపడును. కురులు సవరించుకొనును. వసనము ముడిపి ముగనుండును. కంచుకము ముడివీడును. దృష్టి తెక తెకలాడును. చెక్కులు ముద్దులనందుకొనును. మోవి అమృతమునొసంగును. ఔను మురళీధరునికైగదా నివిపరియోగములు. కాని యెన్నటికైనను ఆతడెవీటిని సవరించుగాక. (దుఃఖించుచు) అంతదాక సశాస్త్రీయముగా వివాహము జేసుకొన్నందులకా మనోహరుని నొకసారిగాకున్న మరొకసారియైనను ప్రేమతో మాటాడ వలయునుగదా ఆతడేదైననడిగిన నే నివ్వవలయును గదా. ఆతడేబలవంతముగ నను ప్రేమించిన నట్లేనేనటింప వలయునుగదా. మనస్సెంతమాత్రమును ఒప్పకున్నది. మాతండ్రి జేసిన దురాలోచనయే నన్నింతబాధించెను.

సీ॥ వలదువలదనినేను ♦ ప్రార్థించిబలుకనా
పలుకులుబోద్రోసి ♦ పరియణంబు
లేనమనోనిశ్చయ ♦ మానవనిధనికుని
నేగోరనివరుని ♦ నాకుగట్టి
పసిబిడ్డనేనని ♦ పరియణంబులపట్ల
స్వాతంత్ర్యమొసగక ♦ పట్టుబట్టి
నాప్రేమమురళికి ♦ నన్నుదూరముజేసి
చెల్లించుకొనె పెండ్లి ♦ జేసెనాకు

గీ॥ ప్రేమగలచోటుపెరచోటు ♦ వేరుచోటు
ప్రేమజూపంగవలసెను ♦ విధిబలంబు
కట్టయబలనగుటనన్ను ♦ గన్నతండ్రి
తొట్టియిక్కట్టులనుబెట్టె ♦ తుట్టతుదకు

శాస్త్రములు నమ్మిన మనోనిశ్చయము మానుము. వివాహమగుటవరకే పెద్దలయాటంకములు. జ్ఞానముగల్గి వయసువచ్చి తనసుఖము తాను గుర్తెరుగు సమయమున నాడేమియు ఆటంకములురావు కానస్వతంత్రించి తన సుఖమును తానుగమనింపవచ్చును. యోచింతుగాక. [తెరపడును.]

(మనోహరుడు లెక్కలు చూచుచుండును.)

[ప్రవేశం :— దీక్షితులు.]

దీ—మనోహరా! పెండ్లికాగానే స్నేహితులనుమరచితివే. తాతగారును నీభార్య కమలయు, మీమామ రామావధానియు, మీయింట గల వనజయు సౌఖ్యమేగదా? పెండ్లియైన తర్వాత నీవతి సుందరుడైనాడవు.

మనో—మిత్రమా! నాభాగ్యమునకు నాసుఖమునకు ఈ లోకమున సమానులెవరుండరని నమ్మెదను. తాతగారు మిగుల వృద్ధాప్యమొంది సంసారమంతయు చాలించుకొని తాళముచేతులు నాకొప్పగించిరి. లానా దేనా యావత్తు నేను జూచుకొనవలసి వచ్చినది.

దీ—మనోహరా! నీభార్య కమల నీపై ప్రేమతో నున్నదా? రామావధాని నిను బాగా మాటలాడించుచున్నాడా? వనజ ఇంటిలో పను లెల్ల సేయుచున్నదా?

మనో—దీక్షితులూ! ఇందులో కొన్ని చిక్కులు తటస్థించుచున్నవి. వివాహమైననాటనుండియు నాభార్య కమల నను బిరుసుతనముగా చూచుచున్నది. వనజ మిక్కిలి సొగసు చేసుకొని చిరునవ్వుతో నను జూచినంత మాత్రమున మిగుల సంతోషమున మాటలాడించుచున్నది. మామగారింతవాక సగౌరవముగానే నేచెప్పినట్లు

నటించుచున్నాడు. నాకు బుద్ధులెవరును చెప్పువారులేరు. నా
పుత్రురులే పుత్త్రరూపులు.

దీ—సరే. బాగుగనే యున్నది. నేను నీకు ప్రాణమిత్రుండను గదా!
ఏదో ప్రస్తావవశమున నీ సహాయ మవసరమని నేఁగోరగా,
నాకు వివాహమై మాతాతగారి ఆస్తియంతయు నాస్వాధీనమై
న తరువాత నీకు సహాయ మొనర్తునని వచించియుంటివి.
జ్ఞాపక మున్నదా ?

మనో—ఔనౌను. లేకేమి? ప్రకృత మేమైన గావలయునా ?

దీ—యేమిచ్చెదవో యిమ్ము.

మనో—(నోట్లు యిచ్చును) ఇదుగో! నాలుగునూర్లు రూపాయలు
యున్నవి చాలునా ?

దీ—మరల కావలశినప్పుడడిగెదను. నీవు ధనవంతుడవు. నీదయయున్న
చాలును. మీతాతగారీ కాలము వారుగారు. ధనమును యేకాల
మున నెట్లుపయోగించవలయునో దానినినీవుబాగా చూచుకొనవ
లయును. నిరువుగప్పిన నిప్పువలెనున్న ప్రయోజనము లేదు. నీవు
నాకుకావలశిన వాడగుటనుబట్టి మున్ముందుగా హెచ్చరిక నిచ్చు
చున్నాడను.

మనో—మిత్రమా! నిన్నాలోచించని దే కార్యముసేయను. యెందునను
కాలిడను. యెవరేమి జెప్పినను వినను. సందర్భములు గల్గినప్పుడు
మాత్రము నన్ను బాగానడపింప వలయునుసుమా.

దీ—అట్లున్న గదా స్నేహితుడు.

మనో—నాఆస్తి యెంతకిమ్మత్తు గలదోనీకు తెలుసునా! ఇరవైలక్షలు.

దీ—అబ్బా! యెంతజెప్పినా ఢాముదుసలి. సితరమునగాని నీకుమారులతర
మునగాని యెంతఖర్చుజేసినను తరగదు. నీవు నేను ఒకేయింటిలో.
బుట్టియున్నచో నా కర్ధమాస్తి హక్కుగలిగి యుండునగదా.

మనో— మిత్రమా! ఇప్పుడైననేమి అంతయునీదిగాదా.

దీ-మనోహరా ఈకాలమునకుదగినట్లునీవు నటించినగానిగౌరవమురాజా లను. స్త్రైనడ్రస్సు వేయుట. శోకుగా మోటరుకారులో దిరుగుట. గమ్మత్తుగావిస్కీ—బ్రాందీలను సేవించుట. వేశ్యలతో విహరించుట జల్సాలుసలుపుట. సినిమాలకేగుట. తోడిమిత్రులతో మెలగుట, మున్నగుకార్యములకు ద్రవ్యమును వెచ్చింపదగును.

మనో—సెబాస్! నీవుజెప్పినవన్నియు బహు బాగాయున్నవి. అందరిరీతి మనమునటింపనలశినదే. క్రొత్తవేమియు లేవు. దీక్షితులూ నేను నినునమ్మియున్నాను నీప్రాణము నాప్రాణము లుండునంతవరకు మన స్నేహము వదలకూడదు. నీవెంత ద్రవ్యము ఖర్చుబెట్టు మన్నను బెట్టెదను. నీవేమి జేయుమన్నను జేసెదను.

దీ—మనోహరా! నీ వెంతమాత్రము యోచింపవలదు. ఇదిగో! ప్రమాణము జేతును. [చేతులో చేయివైచి] నీకెట్టి విషయ ములలో నైననేను ముందుగానుండి సవరించెద. నేజెప్పినట్లు మా త్రము నీవు వినుచుండవలయును సుమా!

మనో—మిత్రమా! ఆరునూరైనను నూరారైనను వెరువను. నేనునునా భార్యయు నా కుటుంబమునాయాస్తి అంతయునీవియే. అనుమాన మేవలదు.

దీ—ఇంతమాత్రము దయయున్న చాలును నేనింటిదాక వెళ్లి నాతలి తం డ్రులకుగావలశిన వస్తువులింటజెచ్చివైచివచ్చెద.

(వెళ్లును)

(చిక్కన్న ప్రవేశము)

(16 వ అనుబంధము)

చిక్క— మనోహరా! నీవుపసివాడవు. తాతగారు యావదాస్తినినీస్వాధీ నమొనర్చిరి. నీకుదీక్షితులు మిత్రుడయ్యె. అతడుకడుషోదా. అ

[illegible]వ్వినతెల్పియు [illegible] ఉక్కరి మోకాలి [illegible] [illegible] [illegible] వృక్షచారి [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] నవరుస [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. వానికి [illegible] [illegible]. ఏ[illegible] [illegible] [illegible] [illegible] [illegible]ము [illegible]వి. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]ము. ఇది [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. అ[illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తెలిసుకొనుము. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. [illegible]

దీక్షితులు సహవాసమును మానుము. నామాట వినుము.
నీవు బాగుపడియెదవు.

మనో—ఓరీ! ముదుసలీ! మాయింట కూడుదిని మాకే బోధింప
గలిగితివిగా? నోరు మూసుకొనుము. నాకన్నియు దెలుసును.
అర్థమున్నది బట్టి అవకతవకగా మాటలాడకుము. ఈకాలమున
ధనవంతు డూరకుండినవాని జీవితము చచ్చినవానిలో జమయే.
అన్ని విషయములలోను ముందుకాలిడి నాటకమాడవలయును.
గాని నిరుపయోగముగనున్న బ్రతికి సార్థకములేదు. యేనాటి
కాలపు సంగతులో నాకు జెప్పకుము. వూరకే వాగకుబొమ్ము.

చిక్క—మనోహరా! నీయిష్టము. జెడిననాడుగదా నన్ను తలం
తువు. నాయినా! బాగుగా యోచించుకొనుము. పెద్దల
మాట పెరుగుసద్ది సుమా?

(17 వ అ ను బం ధ ము)

వృధాగా జెడిపోకుము. నేను వెళ్లెదను. ఇందుపై నీచిత్త
మెట్లో యారీతి నటింపుము.

(నిష్క్రమించును) (తెరబడును)

(పడకగది వనజ పాపిటదిద్దుకొనుచు పూవులు ధరియించుకొని
తిలకము సవరించుకొనును)

(18-వ అ ను బం ధ ము.)

వనజ—ఆహా! యేమిది. కమల వివాహమైన నాటనుండియు నాతో
మాటలాడుట మానినది. యెప్పుడు పరితాపమున నుండునట్లు
గన్పట్టుచున్నది. ఆమె కొక కోరంతగలదు. మురళిసో
లినకు మగఁడని నిశ్చయించెను. అది వ్యర్థమయ్యె. తండ్రి
నిర్బంధమున నీ మ నో హ రు ని మనసొప్పక గ్రహించె.

కాని ఆమెకు గల్గిన కోరం తేనాటికయినను దీర్చుకొన గలదు. మనోహరుని పలుకరించదు. పరిచర్యలు సేయదు. విలోకింపదు. అన్నియు నాతో జేయించును. ఈశయ్యాగృహ మామురళికై యలంకరించినది. యెందున జూచినను యేమూల జూచినను మురళి చిత్రపటములే గన్పట్టుచున్నవి. అందనిపండ్లకై యాశించు యేప్రాణియైనను గలదే. అయిన మనస్సొల్లని సతి మగనితో గలియుట కష్టతరము. నిజముగా యోచింప మనోహరు డామెకు దగినవాడు గాడు. నాకు దగినవాడు. నే సతినై యుండిన ఈడుజోడు కడుమురిపెముగా నుండునది.

(చెరుగు సవరించును.)

కమల— (ప్రవేశించి) ఏ మే వ న జా ! నీవు విధవరాలవు. తిలకము బెట్టరాదు. కుసుమములు ధరింపరాదు. కురులను సవరింపరాదు సొగసును జేసుకొనరాదు. వినోదముగ మురియరాదు. అన్నియు ననుభవింపగలిగిన మాకోటివారలకే సుఖము లతిదూరములైయుండ నీకేటికీ పోకులు ?

వన—అమ్మా! మగడు చచ్చిననాడుగదా నేవిధవను. చచ్చినమగడు నాకు వలదు. బ్రతికినవానిని జేసికొందును. విధవ నెట్లగుదును.

కమ—పురుషునకు బహువివాహముల గలవుగాని, స్త్రీల కవి శూన్యములు. అదియొకటి పెద్దచిక్కు.

వన—చిక్కులు వదలించుకొన్న వారి నేమియు బాధింపవు.

కమ—వనజా ! మనజాతి కవి బాధించుచున్నవి. బ్రాహ్మణజాతికే అన్నియు యవస్థలు. ఆచారవిరోధముగా నటింపవలదు. త్వరగా వెళ్లి యింటిపనులను జూచుకొనుము. పొమ్ము.

[వనజ వెళ్లును.]

కమ — ఇది చెప్పతరముగాని సంసారము. మనోహరుడు నాతో మా టాడవలెనన్న జంకును. జూడవలయునన్న సిగ్గుజెందును. వానికి రావలెనన్న సిగ్గుజెందును. [illegible] మొగలు సతీపతుల సంభాషణయే లేకున్నది. ఇంటనను [illegible] సహ వాసి. నాకు నను [illegible]. మిథ్యా దోస్తీ. సంసారయంత్ర యు నాశనము జేయుచున్నారు. యేమి జేయవలయునో ఎట్లు నటింపవలయునో తెలియకున్నది. అదో! దీపిక ఇటు వచ్చు చున్నది. దూరమునను౦డి [illegible] నిలిచెదను. (నిష్క్ర.)

(దీపికయు మనోహరుడు ప్రవేశము.)

(మనోహరుడు [illegible] ప్రవేశించుచున్నాడు.)

మనో — మిత్రమా! నాకు [illegible] నాటకము [illegible] నాతో మాటాడదు. నను జూచును నను జేరదు. దాని భావ మేమిటి గనో యున్నది.

దీ — మనోహరా ఆమె [illegible] చిన్నతనము. చిన్ననాటి నుండి మొదటి [illegible] చేత నామెసిగ్గు నటించుచున్నది. [illegible] వయసువచ్చినను, [illegible] మున్నగునవి పూసుకొని మిక్కిలి సంతోషమున ఆమెను మాట లాడించుము. [illegible] ము. తిన్నగ నామెను జేరి కౌగలించుము. [illegible] నా మాయే [illegible] వ మా[illegible] ప్రాణము ను నను ప్రేమించును. [illegible] నటించిన ప్రయోజనము [illegible].

మనో — నాకు కమలకంటే [illegible] చున్నది. ఆమె [illegible] నాకు [illegible] మోహము [illegible] గల్గుచున్నది. ఆమెను జూచినప్పు [illegible] మాటలాడుచున్నది.

దీ—పిచ్చివాడా ఆమెవిధవరాలు. వరింపరాదు అంటరాదు. అట్లైయైన నీవుఇచ్ఛయించితివా బ్రాహ్మణులు నిన్ను వెలిబెడుదురు.

మనో—ఔను ఆమెగతియేమి. మగడులేకున్న యెట్లుబ్రతుకగలదు.ఆమెనుమాటాడించునా రెవరు.

దీ—అయిన నామిమాయింట నేనున్నదిగదా.

మనో—మిత్రమా నాకిపుడే చింతయును లేదు. ఉదయము సాయంత్రము టయము ప్రకారం భుజించడం కాలతప్రకారం బ్రాందీసేవించడం సాయంసమయమున డి. జి. లయింట్లకువెళ్లి నాకిష్టము వచ్చినదానితో సుఖించడము షోకుగానాయిస్తాను సారము దిరగడం. నిదురించడం. బహుబాగాయున్నది. ఇదో నీకేమైన బ్రాందీ కావలసియున్న ఆఅలమరులో నున్నది తీసుకొనుము.

దీ—(లేచి తీసుకొని) మనోహరా! స్టాకుచేశినాడవే. స్నేహితుడన్న నీవే సరి.

మనో—దీక్షితులూ! నీవుచెప్పిన పద్ధతు లెంతమాత్రము మరువక నములలో నుంచినాడను.

దీ—మిత్రమా! ఇపుడొక యితరమైన పనిగల్గి వచ్చితిని. యేడువందలరూపాయలు గావలసియున్నవి. ఇస్తావా?

మనో—(నవ్వుచు) ఏడువందలేనా? యేడువేలుగాదు. యేడులక్షలు గాదు, ఇదో తీసుకొనుము. (యిచ్చును.)

దీ—(యెంచుకొనుచు తీసుకొనును) త్వరగా నే బోయివత్తును.

[తెరపడును.]

(ప్రవేశము-- దీక్షితులు.)

దీక్ష—వీనికి నాపై నమ్మకము బాగుగా గల్గింపజేసితిని. నేజెప్పినట్లల్ల జేయగలడు. ద్రవ్యము బాగా.ఖర్చుపెట్టగలడు, వీనికి తాగు

డలవాటు కుదిరినది. వనజకై వ్యామోహము హెచ్చినది. కమలకు వీనికి సంబంధము తగదు. కమల మిగుల అందకత్తె. మంచి గుణవతి. మిగుల ప్రియమూనసి. నన్ను జూచినప్పు డెల్ల చిరునవ్వుతో మాటలాడించును. కనుపేర్మితో ఫల హారములిచ్చును. వేగిర మీదపడుదానివలె నటించును. సైగ లు జేయుదానివలె అభినయించును అంతమాత్రముననే ఆమె ను నేబలవంతముగ బట్టితినా ఆమె యభిప్రాయ మెట్లుండునో తెలియదు. సరి. దీనికొక యుపాయమున్నది. వనజకును మనోహరునకును సంబంధము గలిగించి కమల కన్నులకుఁ బడు నట్లుజేసి మనోహరునికై కొన్ని నేరములు చెప్పి ఆమెకు నాపై వ్యామోహముగలుగునట్లు చేసుకొనియెద. అప్పుడామే తన్నక నను పరిగ్రహించును. ఆమె నా స్వాధీనమైనచో వెంటనే మనోహరుని రామావధానిచే విషప్రయోగము గావించి జం పించెదను. అసల కమలా దీక్షితులు రాజ్యమేరాజ్యము. గట్టి గా ప్రయత్నించి చూచెదగాక. సఫలము గాకమానదు.

[వెళ్లును.]

(కమల ప్రవేశము.)

కమ—ఔరా! వీని యాలోచన. యెంతటికైనను వీడు ప్రయత్నిం చును. స్నేహితునిభార్యను చెల్లియని భావింపక బలవంతముగా నను జెరుప నిశ్చయించెరా? యెంతటి దురాగ్రహము! మనోహ రుని త్రాగుబోతునిజేసి బాలవిధవ వనజను జెరుపతలంచి, సంసారిమెల్ల పాడుజేసి, తుదకు నాపై దురాలోచన సలిపె. ద్రోహీ! ఈకాలమునగల స్నేహితులు కూడుకైని కులము లెంచుదురు. పరస్త్రీలన్న పురుషుల కతిసులభముగా వశులగు దురని నిశ్చయింతురు. తామొకరినిగోరిన రమవారిని మరొకరు గోరుదురని తలంపకున్నారు. నేనా వీనిరాయలకు లొంబ

డుట. కాసిమ్ము. నీవి పతివ్రతనెట్లు పరిణమించునో జూచెదగాక. వీనినిజూచి మారెందరు నేర్చుకొందురో? వీనివలె మరెందరు చెలరేగుదురో? వారి కందరికి నా ప్రభావము తెలియునట్లు జేసెదగాక! యే వనితాప్రేమైనను నన్నాదర్శముగా గైకొని సల్లునట్లుజేసెద. వీడు నన్ను బలవంతముగా కౌగలింపక విడువడు. నా యాలింగనము మృత్యువాలి గనము గలిగించెదను. కన్నతల్లిని చేబట్టు పాపాత్ముడీ సూతకుడు. పూరకే వీనిని విడుతునా? నా పేరు శాశ్వతముగ నిప్రించమున ప్రకాశింపునట్లు సలిపెద.

(రివాల్వరు చేతఁదీసిచూచుకొనును.) (నిష్క్రమించును.)

(వనజ, మనోహరుడు ప్రవేశము.)

మనో—వనజా! నీవనవరతము సొగసులు జేసుకొనెదవేల?

వన—మనోహరా! స్త్రీజన్మయే శృంగారముగ నుండునది.

మనో—నీశృంగారమెవడయిన గ్రహించినగదా దానికి విలువ

వన—గ్రహించుటనుట నా కష్టముగానున్నది.

మనో—శృంగారమును పురుషుడు గ్రహించును. ఆ పురుషుడు పతి యగును. అతనిచే నీకు సుఖము గల్గును.

వన—అట్టి భాగ్యము నాకులేదుగదా. అడవిలోగాచిన వెన్నెలరీతి నా బ్రతుకైనది.

మనో—వనజా! నీ వమాయకురాలవు. నేను నీశృంగారమును గ్రహింతును. సమ్మతింతువా?

వని—మనోహరా! కమలకు తెలిసిన నేమనునో?

మనో—కమల కిట్టి సంగతులు తెలియవు.

వన—ఆమె నాకన్న పెద్దదిగదా.

మనో—ఆ మాటతో నీకనవసరము. నీవే నాకు ముఖ్యపత్నివి. నీదే

ఇదంతయు సంసారము. [అని కౌగలించుకొని ముద్దిడుకొనును.]
వన——మనోహరా! ధన్యనైతిని.

[19 అనుబంధము.]

నాథా! యెన్ని దినములనుండియో మీ ఆశ్లేషసుఖమంద నిశ్చయించి యుంటిని. నేటికి నాజన్మ ధన్యతనొందెను. నానోము ఫలించెను. నాయభీష్టము నెరవేరెను.
మనో——తన్వీ! కామినుల మనోనిశ్చయము నెరవేరక దీరదు.
వన——నీవనవరతము నాయందతిప్రేమగల్గి సర్వసౌఖ్యము లొసంగుచు నను రక్షింపదగును.
మనో——కామినీ! నీకన్న మిన్నయగు సుందరి యొకతైన గలదే.

(20 అనుబంధము.)

వన——ప్రాణేశా! యీమాటలు స్థిరముగా నుండవలె. నాకోర్కెలనవరతము నెరవేర్పవలె. కనులమాట లేనైన నొకానొకప్పుడు విడి నను వదలవలదు సుమా.
మనో——తరుణీ! ఇదో ప్రమాణము. ఆకమలలనయిన విడతును గాని నిన్ను సూర్య చంద్రులు సాక్షిగా విడువను. అనుమానము వలదు. ఇంకనైన నమ్మెదవా లేదా?
వన——కానిండు. మీదయయున్న చాలును.

[ప్రవేశం:— దీక్షితులు.]

దీ——మనోహరా! వనజతో యేకాంతముగా మాటలాడుచున్నాడవే?
మనో——నను ప్రేమించినది. మదనుడు మధ్యవర్తియై మాకుగల విరహతాపమును జల్లార్చెను. పాపము! యేమి తెలియని

చతుర్థాంకము.

ము:గ్ధ. నేను ప్రమాణముజేసితిని. నిను ప్రాణముండువరకు సర్వసౌఖ్యములతోడ మిగుల ప్రేమతో మెలంగి గాపాడుదు నని వచించితిని. నిజముగా యొంతటి సత్ప్రవర్తనము గలది. ఎంతటి సంతోషవతి.

దీ—మనోహరా! చాలా సంతోషమైనది. సీవింటే యుందును. మరల వత్తును. (తెరపడును.)

(వెళ్లుచుండగా కమల గనుపించును.)

(కమలనుచూచి) కమలా! అదో! వనజా మనోహరుల లీలావిలాసములను పరికింపుము. యిట్టి యువివేకపు మగనితో నీ వెన్నిదినములు కాపుర మీడ్తువో దెలియదు. ఇంకను అనేకవిషయములు నీతో జెప్పవలసియున్నవి. నీ మేలునకు దెల్పెదను. ఈ తాగుబోతుకు బుద్ధి కుదురదు. నే నెన్ని మార్లో జెప్పితిని. కొందరి మిత్రులతో జెప్పించితిని. వీనికి బుద్ధి మరలలేదు. యిక నీకు కొన్ని యుపాయముల దెల్పెద. మనోహరుడు వనజ లేనిసమయము జూచి మన మిద్దరమే యేకాంతమున మాటాడవలయును. యెప్పుడు ననురమ్మనెదవో దెలుపుము.

కమ—దీక్షితులూ! నీవు దెల్పునది నా మేలుకొరకేగదా. కానిమ్ము రాత్రి ఒకటి రెండుగంటల మధ్యన రమ్ము. వాకిలి వారగా వేసియుందును. నేనొక్కతెనే పరుండియుండెదను. నీవు నే జెప్పిన సమయమునకు వచ్చి వాకిలి తట్టుము. నేవచ్చి నిను దోడ్కొనిపోయెదను. ఆవల జర్గు సంగతుల నాలోచింతము.

దీ—కమలా! నిక్కమేగదా?

కమ—నీరాకకై యెదురుచూచుచుందును.

ద—కానిమ్ము. నీవుచెప్పిన రీతిగనే వత్తును. (వెళ్ళును.)
కమ—ఔరా! వీని దురాలోచన! వీనికి దగినట్లు ముందాలోచించెదను. [వెళ్ళును.]

(తెరపడును.)

(మనోహరుడు పరుండియుండును. వనజ విసరుచుండును.)

దీ—మనోహరా! చేబట్టిన వనజను విడువకుము. విడిచినచో రుచులెరింగిన నాలుక యూరకుండదుసుమా.
మనో—మిత్రమా! పోవుదము రమ్ము. [వెళ్ళుదురు.]

[తె ర ప డు ను.]

(లలిత, మురళి, నారాయణశాస్త్రి ప్రవేశము.)

నారా—మురళీధరా! నీకు యుద్యోగము దొరకువరకు నీ కుటుంబముతోకూడ మాయింట నుందువురమ్ము.
మురళి—శాస్త్రిగారూ! తాము వైదికవృత్తిచే జీవించువారలై మమ్ములను యేల రమ్మనెదరు?
నారా—నాయనా మురళీ! నీ వనుమానింపకుము. మేమెన్నిసారులు మీయింట దినిరాలేదు. మీయింటిఖర్చులు మే మొకనాడు భరింపగలమా?
మురళి—శాస్త్రిజీ! మేము చెడినవారముగదా. మే మెవరిని ఆశ్రయింపగూడదు. మమ్ముల నెవరు దరిజేర్చరాదు. మమ్ముల నాదరణమున జూడరాదు. మా బ్రతుకు కడునీచము.
నారా—మహాత్మా! యే మింతటి వెర్రిలో బడితివి? కలిమిలేములు యెవరికిని శాశ్వతములు గావు. రేయింపవలును ప్రతిమాస

మునను గలవు. మంచిచేష్టలు ప్రతిమానవునకును గలవు. అయిన నీవు మిగులపుణ్యమూర్తివి. నీజాతకము బహుమంచిది. నీదశ గొప్పది. త్వరలో నీకు ఉచ్ఛస్థితి రాగలదు. నిను నొప్పించినవారలు అధోగతిని బడి పరితపించుచున్నారు.

ముర—స్వామీ! వారలగతి యేమయినను కానిమ్ము. మాగతిగదా అందరికి హాస్యాస్పదముగా నగుచున్నది.

నారా—మురళీ! ప్రతిమానవున కిట్టిదశలు రాకమానవు. రండి పోవుదము. ఆలోచింపవలదు. [వెళ్లుదురు.]

(తపాలా బంట్రోతు టెలిగ్రాము దెచ్చియిచ్చుట)

ముర—(టెలిగ్రాము చదువుకొని) తరుణీ! తరుణీ! నేటికి మనము ధన్యులమైతిమి.

మ॥ తరుణీ నేటికి దుర్వ్యవస్థలును నే ♦ దారిన్ జనెన్ వేగమే
సరియుచ్ఛస్థితులందు జేరె గ్రహముల్ ♦ సౌఖ్యంబులున్ ముచ్చటన్
దరిజేరంగనువచ్చె ధర్మములునున్ ♦ తానేన్ లసన్మార్గమున్
గురియున్ జూపెను మానసంబు మిగులన్ ♦ కోర్కుల్ ఫలించెన్ గదా.

(21-వ అనుబంధము.)

లలితా! కాలమెవ్వరికిని ఒక్కరీతిని యుండబోదు. పగలును రాత్రియు రెండును గడచుచునే యున్నవి. ఒకనికి గ్రహము లుచ్చకు రాగల్గిన దరిద్రుని ధనవంతునిగా జేయును. గ్రహములు నీచదశయందున్న ప్రభువులను ఫకీరులనుగా మార్చును. కాని, యెట్టి కష్టములు సంభవించినను వెరవక, ధైర్యమున ననుభవించిన యేనాటికయినను యున్నతదశ గలుగకపోదు. కామినీ! ప్రభుత్వమువారు నన్ను రంగూను దేశమునకు కలెక్టరు

గా నియమించినామని తంతిద్వారా ఉత్తరువును ప్రసాదించి నారు. రాగల మే నెల 15వ తేదీన ఉద్యోగమును స్వీకరింప వలెను. పెట్టినదానికి పుట్టినదే సాక్షి. నేటికి ఇరవై దినములు గడువున్నది. ఇంతలో మాతాతగారిని, తమ్ముడగు మనోహరుని మున్నగువారలను జూచివత్తము రమ్ము. వారలను జూచుటకు ఈ సమయముదప్ప మరిదొరకుట దుర్లభము. మనము పోవు దేశ మతిదూరము.

లలిత—నాథా! నేటికి సంతోషమయ్యెను.

(22వ అనుబంధము)

కష్టములు నేటితో విరమించె. దరిద్రము నేటితో విముక్తమాం దె. దుఃఖము పరుగిడె. మనోవికలత్వమంతరించె. హృదయతాప ము చల్లారెను. యిప్పటికిగదా పరివారలలో తలయెత్తి మన ముదిరుగుట, ఆహా? యేరీతి గతుల ననుభవించితిమి. యెందరి తో చీవాట్లుబొందితిమి. యెందరి అసూయతలకు నగ్గితిమి. నాథా! భగవంతుడు నేటికి మనలనుగట్టెక్కించెను. మహాత్మా ఇకమీరెందునను జనవలదు. నామనవిని వినుడు. ఇంతదాక గడ చినయవస్థల నెవరికనుగొనిరి. యెవరురక్షించిరి. యేరీతిగనో అన్నియు ననుభవించి తుదకెట్లో ఒడ్డునజేరితిమి. మనకుపకారు లే రెవరు. మనమేదయిన పాపమని దయదలచిన మనకుకర్మ మొం బడే రాగలదు. గాన వెళ్లుటమానుడని ప్రార్థించెద.

మురు—లలితా! ఇంతకే సంతోషమొందితివా? యేకాలమున కేది రాగల్గిన నదియనుభవింపక తీరదుగదా. ఇప్పుడేది రాగలు గునని తలంచితిమా ఇది మాత్రము స్థిరమా? ఇంతటికే గడ చిబ్రతికితిమా?

లక్ష్మి — నాథా! మీ యిష్టము. నేనెవరికిని ముఖము జూపజాలను. నే నిందే యుండెద. మీరు సుఖముగ నన్నుం ద్వారము గడుపుడు.

[మరల నిష్క్రమించును] (తెరపడును)

(గోవర్ధనరావు, మంచముమీద పరుండియుండును మనోహరుడు సేవచేయుచుండును)

గోవ — నాయనా? మనోహరా! డాక్టరుగా రొసంగిన ఔషధమున నాకేమియు పట్టుటలేదు. వారికి తగిన ఫీజు యిచ్చితివో లేదో.

మనో — తాతగారూ. ఔషధము మంచిదే డాక్టరు మంచివాడే మన మిచ్చిన డబ్బు కొంచెమే. మీరోగమే బహుచెడ్డది.

గోవ — అబ్బాయీ! నాకవసానకాలము సమీపించుచున్నది. మురళికి వ్రాసియిచ్చిన వీలునామ రద్దుపరచి నీపేర ఈయావదాస్తిని వీలునామ వ్రాసి కమలచేతికిచ్చియున్నాడను. దానిని భద్రముగా దాచుకొని కమలను బాగ కాపాడుకొని సంసారమును నడపుచుండుము. మురళీధరుం డెప్పుడైన రాగల్గిన వానిని లోపలి ప్రవేశింపజేయకుము. (వాయువులేచి బాధనొందును.)

మనో — ఈ ముసలివాడింక పరలోకమున కేగుటయే యుత్తమము. ఇతఁడున్నంత నాకు కొన్నిపనుల కాలంకము కల్గుచునే యుండును. ఔషధమిచ్చినచో బ్రతుకగలడు లేకున్న చావగలడు. ఫలించుగాక! (సీసాను చేతబట్టుకొని) ఔషధరాజమా! నీవీ ముదుసలి కడుపున నడగియున్నందున నీవు నాకెంతయో యుపకారివైతివి.

గోవ — హా కృష్ణా! కృష్ణా! [ప్రాణములు విడచును]

మనో — తాతగారూ. తాతగారూ. చచ్చితిరా చచ్చితిరా. (ఏడ్చును.)

(కమల — రామావధాని ప్రవేశము.)

కమ — అయ్యో! తాతగారూ చచ్చితిరా? (ఏడ్చును.) (తెరపడును.)

(రామావధాని, మనోహరుడు ప్రవేశము.)

రా—మనోహరా! తాతగారుండువరకు నీవు యెట్లాడినను బాగుండెడిది. ఇక జాగరూకతతో సంసారమును జరుపుకొనుచు సమస్తము జూచుకొనవలయును. నేనేమి పనివాడవుగావు. నీకు తెలియని దేమియులేదు. నిను దండించువారెవరు?

మనో—మామగారూ! తాతగారు వ్రాశియిచ్చిన వీలునామా మీ వద్దనే యున్నదా? భద్రముగా దాచుడు.

రామా—నావద్దలేదు. కమల దాచియున్నది.

మనో—సరే. యెవరివద్దనున్నను తొందర లేదు.

(నిష్క్రమింతురు.) (తెరపడును)

(కమల ప్రవేశం :— పడికగదిలో కమల కూర్చొని రివాల్వరు నడుములో నుంచుకొని కుర్చీపై కూర్చొనియుండును)

కమ—(వాకిలి ఓరగా వేసియుండును) ఆహా! దీక్షితులు రాగలడు. వాడు నన్నెన్నిరోజుల నుండియో పరిగ్రహింప వలయునను ఊహతో మనోహరుని స్నేహముజేసి ధనమంతయుదోచి త్రాగుడు నేర్పించి తుదకు బలవంతముగా నను మానభంగము గావింప నిశ్చయించెను. ఔను. అతను పురుషుడుగదా నేనెంత సాహసినైనను అతని నెదిరించగలనా? కానిమ్ము. బలవంతముగ నాపైబడిన ఈరివాల్వరుతో వెంటనే గాల్చివేసెదను. రానిమ్ము చూతము. (కన్నీరు విడచుచు) మురళీధరుడనుభవింపగల్గిన ఈశరీరము పరులొకండంటగలడా? అదిసాధ్యమగునా? వానికి నేడు నాచేతులో ప్రాణములు బోవుటకు కాలము సమీపించినది. (వాకిలి చప్పుడగును.)

[మురళి ప్రవేశము]

[కమల మురళిని చూచి తలవంచుకొని ఊరకె నిలచును.]

ముర- కమలా! నాచిన్నతమ్ముడగు మనోహరుండును నీవును సౌఖ్యమే.
కమ—మనోహరుడు సౌఖ్యమే.
ముర—నీకు సౌఖ్యము లేదా ?
కమ—మురళీధరా ! నన్నేలయడిగెదవు? సంకటమేల గలిగించెదవు?

ఉ॥ తారలులేని చంద్రుడును ♦ దానము లేని ధనేశజుండు గం
భీరములేని పూరుషుడు ♦ ప్రీతియు లేని మనోవిభుండు సం
సారములేని సౌధమును ♦ శాంతము లేని వధూలలామముల్
ధారుణిలోన నుండుట వృ ♦ థాయగుగా మెతలంచిచూచినన్.

ఇందుల నెందుజేరగలనో యూహింపదగును. మహాత్మా! ఏనాటికి పునర్దర్శన మొసంగితిరి. మన్నినాళ్లకు దయగలిగెను. మీరును, లలితకును క్షేమమే. ఈ అర్ధరాత్రి సమయమున ఇచ్చటికి తామెట్లు రాగలిగితిరి ?

ముర—అమ్మా? ప్రేమానుబంధమనునది యాప్పుచుండ రాత్రియనక పగలనక మిమ్ములనందరిని జూచుటకై నడచివచ్చితిని. మనోహరుండీసమయమున నినువీడి యెందేగియున్నాడు. ఇవుడేలవాకిలి తెరచియుంటివి.

కమ—మురళీధరా! మీరాకకై
ముర—నేవత్తునని నీకెట్లుతెలుసును.
కమ—ప్రేమానురక్తియను విపరీతాసక్తియే మున్ముందు దెలిపెను.
ముర—మనోహరుండెందైననేగినాడా?
కమ—నాథా? నీవు నామనోహరుడవుగావా?

ఉ॥ చిన్నతనంబునుండియును ♦ స్నేహముగా నొకచోటనుండియున్
మన్ననతోడ ప్రేమమున ♦ మాటలనాడుచు నొక్కమారుగా

నన్నిటు డించిపోయితివే • నాథ మదీయమనోబ్జమింతకుఙ్
గ్రిన్ననినీదుపైననిడి • కాలమువచ్చినదాక నోర్చితిఙ్॥

(23 అ ను బ ం ధ ము.)

అనవరతము నీతోడ నతివిశ్వాసమున మెలంగి నీతో కలసిమెలసి నీతో సరసముగనుండి నీతోడభుజించి నీసరినటించిన నన్ను వీడిబోతివే. నన్నేమో పరిహాసించుచుంటివే. నాచెంపలపై నీమృదుహస్తములచే తాళములు వేయుచుంటివే. ఈడు జోడుసరిపోయెనని గంతులువేయుచుంటివే ననుముద్దిడుకొనుచు పెండ్లాడుదునంటివే. నిక్కముగనీకు పతియాదునని బలుకుచుంటివే. అవన్నియు నిద్రిలోనిస్స్వప్నములరీతి జేసితివి. మురళీధరా! నీకొరకై బ్రతికినదానను. అనాసుబహ్వారీభాయి శివాజీకొరకున్నట్లు నేను నీకొరకున్నదాన. నీయాశ్లేషసుఖమునిది వెంటనేఅసవులబాసెద. ఇప్పుడైనను నీదయనాపై గలుగనిమ్ము. చంద్రునకైచకోరముయెదురుజూచుచున్నట్లు నేనాశించినదానను. క్షణ క్షణమున నిను స్మరించనిదినమే లేదు. నినుదర్శించు భాగ్యము నాకు నేటికిగలిగినది. నాసౌఖ్యము నాకోరికె నీవే యనుభవింపదగును. గాని, అన్యున కనర్హము. నేను నీకొరకై జన్మించినదానను. నరౌకనికిగాదు. బలవంతముగా నను మనోహరుని మెడకు గట్టిరి గాని, ఆ మనోహరుండు నేటివరకు మరదిగానే వర్తించెను. ప్రాణేశా! ఒక్కమారు నాతో గాఢాలింగన మొనర్చి నీసుఖమొసంగి నన్ను కృతార్థురాలినిగా నొనర్పుము.

ముర—అమ్మా! కమలా! ఇదంతయు వెనుకటిగాధ. కాని నీవు నాతమ్ముడగు మనోహరుని పెండ్లాడితివి. నాకుమరదలివి. మరదలును మాతయు రెండును సమానపు వావి, నీపతి యింట

ఈసమయమున నేవచ్చినందుకు క్షమింపుము. నేను ఇక్కడిలి పోఁబడితిఁ.

(23వ అనుబంధము)

నా— నాథా! ఎంత పరాభవమా! కిరాతను మునుపు. పురుష సాంగత్యం మెఱుంగని ముదితను. సర్వదా నీకైన నాధార పడిన కామినిని. నిను నమ్మిన దానను. గాన, నన్ను అన్యథా తలంపకుము. నేను నీదానను.

కచ—అమ్మా! ఇది ఏమిటి ప్రవర్తనము. నీ మనోభావ మతిచాంచల్యము. నీయూహ అతి సాహసము. నీమాటలు అతియు దోషకములు. అయిన నను మన్నించి పంపుము.

దే—ప్రాణేశా! నేనింతబ్రతిమాలఁగనను నీకు కరుగకున్నదే! హా! యెంతటి నిర్భాగ్యురాలను. నేఁడు నిను మనసారఁ గోరిన నను విడువదగునే. యెవ్వరైన నిట్లుందురే?

మ॥ దరియున్నన్ తరుణీమణిన్ విడువగా ♦ ధర్మంబె లోకంబునన్
పురుషుల్ నేతురె యీవిధిన్ స్వయముగా ♦ పుణ్యాత్మ నే గోరితిన్
విరహత్వంబున నాంచబోకుము సుమా ♦ వీర్యాఢ్యుఁడౌ నాథ నా
సరసంపుల్ గొని సంతసంబొసఁగి ♦ సాన్నిధ్యముం బొందుమా॥

కచ—హాహా! యెంతపాప మెంతపాపము! కమలా!

ఉ॥ అనుజుని పెండ్లియాడితివి ♦ యన్నగనియుండురె నన్నుఁ గోరనా
మానసిజుబాధలోర్వకను ♦ మానిని! వావి నెఱుంగకిట్లు నె
మ్మనమున ధర్మమార్గములు ♦ మాన్యములంచు దలంప న్యాయమే
వినయముతో వచింతు మది ♦ వీడుము నీదటువంటి కోరికల్॥

[illegible]! మహాపాపము సంభవించును సుమా! ఇపు డనుభవించిన దే చాలును. అమ్మా! నామాటవినుము. పెద్ద దొకా

లమున కెట్లు ప్రాప్తించునో దానినే అనుభవించి తృప్తినొంద వలయును. అందనిపండుల కేల యాశించెదవు. చిన్నతనమున నీకును నాకును వాత్సల్య మమితముగానుండెను. అది దైవ మెటులో మార్చెను. ఒకనిభార్య మరొకరికి గన్నతల్లి. నీవు నాకు మాతృసమానురాలవయితివి. ఇక నీమనస్సు మార్పు జేసుకొనుము. నేనిందుండను. మనోహరుం డరుదెంచిన తర్వాత మరల రాగలను.

కమ—మనోవల్లభా! యెంత కఠినమూనితివి.

(24-వ అనుబంధము.)

నాథా! నను జేరనా? ఈశరీర మేవరికొప్పగింపవలె. నీకరస్పర్శనమైన నొసంగి నను కృతార్థురాలిని జేయుము. (పైబడును.) (మురళి తప్పించుకొని పరుగెత్తును.)(కమల దుఃఖించును)

(ప్రవేశము— దీక్షితులు.)

దీ—(ఇంటదూరి) కమలా! మనోహరుడింట లేడుగదా?

కమ—ఉన్నచో నిన్ను రమ్మనెదనా?

దీ—సరే. మన యిచ్చవచ్చినరీతి నటింపవచ్చును. కమలా! ఆమనోహరునకు నేనెంత బుద్ధిచెప్పినను కుదురుటలేదు. ఆ విధవముండ వనజతో కలసి వానిమోహమంతము నామె కప్పగించుచున్నాడు. ఇది నీకు సరిగాదని నేనును మరికొందరితో డఁ జెప్పించితిని వాడు మరలుట దుస్సాధ్యము. వానివిషయమును గురించి నేనొక్కడనే విచారపడువాడను. కామినీ! ఈనిర్భాగ్యునితో ఎంతకాలము కాపురము సేయగలవు. రతీదేవికన్న మిన్న

యగు నినుబోలు సౌందర్యవతికి యుట్టియవివేకి యెట్లు సంప్రా ప్తించె. ఏమిచేతువు. నిన్నుజూచిన నామన స్సెంతో యగు చున్నది.

కమ—యెట్టివానినైనను కట్టుకొన్న తరువాత వానితోడనే కడతేర వలయును గదా.

దీ—కమలా! నీకు మంచిజెప్పువారలు నాకన్న నెన్న యగువారలు లేరు. నేనును నీవును సమానవయస్కులము గదా.

కమ—అయిన యుద్ధము జేయవలయునా?

దీ—మదన యుద్ధము.

కమ—నా కర్థముకాలేదు.

దీ—ఇదో జూడుము. చూపెదను. (అని కౌగలింపబోవును.)

కమ—[రివాల్వరు చేతగైకొని] ఓరీ ద్రోహీ! ఇందులకా యింతటి ప్రియుత్నము, స్నేహితుని భార్య తల్లియని భావింపక జెరపరా గల్గితివిగా? ఔరా! నీసాహసము! పరకాంతలన్న నింత టి సులభముగా? కన్నుమిన్ను గానక గర్వయింపగల్గితివా? ఛీ! ద్రోహీ! నిన్నిదే రివాల్వరుకు బలిజేసెదను. నీగతులు విచారించువా రెవరు? నీప్రాణములు రక్షించువా రెవరు? ఇదో నిన్ను హతమొనర్చెదను. [రివాల్వరుతో గాల్చును.]

[దీక్షితులు తప్పించుకొని పరుగెత్తును.]

(మనోహరుడు తాగి తూలుచూ ప్రవేశము.)

మనో—కమలా! తాతగారు వ్రాసియిచ్చిన వీలుతెమ్ము.

కమ—నావద్దలేదు. మాతండ్రిగారు దాచియున్నారు.

మనో—నీవద్దనేయున్నదని మాతండ్రి చెప్పెను. నాతో వినోదము సేయుచున్నావా?

కమ— మనోహరా! వినోదము నాకేల. మాతండ్రిని తోడ్తెచ్చి యిచ్చింతును.

(కమల రామానుజాని ప్రవేశము.)

రామా—మనోహరా! యేమి ఇట్లయితివి? మంచివంశమును మంటఁగలిపితివే.

మనో—వంశమును, పేరును యేటిలో ముంచి చాలును. తాతగారు వ్రాసియిచ్చిన వీలునామా.

రామా—ఇపుడు దానితో యవసరమా?

మనో—ఔను చేతిలోయున్న డబ్బంతయు వ్యయమైనది. యెవరెవరెంతెంత ద్రవ్యమున్నదో వీలునామాలోయున్నది. దానిప్రకారము ద్రవ్యమునైన కోరెద.

రామా—మనోహరా! నీచేతిలో నెంతయో ద్రవ్యముండినదే యేమి జేసితివి.

మనో— మామగారూ! నా యిష్టమువచ్చిన దానికెల్ల ఖర్చుపెట్టితిని.

గీ॥ బ్రాంది, విస్కీలకును, కొంత ♦ పరగ వేశ్య
భామలకు కొంత మోటారు ♦ బస్సులకును
కొంత సోదాల గుంపుకు ♦ కొంతహితుల
కోస్త్రికిని ఖర్చుపెట్టితి ♦ కుతుకమలర ॥

రామా—ఇక ముందైననుగూడ ద్రవ్యమిందుల కేగదా?

మనో—ఔను ననుదండించు అధికారము నీకు లేదు. వీలు నిచ్చెదవా లేదా?

రామా—మనోహరా! మీతాతగారు వీలు వ్రాసియిచ్చుకాలమున మనోహరుఁడు పసివాడనియు, వాడు పోదాగాదిరుగుచు ధనమంతయు నాశనమొనర్చుననియు, వానికై జ్ఞానముగలిగి నిన్నడిగినప్పుడు నీకు నమ్మకము గలిగిన వీలునిమ్మని నాతోఁజెప్పి యిచ్చెను. ప్రకృతమున నీనడవడిక బాగుగలేదు. కావున, వీలు నీకురాదు.

మనో—కమలా! వీఁడు మహాద్రోహి. వీనిని నేను నమ్మను. వీలు నిత్తువా లేదా?

కమ—మనోహరా! మరొకసారి చెప్పుచుంటిని వెమ్ము.

మనో—(రివాల్వరు చేతఁబట్టుకొని) ఓసీ ద్రోహీ! వీలు నియ్యవా? (కాల్చును) [రామావధాని వచ్చును.]

(కమలతో) ఓసీ! పాపీ! వీలునియ్యవా? చావుము. (అని రివాల్వరుతోఁ గాల్చును.) (కమల క్రిందఁబడును.)

(మురళి రివాల్వరుయొక్క ధ్వని విని తటాలునవచ్చి మనోహరుని చేతిలోని రివాల్వరును గుంజుకొనును. మనోహరుఁడు పరుగెత్తును.)

కమ—హా! హతోస్మి. హతోస్మి. (కన్నుల నీరువిడచుచు) సంకటము? సంకటము! [కన్నుమూయుచుండును.) (మురళీధరుఁడు కమలవద్ద కూర్చొని కన్నీరు విడచుచును) మురళీధరా! నా ప్రాణములను నీప్రీతిగా విడచెదను. ముందుజన్మమున నైనను మన మిర్వురము సతీపతుల మగుదుముగాక. నాథా! నాముఖమును తుడువుము. [తుడుచును]

ముర—కమలా! యెంతటి విపత్తు సంభవించెను. మనోహరుఁ డిట్లు చేయునని తలంపలేదు. యెంతటిద్రోహి! తన్వీ! మానసి

కమున నా శ్రీహరిని స్మరించి ప్రాణములను విడువుము. నీవు కడుంగడు ధన్యురాలవు.

కమ—నాథా! నీ సందర్శన స్పర్శనాదులచే నేధన్యనైతిని. కృష్ణా! కృష్ణా! నను నీసాన్నిధ్యమునకు గైకొనుము. నామురళికే నన్ను యెన్నిజన్మముల కయినను సతిగా నొనర్పుము. (కండ్లు మూసికొని ప్రాణములను విడచును.)


ముర—(దుఃఖించుచు) ఆహా! యేమి యీయామె మనోదృఢము! ఎంత నిశ్చలస్వభావముగలది. తాగోరినకోర్కె ఫలించువరకు ఎట్టి వికలత్వమును గలుగక మిగుల కఠినమున ముగ్ధగా నటించియే తుదకు ప్రాణములను విడచెను. స్త్రీ లయిష్టముచే నెట్టి వివాహమును జేయరాదు. రామావధాని ధనమున కాశించి తాకన్న బిడ్డను యీగతిని జేసి తానును ఇదేగతినిబొందెను. మనోహరుడు కన్నుమిన్నుగానక ధన మపారముగా ఖర్చుజేసి పోకిరీల సహవాసమున మెలంగి త్రాగుబోతై తన సంసారమును పాడుజేసికొని ఇట్టి ఘోరకృత్య మొనర్చెను. నేను కొంచెము ముందుగా వచ్చియుండినచో వీరలిద్దరిని బ్రతికించినవాడనుండెడివాడను. యేకాలమున కేట్లు గావలయునో అట్లే జరుగును గాని అన్యథా జరుగనేరదు.

(పోలీసులు మురళిని పట్టుకొని బేడీలువేతురు.)

(తెరపడును.)

ఇది చతుర్థాంకము.





సంసారయాత్ర.

పంచమాంకము.

(నారాయణశాస్త్రి గృహము, లలిత ప్రవేశము.)

(25 అనుబంధము.)

లలి—ఆహా! నామది కేదియో భీతికలుగుచున్నది. నిన్నటినుండియు అశుభసూచకముగ కుడికన్నదరుచున్నది. కన్నులనుండి అతి వేగమున నీరు ప్రవహించుచున్నది. సర్వకష్టముల ననుభవించితిమి. నేటికి కడతేరితిమని నాథుండు పలికె. అందులకు ఉద్యోగము ప్రాప్తించె. తమవారిని జూచివత్తుమని వెళ్లిసుమారు వారము రోజులు కావచ్చెను. నానాథున కేదియు భయము లేదుగదా. ఉండదనియే తలంచెద. కాని, యేమైనను రానిమ్ము. అనుభవింపక దీరదుగదా అన్నింటిని సవరింపగలవాడు శ్రీహరియే. అమహామహుని దయలేకున్న ఈప్రపంచమున నేప్రాణియైనను జీవింప గలదా. యేదియును సంచరింప గలదా దుస్సాధ్యము.

కం॥ ఏగతి యేసమయంబున
దాగలిగిన కష్టపడక ♦ తప్పునెయెవుడే

వేగమె యెటుయోచించిన
సాగదు మానవుల కృషియు ♦ సత్యమువసుధా॥

[తె ర ప డు ను.]

(మనోహరుడు దీక్షితులు ప్రవేశము.)

మనో—మిత్రమా! నేనొక ఘనకార్యమును జేసితిని. నేచిక్కకొ నక మాఅన్న మురళీధరుడు జిక్కబడియె.

దీ—మీ అన్నగారేమిటి. చిక్కబడుటేమిటి. యేమంతటి ఘనకార్యము జేసితివి? చెలుపుము.

మనో—మాతాతగారు నాపేర వీలువ్రాసి నాభార్య కమలచేతి కొసంగి మృతినొందెను. అది నావద్దనున్నదని కమల నాతోజెప్పియుండెను. ఒకానొకనాడు వీలును నాకివ్వుమని కమలను రామావధానిని అడిగితిని. వారిర్వురు నాతో వినోదముగా పరిహాసమొనర్చుచు వీలు నివ్వమనిరి. వెంటనే నాకమితకోపము గలిగి రివాల్వరుతో వారినిర్వురను గాల్చివేసితిని. ఇర్వురును జచ్చిరి. ఇంతలో మురళీధరు డెందుండి వచ్చెనో తెలియదు. ఆతడు నాచేతనున్న రివాల్వరును బలవంతముగా దీసికొనియె. తటాలున పోలీసువారు వచ్చి మురళిని పట్టుకొనిరి. నేను తప్పించుకొని పరుగెత్తివచ్చితిని.

దీక్షి—ఏమీ మిత్రమా! యెంత అన్యాయము జేసితివి? రత్నమువంటి కమలను జంపితివా?

మనో—దీక్షితులూ! మరొకవిషయము. కమల ప్రాణములు విడుచునపుడు మరళీధరునిజూచి నాప్రాణములను నీ ప్రీతిగా నర్పింతునని బలికెను.

దీక్షి—సరేకాని. ఈవిషయ మెందునను అనుకొనకుము. మర్యాద దక్కదు.

మనో—మిత్రమా! నను రక్షింపవలయును. నా స్నేహము ఎడలవలదు. నను విడువవలదు. నిను నమ్మినవాడను.

దీక్షి—మనోహరా! భయపడకుము. చేతిలో చేయువైచి ప్రమాణము జేసియే యున్నాడను గదా!

(సి. ఐ. డి. ఇన్స్పెక్టరు ప్రవేశము.)

ఇన్—అయ్యా! మనోహరు డెవరు?

మనో—నీ వెవరు?

ఇన్— నేను ప్రభుత్వోద్యోగిని. నేరస్థులను కనుగొని బంధించువాడను.

మనో—మాయన్న మురళీధరుని పట్టుకొన్నవాడవు నీవేనా?

ఇన్—ఔను. అతను నీకు అన్న గావలయునా?

మనో—ఔను.

దీక్షి—(సైగజేయును) మనోహరా! వీరు పోలీసువారలు. వీరలతో మనము మాటలాడుట తగదు. గాన యింటికిపోవుదము రమ్ము.

[నిష్క్రమింతురు.]

ఇన్—ఈనేరము మనోహరుండే చేసినట్లు స్పష్టమగుచున్నది. న్యాయమున నితడే ముద్దాయి. అయిన రివాల్వరు మురళి చేతియందుండుటవల్ల అతనిని నిర్బంధించవలసి వచ్చెను. వీనికి దీక్షితులు స్నేహితుడు. వీనివల్లనే మనోహరుడు ఇట్లగుటకు కారణ మేర్పడినది. వీరలను పట్టుకొనుటకు నేరము స్థాపనయగు వరకు సాధ్యము కాకాలదు. వీరలిర్వురిని కోర్టుకు రప్పించునట్లు సమర్ జేసి అక్కడనే అరెస్టు చేయించెదను.

(తెర బడును.)

(దర్బారు గృహము—కోర్టు.)

(4 ఆసేసర్లు, 1 పబ్లిక్ ప్రాసిక్యూటర్, 2 పోలీసులు, 1 సబ్ఇన్స్పెక్టరు, 1 క్లార్కు, 1 దఫేదారు, 1 బ్యారిష్టరు, 1 జడ్జి, కూర్చొనియుందురు.)

[మురళి నిందితుడుగా నిలచియుండును.]

జ—(రికార్డుజూచుచు) ఇందులో సాక్షులందరు వచ్చియున్నారా? ముఖ్యముగా నిందు విచారింపదగిన సాక్షులెవరు. రెండుహత్యలు జరిగినవా? ఒకడేచంపెనా? మరొకని సహాయమేమైనగలదా.

ప్రా—యువర్ ఆనర్! ఈ కేసు మిగుల కఠోరమైనది. లోయర్ కోర్టులో వాదులుగాని సాక్షులు గాని ముద్దాయిగాని యేమియు నేరముజరిగినట్లుచెప్పలేదు. ఇందులో ఫస్టు విట్ నెస్ వనజ ఆమె స్టేటుమెంటు ఇంపార్టెంటు. ఆమె న్యాయముగా జెప్పగలదు.

జ—ఆమె కోర్టుకు రాబడినదా? సమన్సు జేసియున్నారా?

ప్రా—యువర్ ఆనర్! వచ్చినది. విచారింపదగును.

క్లా—దఫేదార్ వనజమ్మను పిలువుము.

ద—వనజమ్మా! వనజమ్మా.

(ప్రవేశము—వనజ)

క్లా—అమ్మా! దేవుని యెదుట ప్రమాణముచేసి నిజముచెప్తాను అబద్ధము చెప్పను, (అని చెప్పుము)

వన—దేవుని యెదుట ప్రమాణముచేసి నిజము చెప్తాను.

క్లా—అమ్మా! నీ పేరేమి?

వన—వనజ.

క్లా—నీవయస్సెంత?

వన—పదునెనిమిది.

న్యా—జాతి?

వన—బ్రాహ్మణజాతి.

న్యా—కాపురము?

వన—గోవర్ధనరావుగారి గృహమున.

ప్రా-అమ్మా! నీకు మురళీధరుఁడు తెలుసునా?

వన—బహుకాలమునుండి తెలుసును.

ప్రా—యెట్లు తెలుసును.

వన—ఈతనితమ్ముఁడగు మనోహరుని ప్రియభార్యను.

ప్రా—మనోహరునకు నీవు ఏమి కావలయును.

వన—వివాహమాడిన భార్య.

ప్రా—ఆమెకు నీకును సఖ్యమేనా?

వన—నను మనోహరుండు మోహించువరకు సఖ్యమే.

ప్రా—నీకు మగఁడు లేఁడా?

వన—నేబాలవిధవను.

ప్రా—బాలవిధవలు మరియొకనిని వరింప నాచారము కలదా?

వన—యున్నదో లేదో నేనెఱుఁగ

జడ్జి—అమ్మా! నిన్ను మనోహరుండు సమ్మతిని వరించెనా? లేదా?

వన—దీక్షితుల ప్రోత్సాహమున నను బలవంతముగ వరించెను గాని
యిప్పుడు నేనును సమ్మతిపడితిని.

జ—కమలను మురళీధరుం డెందుకు చంపెను?

వన—ప్రభూ! అతఁడటుల జేయఁడు. చిన్నతనమునుండి కమల నాకు ...
రుసిపై నెక్కువ ప్రేమగలిగి అతనిని వివాహమాడవలయునని

నిశ్చయించి యుండినది. అదెందులకో మార్పుగల్గి కమలను మరదియగు మనోహరున కొసంగి రామావధాని పెండ్లిజేసెను.

ప్రాశి--కమల సమ్మతి లేకనే మనోహరుడు పెండ్లాడెనా ?

వన--కమల మనోహరునికన్న పెద్దది. మురళికన్న చిన్నది. వివాహమైననాటినుండియు కమల మనోహరునితో మాట్లాడుటగాని చేయుటగాని లేదు. ఒకానొకనాడు కమలజూచుచునట్లుగా దీక్షతులు నాకును మనోహరునకును స్నేహము గలిగించెను. నాటనుండి కమల మిగులసంకట మొందుచుండెను. దీక్షతులుద్రోహబుద్ధి మనస్సునందిడుకొని కమలను బలవంతముగా జెరుపజూచెను.

జడ్జి-- యస్.

ప్రాశి--కమల దీక్షతులకు వశమయ్యెనా ?

వన-- వాడొనర్చిన ద్రోహమునకు సహింపలేక రివాల్వరుతో గాల్చెను. కాని, దీక్షతులు తప్పించుకొని పరుగెత్తెను. అర్ధరాత్రి సమయమున మురళీధరుండేలకో కమలయింట దూరెను. యోగక్షేమము లడిగెను. కమల తన చిన్ననాటితలంపు లన్నియును మురళితో ముచ్చటించెను. మురళిని అనేకవిధముల నటించెను. మోహాంధుమని బలవంతమున పైబడివేసెను. మురళి మిగుల నీతిపరుఁడగుటచే నామెకు వశుఁడుగాక నీతులుబోధించి నాకు మరదలి వగుదువనియు నను మానుమనియు నాకు మాతృతో సమానవనియు వక్కాణించెను.

జడ్జి--ఆమె అంతటితో నూరకుండెనా !

వన--మురళి పైగల వ్యామోహమును భరింపలేక మదోన్మత్తయై బలవంతముగ కౌగలించెను. మురళి తప్పించుకొని పరుగెత్తెను. మనోహరుఁడు పెక్కుమత్తుగల్గి అకారణముగ కమలను చేయిబట్టి తాతగారు వ్రాసియిచ్చిన వీలు దెమ్మని యడిగెను.

పాTri... ఇచ్చెనా?

వన — వీలునిచ్చిన ఆస్తిని పాడుజేయుననియు, ఇప్పటికే దీక్షితులసహవాసముతో అర్ధమాస్తి పాడైనదనియు తలంచి తండ్రియగు రామావధాని వద్ద నున్నదని చెప్పెను.

పాTri—రామావధాని యైననిచ్చెనా?

జ—యుసి

వన—కమలపై రామావధానియు రామావధానిపై కమలయు జెప్పు చు వీలునివ్వక కాలయాపన మొనర్చినందులకు మనోహరునకు కోపముగల్గి రివల్వారుతో ఇద్దరిని కాల్చెను. వారిద్దరుగ తించిరి.

పాTri—ఔను మురళీధరుండందున యేలనుండెను.

వన—రివల్వారు గుండ్లు పేలుటచేత ధ్వనిని విని తటాలునవచ్చి తమ్ముడగు మనోహరుని జేతగల రివల్వారును లాగుకొనియెను.

జ—మొదులకు.

వన— క్రిందబడిన శవముల రెంటినిజూచి మరియెకెందరిని కాల్చగలడో యని యూహించిలాగుకొనియెను.

జ—యున

పాTri—కమల గుండు తాకుటకు క్రిందబడి యూరకె ప్రాణములు విడచెనా?

జ— ఇందులో మనోహరుని యేల అరెస్టుజేయలేదు.

పాTri—అతనిని అతనిమిత్రుడగు దీక్షితులను సాక్షిగా సమ్మన్ జేసి ఈకోర్టుకు రప్పించినారము.

జ— అమ్మా! వనజా! కమలను మురళీధరుండు ప్రాణములు కాపునపుడేమి జేసెను.

వన-ప్రభూ! తమ్ముడొనర్చిన ఘోరకృత్యమునకు విలపించి కమలకు యుపచర్యలొనర్చెను.

పా-కమల మురళిని జూచెనా?

వన-మురళి తోడనే కమల తలనంది మురళీధరా! నీకొరకై జన్మించి యుంటిని. నీప్రీతిగా ప్రాణములు విడచుచున్నాననెను.

జ- అసల యేమిజరిగెను.

వన-మురళీయూరకే దుఃఖించుచుండెను. పోలీసువారాకస్మికముగ వచ్చి మురళికి సంకెళ్లువేసి బాధించిరి. మనోహరుడు పరారైన.

జ-ఇదంతయుజరిగినప్పుడు నీవెచటుంటివి.

వన-కమల శయ్యాగృహము ప్రక్కగదిలో యుంటిని.

జ- ఇదంతయు నీవు కనుగొంటివా?

వన-కనుగొంటిని.

పా-నీవప్పుడు అడ్డగించుటకేల బోలేదు.

వన-మనోహరుడతి త్రాగుబోతు. అతడు కీరలను జూపునది గాక నేనడ్డపడినచో నన్నునుజంపక విడచువాడు గాడని నేబోలేదు.

జ- యస్ పాపము ఆడుదిగదా. అమ్మా వనజా ఇక నీవుపొమ్ము.

పా-అమ్మా! నీవిక క్రిందికి దిగుము.

(వనజ ప్రక్కనయుండును.)

జ- మురళీధరా! ఈవనజ నీ కనుకూలముగ సాక్షి చెప్పినది. ఈమె మొదటిసాక్షి. చెప్పినదంతయు వినినావుగదా. ఇదంతయు నిజమేనా.

ముర-ప్రభూ! నిజమన్నను అబద్ధమన్నను నేను నిందితుడనగదా.

పాత్రి—నీకై నిరంతరము కమల ప్రేమతో నలుగుచున్నది నిజమేగా?

మురా—అది నాకెల్ల తెలియును.

పాత్రి—పోనీ అర్ధరాత్రి సమయమున నీవంతఃపురమునకు పోయితివి.

మురా—తమ్ముడగు మనోహరుని జూచుటకు.

పాత్రి—తెగిన సమయము అదియేనా?

మురా—నాయింటికి నే రాగలుగుటకు ఏ సమయమైనను తెగినదియే.

పాత్రి—సరిగా కమలతో మాటలాడితివా?

మురా—తమ్ముని విషయములు మాటలాడితిని.

పాత్రి—ఆమెను చెరపట్టితివా.

మురా—(చెవులు మూసుకొని కన్నీరు విడుచుచు) నే చెప్పజాలను. ఆ దేవుడెరుంగును.

పాత్రి—పోనీ చేయి పట్టి లాగితివా?

మురా—(నిట్టూర్పు విడుచుచు) హా! నీవు మొదటిబాధ బాగుచేయుచున్నాడవు.

పాత్రి—అడిగినదానికి సమాధానము చెప్పవలసినదిగాని. కోర్టులో దుఃఖము హాస్యము. చాకచక్యము, ప్రేమ ప్రార్థనలు పనికిరావు. మురారీ! ఆమె యేల నిను ప్రేమచే మోహించి విశ్వసించెనా.

మురా—అది నే నెరుగను.

పాత్రి—కమల ప్రాణములను విడచునపుడు నిన్ను జూచి నీ ప్రీతిగా ప్రాణములు విడచెనని చెప్పినది నిజమేనా?

మురా—నేను వినలేదు.

జడ్జి—మురారిధరా! ఈ వనజ చెప్పిన అంశములలో నీవు వాదించవలసిన దేమైనఁగలవా?

ముర—ప్రభూ! నేనేమియు వాదింపదలచుకొనలేదు.

జ—[స్వగతము]ఇందులో పోలీసువారక్షకులుగా ఈమురళీధరుని అరెస్టు జేసియున్నారు. నేరమంతయు మనోహరునిపైన మోపుచున్నది. నిందితుని విడచి నిరపరాధిని బంధించిన నేరమెట్లు స్థిరపడునో తెలియకున్నది. ఇందులకు దీక్షితులుగూడ రెండవముద్దాయియగును.

మనో—(రహస్యముగ) ఓరీ దీక్షితులూ! ఈకేసు మనపై సవారి చేయ ప్రారంభించినది. ఆకేసు డియు నీసహవాసముతోడనే మెలంగి నీవుజెప్పినటులే నటించితిని. సమయముదప్పి ఒకరిలో నొకరికి ఆపదలు సంభవించినను మనమిర్వురము ఒకటిగా ననుభవింపవలయును సుమా.

దీక్ష—ఛీ! మూర్ఖా! నోరుమూయుము. నీమాటలు పోలీసువారు వినినమనలను బంధింతురు.

ప్రా—(పోలీసులను జూచి) వీరలిద్దరిని అరెస్టుచేయుడు.

(పోలీసులు దీక్షితులను మనోహరుని అరెస్టుచేతురు.)

(నారాయణశాస్త్రి ప్రవేశము.)

నారా—(కలిగాప్రము తీసుకొని)

(26 అనుబంధము.)

[కోర్టునుజేరి] మిత్రమా మురళీధరా! యెంతటి ఘోరవిపత్తున నిర్బంధపడితివి? అహా! యేమిం నీయవస్థలు. యేమి నీగతులు. నాయనా! యెంతటి మహోపకారివి. ఆశ్రీహరికి నీపై యేల దయరాకున్నది? (దుఃఖించును.)

ముర—శాస్త్రీజీ! ప్రారబ్ధకర్మము నెవరును దప్పింపఁజాలరు. మావార లందరును సేమమేనా?

ప్రాశి—ఇచ్చట పబ్లిక్ కోర్టులో స్వతంత్రించి మాట్లాడుటకు నీకెట్టి యధికారము లేదు.

ముర—శాస్త్రీజీ! ఇది గవర్నమెంటు న్యాయస్థానము. తామొక చోట కూర్చొని చూచుచుండుడు.

జ—మురళీధరా! హు యీజ్ హీ? ఎ ఫ్రెండ్ ఆఫ్ యువర్స్?

ముర—ప్రభూ! యువర్ ఆనర్. మై ధిక్కెస్టు ఫ్రెండ్.

జ—శాస్త్రీగారూ! మురళీధరునితో మీకేమైన పనియున్నదా?

శా—మహాప్రభో! మిక్కిలి యవసరమైన పనియున్నది. నిన్నటి సాయంకాలమున నాలుగు ఘంటలకు మురళీధరుని పేరున నొక టెలిగ్రాము వచ్చినది. దాని నిచ్చుటకు యిందు రాగలిగితిని.

ప్రా—శాస్త్రీ! మురళి నిందితుడు. అతడు టెలిగ్రాము నందుకొనుటకు అనర్హుడు. గాన న్యాయాధికారి కొసంగుడు.

(జడ్జిగారి కిచ్చును.)

జ.—(టెలిగ్రాము చదువుకొని మురళికిచ్చును.)

ముర—(చదువుకొని దుఃఖించును.)

జడ్జి—మిస్టర్ ప్రాసిక్యూటర్! ఈ నేరము మరొక సాక్షి నాధారపడు చున్నది. కాబట్టి ఇందున నీ అభిప్రాయమును వెలిబుచ్చుము.

ప్రాశి—(లేచి నిలువబడి) అసేసరులారా! సభ్యులారా! ఈ నేరమున మురళీధరుఁడు నిందితుఁడగునా కాదా యనువిషయమును మొదటిసాక్షి వనజవల్ల దెలిసియున్నది. మురళి చేతిలో రివాల్వరు నిరంతరమున్నట్లు స్పష్టమగుచున్నది. కమలను మురళి బల్మిగా బట్టి మోహింప నిశ్చయించినందున నామె సమ్మతింప

నందునను, కొంత అల్లరి జరిగినందునను ఈ సంగతి తన తమ్ము నకు నామె తండ్రికిని దెలియజేయునని తలంచి రివాల్వరుతో కమలను గాల్చియుండవచ్చును. తండ్రి రామావధాని దూర మునుండి ఈతని విషయము లన్నియు గ్రహించి యుండుటను తలంపుచే ఆతనిని గూడ గాల్చి యుండును. తమ్ముడగు మనో హరుండు తన యావదాస్తికిని హక్కుగల్గి తనకేలాటి స్వతంత్ర మును నీయ లేదను కఠినమువహించి మనోహరుని గూడ గాల్ప యత్నించెను గాని, మనోహరుండు తప్పించుకొని యుండును. లేకున్న అర్ధరాత్రిసమయమున మురళి కమల యొంటరిగానున్న సమయమును జూచి ఇంట దూరవలసిన పని యేమియును లేదు. అట్లయిన మనోహరు డింటలేనిచో తక్షణము బయటికిగావ లసియుండెను. మనోహరుండు తాగుబోతగుటచేత మత్తువల్ల యేమియు దెలియక నేజంపితినని వాగెను. చంపినవాడు నే జేసితినని యెవడైన జెప్పుకొనునా? భార్యను మామను బోగొట్టుకొని దుఃఖించక మనోహరుం డిల్లు దిరుగునా? తనను గూడ మురళి జంపునను భయముతో ప్రాణముదక్కిన చాలు నని నిశ్చయించి తప్పించుకొనెను. ఈ మురళికిని మనోహరు నకును చిన్ననాటనుండియు నెట్టి సంబంధమును లేదు. వీరలం దరిని జంపి తానే గొప్పవాడుగావలెనని తలంపుతో ఇంతటి పని జేసియున్నాడని యేల నిశ్చయింపరాదో యూహింపుడు. హత్యలు రెండు. నేరము బహుగొప్పది. మీరు బాగా ఆలో చించి సత్యమును పరీక్షించి ధర్మమును యోచించి మీ అభిప్రా యములు జెప్పుడు. ఇట్టి ఘోరకృత్య మొనర్చిన అపరాధిని

విడచిన ఇకముందు యిట్టి నేరము లెన్ని జరుగునో యోచింపుడు. హత్యలు నిజమా అబద్ధమా యనునది మీరు విపులముగా యోచింపవలయును. న్యాయమును స్థాపింపవలయును.

- పెద్దమనుష్యులారా! అసెసర్లులారా! ఈ నేరమున నీ మురళీ ధరుఁ డెంతవరకు బాధ్యుడో యూహింపదగును. కమల ప్రాణములు విడుచు సమయమున మురళీ తొడపై తన తలయుంచి నీప్రీతిగా నా ప్రాణములను అర్పించుచున్నానని పలికె. అనగా తాను కోరినట్టి మురళీ తనవాడు గాకున్నందున తన మోహము నెల్ల నాతనికే ప్రాణముల నొప్పగింప నిశ్చయించినదని తేలును. మామను, కమలను, మనోహరుండు అకారణముగా గాల్చెననియు, మరి యింకెందరినో గాల్చుననియు తలంచి, రివాల్వరు గాల్చిన ధ్వనివిని మురళీ తటాలున లోనప్రవేశించి, మనోహరుని చేతినుండిన రివాల్వరును గుంజికొని యుండునని తోచుచున్నది. పోలీసువారలనుజూచి నేరస్థుడగు మనోహరుడు పరుగెత్తెను. గాని మురళీధరుం డూరకే నిర్బంధింపఁబడెను. రక్తము రెండుహత్యలు జరుగుటచేత యెక్కువగా ప్రవహించుచుండెను. శవములను పోలీసువారు జూచిరి. సమీపమున మురళీ దప్ప మరొక్క రెవరును లేకుండుటచే నేరస్థుం డితడేయని బంధించిరి. కాని, నేర మెంతవరకు ఈతనిపై మోపునో యోచించి ధర్మమును ప్రధానముగా గైకొని ఆలోచించి మీ అభిప్రాయములను విశదీకరింపుడు.

అసెసర్లు:- ప్రభో! మీ అభిప్రాయానుసారమే మా అభిప్రాయము.

జ—అటుగాదు. నేరమంతయు మీరు విన్నారుగదా అందుపై మీకె ట్లుదోచిన నట్లుజెప్పదగును.

ఆసె-మహాప్రభో! చచ్చినవారలిద్దరు యేవిధమునో జచ్చిరి. యెంతగవిచారించినను యేమిజేసినను వారలింక బ్రతుకబోరు. కాని మనమందరము కలసి బ్రతికినవాని నీతని నేలజంపవలయును.

ప్రా—అయ్యా! చంపుటకును విడచుటకును న్యాయాధికారు లున్నారు. మీఅభిప్రాయమును దెలుపుడు.

అసె—మీఅభిప్రాయము దెల్పుడు.

ప్రా—నేరము ఈ మురళీధరుడే జేసినాడని జెప్పెదను.

అసె—మాది అట్లె.

జ—ఇదిమీ నిశ్చితాభిప్రాయమేనా ?

ఆసె—మీదెట్లు?

జ—ఇందున మురళీధరుండు నిరపరాధియనియు, ఈతని వదలుటయే ముఖ్యమనియు నాయభిప్రాయము.

అసె-మాది అట్లే.

ప్రా—(కోర్టులో నవ్వుదురు) అసెసరులారా! మీరు రెండుఅభిప్రాయములు సమ్మతిపడిన నేరమెట్లని నిశ్చయింతురు. మీఅభిప్రాయము ఒకసైడ్‌గాజెప్పవలెను. మీరు పెద్దమనుష్యులుగదా.

అసె—మీరు మాత్రముగాదా. మాకు జీతములేదు. భత్యములేదు. మీరు రమ్మన్న సమయమునకు రావడము పొమ్మన్న సమయమునకు పోవడము. చెప్పినదేదియో కండ్లుమూసుకొని వినుచుండెదము. అందు విషయములు జ్ఞాపకమున్నగదా?

జడ్జి—(సీటునుండి క్రిందికిదిగివచ్చి మురళిని చేయిబట్టి కుర్చిపైకూర్చొనబెట్టుకొని) మిష్టర్ మురళీధరా! యుష్యూర్ మి. నిరపరాధిగ

యున్న మిమ్ములను శ్రమపెట్టినందులకు క్షమింపుడు.

పాని—(ఆశ్చర్యమున) తామావిధముగా నిందితుని క్షమింపుమనవలదు.

అసె—మహాప్రభో! మురళీధరా! మమ్ములను మన్నింపుము.

(కాళ్ళపైబడుదురు.)

పాని—పెద్దమనుష్యులారా! ఇది యే మన్యాయము?

జడ్జి—సభ్యులారా! ఈ కేసున నితండు నిందితుండుగాడని వదలివేయుచున్నాను. ఇతను చాల గొప్పవాడు. కడువిద్యావంతుఁడు. మంచి ప్రవర్తన గలవాఁడు. ఇతనిని సిలోనుకు గవర్నరుగా నియమించినట్లు ప్రభుత్వమువారి కడనుండి టెలిగ్రాము ద్వారా ఉత్తరువువచ్చినది. ఈతనిది నాకన్న మిన్నయగు నుద్యోగమిది. ఈతనిదర్శన మిందొసంగుటచే మనము ధన్యులమైతిమి.

అసె—ధన్యులము. ధన్యులము. ఈతనిపై నేరమే లేదు. వదలుఁడు. వదలుఁడు. అయ్యా మురళీధరా! నీవు గౌరపదవి నందియున్నాఁడవు. కాబట్టి మమ్ముల నందరిని ఆదరమున గమనించి, మన్నింపవలయును.

పాని—మహాశయా! నాఅపరాధమును మన్నింపుము. ప్రభుత్వమువారొసంగిన చట్టప్రకారము మాకాసమయమున దోచినరీతి మిము నిర్బంధించితిమి. తాము కృతార్థులగుట మిగుల సంతసము. మీఆదరణ మాపైఁ బ్రసరింపఁజేసి మముఁ గాపాడవలయును.

ముర—అయ్యా! యెవరిపని వారు చేయకున్న ప్రభుత్వపరిపాలనము జరుగు టెట్లు? యేప్రభుత్వముననైన నిట్లు జరుగుచున్నది. మీయం దేమియు తప్పులేదు. మహాప్రభూ! న్యాయాధిపా! నను ఆదరమున వదలినందుల కనేక అభినందనము లర్పించుచున్నాఁడను. నేను తమకోర్టున స్వేయముగా కొన్ని సంగతులు చెప్పుట కనుజ్ఞనొసంగ వేడుచున్నాను. సమ్మతింతురా?

జ—కానిండు. అవి యెవ్వి?

ముర—నాతమ్ముఁడగు మనోహరునిగూర్చి.

జడ్జి—అతఁడు నిందితుఁడుగదా. ఇందున విచారించిన తర్వాతగాని మీ మీయభిప్రాయముఁ జెప్పదగును.

ముర—కానిండు.

(మనోహరుఁడు దీక్షితులు నిందితులుగా నిల్తురు.)

ప్రా—మనోహరా! ఈమురళీధరుండు నీకేమికావలయును?

మనో—నాకన్న పెద్దవాడగుటచే అన్నగావలయును.

ప్రా—చచ్చిన కమల నీకు భార్యయేనా?

మనో—ఆమె యెట్లు చచ్చెను?

ప్రా—నీవు చంపలేదా?

మనో—నేనూరకే చంపితినా?

జడ్జి—యెట్లు చంపితివి?

మనో—ఈదీక్షితులు నాకు చిన్ననాటినుండియు స్నేహితుఁడు. అతను కడు బీదవాఁడు. అతనికి కావలసినప్పుడు నేనుధనమునిచ్చుచుండెడివాఁడను. నేనును అతడును కలసి దినము ఒకటికి సుమారు 10 రూపాయలకు తక్కువలేకుండ జల్సాలకిృంద ఖర్చుజేసెడివారము. నాచేతిలోగల ధనము అయిపోయినది. మాతాతగారు చనిపోవుకాలమున యావదాస్తిని నాపేర వీలునువ్రాసి ఆవీలును కమలచేతికిచ్చి యుండెను. నేను సమయమువచ్చువరకు అడుగలేదు.

ప్రా—నిలు. నిలు. వనజ నీకేమిగావలయును?

మనో—ప్రేమించిన భార్య కావలయును.

ప్రా—ఆమెయే నిను ప్రేమించెనా? లేక ..

మనో—మాయింటిలో గలదిగాన నేనే బలవంతముగ ప్రేమించితిని. ఆవల ఆమె నను ప్రేమించెను.

జడ్జి—వనజకు కమలకు సఖ్యమేనా ?

మనో-కమల నాకోడనే సఖ్యముగా నుంచునదిగాదు. వనజతో నుండు నని యెట్లు చెప్పనగును ?

ప్రా—వీలును ఇమ్మని కమలను యెప్పుడడిగితివి ?

మనో-నాడు బ్రాందిషాపులో కాతాపైన రెండుసీసాలు నాకివ్వనగిరి. అయినను ఒకస్నేహితునివద్ద అప్పుతీసుకొని కాలముజరిపితిని. వెంటనే కమలను వీలునిమ్మని అడిగితిని. తండ్రివద్ద నున్నదని చెప్పినది. తండ్రి నడిగితిని. కమలపై జెప్పెను. నాకు కోపమమితమయ్యెను. రివాల్వరు తీసుకొని ఇర్వురను గాల్చితిని. చచ్చిరి. తటాలున మురళివచ్చి నాచేతనున్న రివాల్వరు లాగుకొనియెను. నేను తప్పించుకొంటిని. మురళి పట్టుబడియెను.

జ—మురళి రాకున్న మరికొందరిని గాల్పప్రయత్నించియుంటివి.

మనో-నాపై నేరమును స్థాపింపజేసి నను నిర్బంధమొనర్పజేసిన ఈ వనజను తమయెదుట కోర్టులోనే గాల్చియుందును. ఆడదాని హితమతి ఘాతకము. నాతో కలసి మెలసి నను ప్రేమించిన నీపాపి ఇటులనా నను జేయుట.

ముర-ప్రభూ! మనోహరుడు మిగుల యున్మాదుడు. వీనిమతి చెడిపోయినది. వీ డీదీక్షితులతో సహవాసమొనర్చి దురలవాటులమెలంగి దుష్ప్రవర్తనలతో జెడరేగి ఇరవైలక్షలఆస్తిని ఒకసంవత్సరములోపుగనే అర్థమాస్తిని ముగించె. ధన మెవ్విధమున వ్రయపరచవలెనో యోచింపక కన్నుమిన్నుగానక సంసారమంతయు నాశనమొనర్చె. ఈ దుష్టుడగు దీక్షితులు స్నేహితుడనకూడ మనసునతలపక బలవంతమున వీని భార్యయగు కమలనుజెరుప

యత్నించె. అమె వీనికివశముగాక నితపనే గాల్పప్రయత్నించె తప్పించుకొని సీ దీక్షితులు పరుగెత్తె. ఈసంగతి వనజకు దెలుసును. తామీ విషయమును విచారింపలేదు. ఇట్టి సందర్భములను కమలగుర్తెరింగి వీలునిచ్చినయావత్తుధనము దీక్షితులస్వాధీనమౌననియు తనప్రతిభంము కాగలదనియు యోచించి వీలునివ్వదయ్యెను. ఈ మనోహరుండు త్రాగుబోతగుటవలన బుద్ధి స్వతంత్రముగా ప్రకాశింపకుండుటచేతెను భార్యయని మామయని తలంపక గాల్చివేసెను. నేనా రివాల్వరును లాగుకొనిన తర్వాతనయినను తాను తప్పించుకొని నన్ను నిర్బంధింపజేసెను. కాని తానేగతి బడుదునోయను విచారముగూడ వీనికిలేకున్నది. సంసారతాపత్రయము వీనికెంతమాత్రమును లేదు. ఉన్న చో నేరము జేసినవాడు తమయెదుట ఇంత అవివేకితనముగ మాట్లాడునా? యెంతటి పునీతమైన వంశములో పుట్టితిమి. యెట్టి వంటివారి కీర్తిని జెరపితిమి. ధనములేక నేను నానామనస్తాపస్థలనుబొంది యేగతులనో అనుభవించితిని. ధనముగలిగి మెట్టికొరంతలేక సకలసౌఖ్యము లనుభవింపగల్గిన ఈమనోహరుండీగతినిబొందె. ఈకాలమున స్నేహితులన్న పరమచండాలురుగాని పావనులుగారు. తానేగతి ననుభవించుచున్నాడో అదేరీతి ఈ మనోహరునిజేసె దీక్షితులు. మహాప్రభూ! ఇందున మిమ్ము ప్రార్థించున దేమనగా తన ఆస్తిని పాడుజేసుకొని తన కుటుంబమును నాశనమొనరించి తాను జెడుటయేగాని ఇతరుల కెవరికిని బాధింపగల్గినవాడుగాడు. గాన ఇది ప్రథమతప్పిదముగ భావించి యిప్పటికీమనోహరుని మన్నించి వదలుదురుగాక యని వేడుచున్నాడను.

బ్యా.రా— సార్. నేను దీక్షితులుగారి తరఫున ఈకోర్టులో హాజరైయున్నా ను. దీక్షితులుగారు ఈకేసునకు సంబంధించినవారుగారు. వృద్ధా ప్యుడు, త్రిగుణాతీతుఁడు, వృద్ధివారి కావచ్చునుగాని రాజకీయ విష యమున నెంతమాత్రము తెలిసినవారుగారు. గాన వీరిని ముద్దాయినుండి తొలగింప ప్రార్థితుఁడను.

ముర—ప్రభూ! ఈబ్యారిష్టరు మా మామగారు. నిందితులగు మేము అల్లుండ్రమైయుండ మాతరఫున నితఁడు పనిజేయక మర్యాదస్థుఁ డగు దీక్షితులు తరఫున పనిజేయుట యెంతటి న్యాయమో తాము గమనింపవలెను. కాని దీక్షితులుగూడ వీరలను జామీ ను చెప్పినట్లు యెంపిసనులేదు. మావల్ల వారికి కీడుగల్గుట న్యాయముగాదు. గాన అతనిని విడువవలయునని వేడెదను.

జడ్జి— ఆహా! మిత్రమా! నీవెంతటి పరోపకారివి. యెంతటి సుజ్ఞాన మూర్తివి. నీ యందు లెక్కలేకపోయినను పామరుని జేయకమాన ను. మహాశయా! నీ గౌరవము మిగులగొప్పది. నీ యుపన్యాస సారము నీఅభిప్రాయానుసారము నీతియుక్తముగు మనోహరమని దీక్షి తులను విడచినాను. మహాత్మా యేనాటికైనను తమకుగల ప్రభుత్వోద్యోగ పద్ధతిగ నేను మీవాఁడిత్రుండను నన్నాదరమున విలోకించి గాపాడుడు.

దీక్షి—మురళీధరా! నాయపరాధమును మన్నింపుము. ధన్యుండనైతిని.

మురా—ప్రభూ! యెవరిధర్మము వారికాసన్నమై కీడుమగదా? మీయందే మీయము తప్పలేదు.

ముర—ఆర్యులారా! మిమ్ముల భగవంతుడు రక్షించుగాక. (జడ్జిగారిని చూచి) ప్రభూ! మాకుగల యావదాస్తిని ధర్మసంస్థలకు ను దేవాలయములకును స్వదేశ పరిశ్రమలకును మన ప్రాచ్యక

ముగ దానమొసంగి యున్నారము. మీరు ఇందున అప్పుడప్పుడు తనిఖీచేసి శాశ్వతముగా జరుగులాగున యేర్పరచి కీర్తిని గడింతురుగాక.

(అందరు మురళీధరమహారాజుకు జై అందురు)

(నిష్క్రమించుదురు) (తెర బడును)

(నారాయణశాస్త్రిగృహము లలిత గోపెమ్మ ప్రవేశం)

లలి—(దీనురాలై అత్తగారితో) అక్కగారూ! యజమానుండు ఇంకను రాకున్నాడే, సుమారు వారము రోజులయ్యెనే, యేమైనకష్టము లుగలిగియుండునా నా కేదిదోశీతి గలుగుచున్నది.

(27-వ అనుబంధము.)

గోపి—అమ్మా? లలితా! దుఃఖపకుము. ఇదివారు నారాయణ శాస్త్రిగారు వెళ్లినారుగదా, వారలురాలేదు. వచ్చునులెమ్మ. ఇంకె కష్టములును రాబోవు.

(మురళి, మనోహరుడు. దీక్షితులు, వనజ, నారాయణశాస్త్రి ప్రవేశం)

లలి—నాథా! మిగుల ధన్యనైతిని. తామిన్నిరోజులు యెందుంటిరి. వీరలందరెవరు.

ముర—తన్వీ! నా జన్మస్థలమున నుంటిని. ఇతడు నాతమ్ముడగు మనోహరుడు. ఇతడుమనోహరుని మిత్రుడైన దీక్షితులు.

లలి— ఈమె మా అక్కగారగు కమలయా?

మురా—(కన్నీరు విడచుచు) కామినీ! సకల మృతించె. ఆగాధలు మర లక్ష్యాంకమునకేల దెచ్చెదవు.

బలి—ప్రాణేశా! అంతన నీకేమైన ఆపదలు గలిగెనా!

మురా—మన మనుభవించినవి పోగా నొకటి మాత్రము గాంత

బలి—నాథా! మరేమియు చెప్పబూనితిరే. ఇక నా నుడుల వినవలసిన దాలదా? నే నానాడే మీరాంతము గోపులుపవని చెప్పలేదా? వింటిరా? మీరాజ్ఞదకు ఆనవాలగాను నేను దుఃఖించి దుఃఖించి శరీరము తరుగ కృశించె నడచినంతయు ప్రసన్న నెట్టులైనదా?

మురా—

ఉ॥ గడచిన బాధ లొక్కటికిది ♦ గల్గిన బాధ యది మాన్య మీ
పుడమిలో నొక్కటైన నిటు బొందె ♦ వహించి ముడిగాన నే
జడియక నన్ని బొందితిని ♦ సంతసమించు హారి కోపల్లచుచుక
నయనేమి రానిక శుభమ్ము ♦ తె గల్గెడి సంతసింపుమా॥

బలి—నాథా! అనుభవించిన దేదియో దాచితిరే.

మురా—(కన్నీరు విడచుచు) బలితా! కారాగృహవాసము.

బలి—నాథా! తమకేనా? అహా! యెట్టి ఘోరము! యేమియాపద! యెట్లు సంభవించెను. మహాత్మా! యెట్లు తప్పించుకొనగల్గితిరి?

ముర-అకారణమున మనోహరుండు కమలను గాల్చెను. ఆసమయ
మున నేనందుంటిని. మనోహరుడు పరుగెత్తెను. నేను పోలీసు
వారిచే పట్టుబడితిని. దుష్ట న్యాయమున నటించుట చేత
దైవానుగ్రహము పరిపూర్ణముగ నాపై ప్రసరించుటవల్ల నాన్యా
యాధికారి నను విడిచెను. నాతమ్ముని విడచెను. ఈ దీక్షితులను
విడచెను. మిగుల సంతోషమున మనయూరవదాస్తి నిదాన మొనర్చితిని.

లలి—నాథా! ధర్మము దాగునుగదా? న్యాయము విపరీతిగ వర్తింపదుగదా.
అహా! యెంతటి యాతనలు ప్రాప్తించుచున్నవి. శ్రీహరీ!
ఇకనయిన మమ్ములను సర్వసౌఖ్యములొసంగి కాపాడుము.

మ॥ జననంబందిన దాదికష్టములె స్వ • చ్ఛేక దాకొన్నె నేక మమ్ముముం
మన నైనక సుఖమున్నదంచు మదిలో • దోపంగ వేగించినా
మనవ్యూహ దేవ, పరాత్పరా యెటులొగ • ప్రాపింప విడక జేసి యిం
కనులేనిక సుఖమిచ్చి బ్రోవ్రుము కలం • కాంక్ష్మిష్ట భక్తప్రియా॥

(28 వ అనుబంధము)

ప్రియా! యేడవచ్చినను ధనమ్యాకాంక్షములు రెండును యేక
మై మనతలపై బడునుగా. మనవంటి వారీ ప్రపంచమున నెవరును
లేరా. యేమిది అన్యాయము.

ముర—లలితా! యిదుగాని కష్టనష్టముల ననుభవించినవారుందరు.

నారా—(ప్రవేశించి) తల్లీ యీనానుగ్రహము బాగుగానున్నది. ఇకధ

న్యులైతిరి. యేమాత్రము భీతి నొందవలదు. సర్వసౌఖ్యముల మెలగుదురుగాక.

లలి—స్వామీ! మీయాశీర్వచనము మాకు ఫలించుగాక.

(పిదప జలంధరుడు గొప్ప ముత్యాల పూలహారములు వేయును)

(మురళీధర మహారాజుకు జై. అని అందురు)

ముర
లలి } —(సంతోషించి) ఆర్యులారా! ప్రతిమానవుడు ధర్మమును నమ్మి సత్యమున వర్తించిన యెట్టి బాధలు గల్గినను అవియేమియు చేయజాలవు. కాని కాలవైపరీత్యమతిచమత్కృతితో ప్రకాశించును. దానిని సమయానుసారముగ జూచుకొనవలయును. ప్రకృతమున గల నడవడికలు ఆచారములు త్వరలోనదృశ్యమగును. పూర్వాచార సాంప్రదాయములు సౌడశకళలతో రాగలుగుచున్నవి. వాటికై యెదురుజూచుచుండుడు. ఇదికలి ప్రభావము. యెంతమాత్రమును మీరు భీతినొందకుడు. సకల ధర్మమూర్తియగు ఈపరమపావనమయిన భరతమాత సర్వసౌఖ్యములొసంగిమిమ్ములను రక్షించుగాక. భగవానుడగు శ్రీకృష్ణపరమాత్మ సర్వదారక్షించుగాత!

—♦ భరతవాక్యము ♦—

సీ॥ ధర్మమే జయమని ♦ తలచి వర్తించెడి
ఘనులకు సుఖములు ♦ కలుగుగాక!
నింద్య మరాచార మాం ♦ ద్యంబు నశియించి
విమల సదాచార ♦ వృద్ధి యగుత!

ప్రకట సస్యార్ఘ్య భా • రతసవిత్రి సతమ్ము
జనులకు శుభములు • జరుపుఁ గాత !
ఖలదేశవిద్రోహి • కాండంపు పొలువరి
యిద్ధ సుగుణములెయుద • యింతుఁగాక !
గీ॥ క్షామమెప్పుడు లేకుండ • జరుగుఁగాక !
నీచ పరతంత్ర శృంఖలా • నిరయమగుత !
వినుత వైరాగ్య భక్తులు • వెలయుఁగాక !
నిర్మలంబైన ప్రేమ మ • న్నింతుఁగాక !

(అందరును మురళీధర మహారాజ్ కు జై.)

[29 అనుబంధము.]

(తెరబడును)

మంగళము.

ఇది పంచమాంకము

సంపూర్ణము.



అనుబంధములు

—••0••—

(అందరుపాడుదురు)

రాగము - కల్యాణి - రూపకతాళం

గోపబాల మురళీధర—గోపికబృందావనశౌరి ॥గో॥
పరమపావనా కరివరదా శ్రీ - భవహరణా సంస్తుతఘనచరణా॥
సకలచరాచరభూత - సదాధారసముదంచిత
అకలంకా జగదీశా - ఆనందా మునిసన్నుత ॥గో॥
అఖిలజగత్పావనఘన - ఆదిమధ్యాంతరహిత
సురుచిర సంశోభితాంగ - కరకవినుతపూతచరిత ॥గో॥

(అనుబంధము 1)

రాగం — అసావేరి — ఆదితాళం

కమల॥ యేనాడుగనగొందునో ఓ ఓ ఓ ఓ ॥యే॥
యేరీతియోచింప నేతీరుదోచదు। మునుజన్మమున ॥నే॥
సురకిన్నరకింపురుషులలో నా।ఎంచిచూడగ నేవ్వారుసాటిగారె ॥యే॥
ఘనముగ ముదమున నాతనిగవయగ। సుకృతముగలుగునొ
అతికుతుకమునగ క్రీమముగ నేతరుణీమణి గనిన। జేరను
ఖంపక విడుచునె జగమున ॥నే॥

(అనుబంధము 2)

రాగం - ఆనందభైరవి - ఆదితాళం

కమల॥ ఓజనకానీవిటులబల్కుట। న్యాయమేనను జూడకకఠినముగ ॥ఓ
మానసమున నాసుఖమును గోరక। మదిజెడి నీవిటు నటి
(యించుటహా ॥ఓ॥
నామది నేరీతిని గాంచక యే మర్మితపుదారిన నడుప ...

జేయుటతగునే ఘనమగునే ఇల । నెవరును గాంచిన

(సరియానందురె ॥ఓ॥

(3 అనుబంధము)

గోపెమ్మ॥ యెక్కడి కెక్కెనసీకు । ఇదినీకెక్కడి కెక్కెనసీకు
చక్కగనుండదు । దక్కదు మనకిక ॥యె॥
చెప్పినమాటలువినదు । దీనిగొప్పతనము మనకు తగదు వలదు॥
పిన్నపెద్దల జూడబోదు । నన్ను చిన్నరికముతోనె వాదు
మిన్నాసొగసులతోడ మేలుకుల్కులతోడ వయ్యారములుజూపు
(వగలుజేసును జల్ ॥యె॥
ఇంటిపనులు చేయబోదు । నన్ను తుంటరిగా నెంచు
గనదు వినదు ॥యె॥

(4 అనుబంధము)

లలిత॥ జగదీశా । శ్రీకృష్ణా ॥జ॥
మముగాపాడను । భారము నీయదె ॥జ॥
యెన్నడునెరుగని ఘోరపాపముల । నెల్లనుమమ్ము బాధించెను॥హా
గ్రన్నన దయతో గాంచుము దేవా మనుటయు లేమిక నాహా ॥జ॥
సకలము నీదయ లేనిది జగమున । సర్వప్రాణులిల
మనయుండగునే । లోకరక్షకా దీనదయాళో
మామొరలను విని । మహిబ్రోవుముహరి ॥జగ॥

(5 అనుబంధము)

మాండుక్లా రాగం - ఆది తాళం

మురళి॥ ధనమేనిజంబనిమదినమ్మిన । మానవుడిల స్థిరముగనిలుచునెహా
దినదినమును ప్రాణికర్మములు వేలకొలదిదరిజేరి బాధించునే॥ధ॥
అనుదినమునకడు నైశ్వర్యముతో ।తులదూగెడిభూధవులీధరణి
ఘనముగవీడి దివంగతులైరిక । కాలముశాశ్వతమనివలచిరి ॥ధ

(6 అనుబంధము.)

బీగ్ పలాస్ రాగము—ఆదితాళము.

మురళి॥ నదయుడై హే! దేవా!

ధరణి పాపులు ప్రముగ్నను కల
విధి [illegible] మీరగ తెగ మే । [illegible] ॥

(7 అనుబంధము.)

తోడిరాగము—త్రిశ్రగతి తాళము.

బహుళధన్యాసి॥ అపరాధముల్ క్షమించి । సాదరింపుమా
ప్రేమ నాదరింపుమా । దేవా యాదరింపుమా
విపదా [illegible] నిన్ను । వివిధగతుల [illegible] ॥అప॥
కూరమతినై నిన్ను । క్రూరముల [illegible]
కుటిలమతిచే నీకు ద్రోహముల జేసి తెంతయు ॥అప॥

(8 అనుబంధము.)

పింజిమాన్హాస్తోడి రాగము—ఆదితాళము.

మురళి॥ పరాత్పరా! పాపవిదూరా పరితాపముల్ బాపుమా ॥పరా॥
పావనవరదా । భక్తవినోద । పంకజలోచన మాధవా
బాధలు కోర్చ । [illegible] । వేడుకలరగ [illegible] ॥పరా॥

(9 అనుబంధము.)

బీగ్ పలాస్ రాగము—దాద్రా తాళము.

లలిత॥ హా! విభు! నా కెట్టి శ్రీ కలుగజేసి నవమ్యా పాలా ॥హా॥
భువిని నేపధిబాధలు । నోర్వజాల నాహా ॥హా॥
నోపగజాల నీనిదుముల్
నామది భీతిజనించెన్ । ఈపరితాపములన్
నేన పాపా! నెటులగనుతు నాహా ॥హా॥

(10 అనుబంధము.)

కాఫీరాగము - మిశ్రి - తిశ్రజాతి తాళము.

మురళి॥ సాక్ష్వ నీదుచరితమెన్నన్నాన నేఁకినాహా ।
సాదరముగ జూడుమా ! సరసముగ్ దలపుమా ।
సావధానచిత్తవై ననున్ । కరుణజూడుమా ।
చిన్న చిగురల పీం సించినట్టి నీచుడగా నీతిమారుడగా
నాను దోషములను నెల్ల నాదరింపుమా ॥సా॥

(11 అనుబంధము.)

హిందూస్తానీ కాఫీరాగము - తిశ్రతాళము.

మురళి॥ నీలీలల వర్ణింపగ నేరిరగు నె దేవా ॥నీ॥
నీయనుపమచరితములగా । నీదు కపటనాటకములగా ॥నీ॥
నీమహిమలు దెలియగనే । నెంతటివాడ నీరజాక్ష ॥నీ॥
నారదమునివరవినుతా । నీరజముఖశ్రితపోషా । నీమృదుపద
ములే నమ్మితి నీదుకృపను బ్రోవుమిక ॥నీ॥

(12 అనుబంధము.)

కమాచ్ రాగము - చతురశ్రం తాళము.

లలిత॥ హే! కరుణాకర! హే! కరుణానిధే! మురారీ! ॥హే॥
శ్రీకర శుభకర దయరాదేల ॥హే॥
భర్తృవియోగముగా । నెటుభరింపగా (జాలును నకటా
బాధలబాపుము దేవా ॥ ॥హే॥

తిశ్రగతి

విరుతముగను । నీపదంబులనవరతము గొలచేదగా । నీరజాక్ష
కరుణరసము లొలుక దరిని జేర్చుమా । పాహిమాం
(పాహిమాం దేవ ॥హే॥

(13 అను బంధము.)

ముఖారి॥ తాళజాల ధలకును బాల గోపాలా నేనికా ॥తా॥
యేలనా పుణ్య ఫలము ॥ జాలమేల నే॥ ॥తా॥
రామునిజూచిన । నేత్రము లెవ్వానివో ।
మహాభాగ్యుడై జగమునకు । వినయమ్మునా ॥తా॥

(14 అనుబంధము.)

లలిత॥ చాలింపు నీమాటలు । జనకా॥ ॥చా॥
మేనా నె దూరుట । మరుమూఢగాదికా॥ ॥చా॥
ధనగర్వముచే । తొందరు పలుకులు । మనుజుని వంచన
సేయక నీవిక॥ ॥చా॥
అతిహీనులమని । హీనతమునుజూప నీ । గర్వములను నిలు
కనము బూనుట॥ ॥చా॥

ధన్యాసిరాగం (15 అనుబంధము.) ఆదితాళం

కాంబోజి॥ ఆనందమును గనినా । నవనిభ నా బాలనుహా ॥ఆ॥
నిరతము నా మహాత్ముని నా । మనసు ముదమున
దరిజేరెను ఓహో॥ ॥ఆ॥
అతనిని చూచినా । నిమురమున్ మనసా వకను
సతురత నాశ పలతినే రెను । సతతము భాగ్యము
ల మరి గలుగునే ॥ఆ॥
సుమశరండాసుర సుఖ బాణ బులు । సూటిగ వేయగనా మను
ముదముగా । కమ్ముమును నానా సాధుసుఖ బుల । నొసగు
నాథు హితుడామహాను ॥ ॥ఆ॥

(16 అనుబంధము.)

బిలహరి॥ బల్ తెమూగుగ పడి కాపురపడా। పసివానికి తలి క ॥బ॥
కల్యాలకిది ధర మెల్లను నిగ్గు । చాలదు గావి త ॥బ॥

పోదాలగు ఫు మెందు । బల్ సొగసుగ తైలతె మెంచు ।
బాం దిబా లెటన డు । మా కిక్కి తుం తు గు చు ॥బా॥

[17 అనుబంధము.]

చిక్కు॥ నామనసనివిను మనోహా । స తసము న పేర్మిమూ డ
దెలుపువాడనే ॥ నా॥

పోకిరీలహింతము ము ము । బల్ నా కలుడిగి మేలు తుకు
తేరవుజూడుమా । ఆతురము నేవిధము । జెగువుద ల
జనులువిన్న ॥ ॥నా॥

యశమ దస నీదుప శము । బల్ న్న ము న ను మ చి
జూ బోకుము । వశము గల ధ ము నెల్ల సముగన దాచి
సుఖము లో డి జగము న దు వెలయుమా । ఓబాలుడ
ముందు వెనుక లెనిసిబ తుకుసురా ॥ ॥నా॥

కాంభోజి రాగ (18 అన బంధము.) రూపక తాళము

వస జ॥ నామనోహర నిగ్గూ ఫాగ మె ల గ్గలునో । యేనాడు
గ్గులునో । నాడు మిగుల ఘన నాడుగా॥ ॥నా॥
అసు ర మా సులు । నా గప్పులు నాచూపుల్
వాసిగ నా పై మది సుమ । బా ుడు ప్రివహిం పజేసె ॥నా॥
మద తా సు లకు నో ప । జాలమది నినిలు నో ప। వ్యా యు
ముమ తి లై । జ నిలుపజాల॥ ॥నా॥

[19 అనుబంధము.)

వసజ॥ ఫెన్నాతు లను । నాదుపుణ్యముననే గూడెగా
తాప బుదీరె మనోహరి సీమ్మ దు । తనుస్పర్శచేత యుంచినే ॥
యెన్ని ది బులను డి యుసి సుఖ । ముద మదియు నిసే మా
గ్రి నాకో క షలిఖ చెను । కనికరము ను
సదానోర్చుమిక ॥ధ॥

ఆనందభైరవిరాగం (20 అనుబంధము.) ఏకతాళము

మనోహర॥ నినుబోలెడి కాంతలుధరనెవ్వరే । నేడుగా నిను తెలిసితినే నీరజాక్షీ ॥ని॥

మానసము న నానందమునొసగడి మానసునాడగు భాగ్యము నెంతో । సంస్తవనీయము॥ ॥ని॥

హిందూస్థానీరాగం (21 అనుబంధము.) ఆదితాళము

మురళి॥ ఎంతోసాటి సుందరి కాంతా! రారా నీకు ॥ ॥ఎ॥

ఎంతెలుపరేవు । చింతలు బాసెనా । సంతసమానుగా । హాసితవదనా ॥ఎ॥

దీనజనావనపర । శ్రీహరిస్మరణ । ధన్యతను జెంది మెప్పుయుకామినీ ॥ఎ॥

హిందూస్థానీరాగం (22 అనుబంధము.) ఆదితాళం

లలిత॥ పలుబాధలెల్ల దీరెనుగా ! ప్రాణనాథా ! మోదమాయె ॥ప॥

పైనము మనకిక సుఖముగనె నొసగును । దీనావన దయా మాధవుని నుతియింపగా । తెలిసెనె నాథా ॥ప॥

మాంజీకల్యాణిరాగం (23 అనుబంధము) ఆదితాళం

కమల॥ విరతిమునీ పదములె గతినాథా । సుకలోక పుణ్య । యాదరవునను ॥ని॥

నన్నోపు ముకయుగ । దలపగనె నాథా! మానసిని దగు మోహినిని పినుమా ॥ని॥

పేర్మిననుబరపుమ । ప్రియమునను బల్కుమా । పేరుకులతను నెపొసగగ చేయుమా ॥ని॥

(23 అనుబంధము.)

మురళి॥ వలదు కామినీ । క్రోధకలిని సిగను పినుము ॥వల॥

ఆదరమున మన్నింపుము ఆపదలనెడలగింపుము

మేదిని న్యాయమునుబూనుము మేల్కొని బలుకకిటుల ॥వ॥

గడచిన కథల్ల వీడి । కసికరమున సేమమునిసి
ఘనముగ యశమంది కామినీ । గౌరవమును [illegible] ||వ||

హిం-తోడి రాగం (24 అనుబంధము) ఆదితాళం

కమల॥ ననుదరిజేర్పుమా । నామనోనాథా
నీపిరియురాలిని । కనుగనగనుమా ||[illegible]||
నీపద సేవ[illegible] ఎరతెమును [illegible] నా [illegible]
నామే[illegible]యున్ కర్ణ జేతును నీవిటువిడుట మురళీధ[illegible] ||[illegible]||

(25 అనుబంధము)

లలిత॥ కటా యేవిధమున । దోచదు మదిని ||క||
ప్రాణనాథు [illegible] బాధలెగ[illegible]
[illegible]గలిగెను [illegible] ||క||
శ్రీహరి [illegible] । గా చిఫో[illegible]
బాధలను [illegible] చిముఖములు ఆదర[illegible] ||క||

ఖరహరప్రియరాగం (26 అనుబంధము) త్రిపుటతాళం

నా॥శా॥స్త్రీ॥ ఎట్టిభాగ్యమజ్ఞ నాహా । మురళీధ మనకున్ ఆహా ||ఎ||
ఎంతియును సు[illegible]నమొ హర్షమాయె మది-ని ||ఎ||
దేవదేవునిలీలలను [illegible] నేరిచి [illegible]నమానసుండగు
ము[illegible]జేసెదన ||ఎ||

కాలింగడరాగము (27 అనుబంధము) చాపుతాళము

లలిత॥ పతినెందుగాంతున్ । భాగ్యహీనన్
పతివియోగము । నీతిదుర్భరమాహా॥
మదికినేమియుదోచదు [illegible]మాముదలోత[illegible] ||ప||

జయంతశ్రీరాగం (28 అనుబంధము) చాపుతాళం

లలిత॥ మధుసూధనా । హే ! శ్రీవరా నుముకష్టములన్ బాపివేగమే
ప్రేమమునజూచి । బ్రోచికావుమా ||మ||

—•0•—